i. యుద్ధానంతర ఐరోపా మరియు చైనాలోని పిల్లల అత్యవసర అవసరాలను తీర్చడానికి యునిసెఫ్ 11 డిసెంబర్ 1946న ఐక్యరాజ్యసమితి స్థాపించింది. దీని పూర్తి పేరు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (United Nations International Children's Emergency Fund).

ii. 1950లో, అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు మరియు మహిళల దీర్ఘకాలిక అవసరాలను తీర్చడానికి దాని ఆదేశం విస్తృతమైంది. 1953 లో యునిసెఫ్ ఐక్యరాజ్యసమితి వ్యవస్థలో శాశ్వత భాగం అయ్యింది, దాని పేరు ఐక్యరాజ్యసమితి పిల్లల నిధికి కుదించబడింది. అయితే, యునిసెఫ్ దాని అసలు సంక్షిప్తనామం నిలుపుకుంది.

ప్రణబ్ ముఖర్జీ జననం : 1935 డిసెంబరు 11

i. ప్రణబ్ కుమార్ ముఖర్జీ భారతదేశానికి 2012 జూలై 25 - 2017 జూలై 25 వరకు 13వ రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వర్తించాడు. తన ఆరు దశాబ్దాల రాజకీయ జీవితంలో అతను భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకునిగా ఉన్నాడు.

ii. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు అతను కేంద్ర ఆర్థిక మంత్రిగా 2009 నుండి 2012 వరకు తన సేవలనందించాడు. పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయ వర్గాల్లో ప్రణబ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. మేధావిగా, సంక్షోభ పరిష్కర్తగా ఆయనకెవరూ సాటి రారని రాజకీయ పక్షాలు అంటూంటాయి.

iii. 1982–84 లో తొలిసారిగా ఆర్థిక మంత్రిగా, 1980–85 లో రాజ్యసభ నాయకునిగా పనిచేసాడు. 1991లో ప్రణాళికా సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా ప్రణబ్‌ను నియమించిన పి.వి.నరసింహారావు 1995లో విదేశీ వ్యవహారాల శాఖను కట్టబెట్టాడు. అంతకు ముందు పరిశ్రమల శాఖా మంత్రిగా పనిచేసిన ప్రణబ్ అప్పటి నుంచీ కేబినెట్‌లోని అన్ని కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేశాడు.

iv. 2004లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వం వహిస్తున్న యునైటెడ్ ప్రొగ్రెసివ్ అలయన్స్ కూటమి అధికారంలోకి రాగానే, అతను మొదటి సారి లోక్‌సభకు ఎన్నికైనాడు. ప్రభుత్వంలో కీలకమైన రక్షణశాఖకు మంత్రిగా సేవలనందించాడు.

v. అనేక కీలకమైన కేబినెట్ మత్రిత్వ పదవులను చేపట్టాడు. రక్షణ శాఖా మంత్రి (2004–06), విదేశీ వ్యవహారాల మంత్రి (2006–09), ఆర్థిక మంత్రి (2009–12) గా తన సేవలనంచించాడు. అతను లోక్‌సభకు నాయకునిగా కూడా పనిచేసాడు.

vi. జూలై 2012 న యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (UPA) అతనిని రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది. అతను రాష్ట్రపతి ఎన్నికలలో 70 శాతం ఎలక్టోరల్ కాలేజి వోట్లను పొంది ప్రత్యర్థి పి.ఎ.సంగ్మాను ఓడించాడు.

vii. అతని రాష్ట్రపతి పదవీ కాలం 2017 జూలై 25 న ముగిసింది. అతని తరువాత రాష్ట్రపతిగా రామ్ నాథ్ కోవింద్ ఎన్నికయ్యాడు.

viii. పురస్కారాలు : 2008లో పద్మ విభూషణ్, 2019 భారతరత్న, 2013 బంగ్లాదేశ్ లిబరేషన్ వార్ హానర్, 2016 గ్రాండ్ క్రాస్ ఆఫ్ నేషనల్ ఆర్డర్ ఆఫ్ ద ఐవరీ కోస్ట్

Books :

ix. Beyond Survival: Emerging Dimensions of Indian Economy – 1984

x. "Congress and the Making of the Indian Nation" – 2011

xi. "Thoughts and Reflections" – 2014

xii. The Dramatic Decade: The Indira Gandhi Years – 2014

xiii. “The Turbulent Years: 1980 – 1996 “- 2016

xiv. The Coalition Years

విశ్వనాథన్ ఆనంద్ జననం : 11 డిసెంబర్ 1969

i. ప్రపంచ చదరంగం క్రీడలో భారతదేశానికి వన్నెతెచ్చిన క్రీడాకారుడు విశ్వనాథన్ ఆనంద్. విశ్వనాథన్ ఆనంద్ 11 డిసెంబర్ 1969 న భారతదేశంలోని తమిళనాడులోని మాయిలాదుత్తురైలో జన్మించారు.

ii. 14వ ఏటనే సబ్-జూనియర్ జాతీయ చెస్ చాంపియన్ షిప్ సాధించాడు. 1985 లోనే ఇంటర్నేషనల్ మాస్టర్ గా అవతరించాడు. 16 వ ఏటనే 1985లో జాతీయ చాంపియన్ షిప్ చేజిక్కించుకున్నాడు.

iii. 1987 లోనే ప్రపంచ జూనియర్ చెస్ చాంపియన్ షిప్ సాధించి ప్రపంచం దృష్టిని ఆకర్శించాడు. ఆ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు. ఆ సమయంలోనే గ్రాండ్ మాస్టర్ గా అవతరించాడు. ఈ విషయంలో కూడా దేశంలో ప్రప్రథముడు ఇతనే కావడం గమనార్హం.

iv. 2000 లోనే మొట్టమొదటి సారిగా మనదేశానికి చెస్ ప్రపంచ చాంపియన్ షిప్ ను సాధించి పెట్టిన రికార్డు మరువలేనిది. 2003లో ఫ్రాన్స్లొ జరిగిన రాపిడ్ చెస్ చాంపియన్ షిప్ లో కూడా గెల్చి తన ఘనతను మరింతగా ప్రపంచానికి చాటిచెప్పాడు.

v. 2007 సెప్టెంబరు 30న ఫైడ్ ప్రపంచ చెస్ కిరీటాన్ని రెండో పర్యాయం చేజిక్కించుకొని తనకు సాటిలేదని నిరూపించాడు. 2007 అక్టోబరు 1 న అత్యధిక పాయింట్లతో ఫైడ్ రేటింగ్ సాధించి ప్రపంచ నెంబర్ వన్ గా నిలిచాడు.

అవార్డులు :

vi. 1985లో అర్జున అవార్డు;

vii. 1987లో పద్మశ్రీ; 1991-92 లో రాజీవ్ ఖేల్ రత్న అవార్డు ఖేల్ రత్న అవార్డు స్వీకరించిన మొట్టమొదటి క్రీడాకారుడు; 1992లో కే.కే.బిర్లా అవార్డు; 2000లో పద్మభూషణ్; 2007లో పద్మ విభూషణ్.

M.S. సుబ్బులక్ష్మి 15వ వర్ధంతి : 2004 డిసెంబర్ 11

- ఎం.ఎస్.సుబ్బులక్ష్మి లేదా మదురై షణ్ముఖవడివు సుబ్బులక్ష్మి (1916 సెప్టెంబర్ 16 – 2004 డిసెంబర్ 11) సుప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, గాయని మరియు నటి.
- ఈమె భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని పొందిన మొట్టమొదటి సంగీత కళాకారిణి, ఆసియా నోబెల్ ప్రైజ్‌గా పరిగణించే రామన్ మెగసెసే పురస్కారం పొందిన తొలి భారతీయ సంగీత కళాకారిణి.
- తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో ప్రముఖ న్యాయవాది సుబ్రహ్మణ్య అయ్యర్, ప్రముఖ వీణావాద్య విద్యాంసురాలు షణ్ముఖవడివు అమ్మాళ్ కు 1916 సెప్టెంబర్ 16 న జన్మించింది.
- మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన వైష్ణవ జనతో, జె పీర్ పరాయీ జానేరే వంటి గీతాలకు ప్రాణం పోసిన వ్యక్తి ఆమె. ఐక్య రాజ్య సమితిలో పాడిన గాయనిగా చరిత్ర సృష్టించారు సుబ్బులక్ష్మి.

పురస్కారాలు :

- 1954 పద్మభూషణ్; 1965 సంగీతకళానిధి(ది మ్యూజిక్ అకాడమి చెన్నై, తమిళనాడు) (మొట్టమొదటి సారిగా అందుకున్న స్త్రీ గాయకురాలు)
- 1974 రామన్ మెగసెసే పురస్కారం; 1975 పద్మవిభూషణ్; 1990 ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా అవార్డు; 1998 భారతరత్న; 2004 ఢిల్లీ ప్రభుత్వం జీవిత సాఫల్య పురస్కారం (లైఫ్ టైం అచీవమెంట్ అవార్డు).

క్రీడలు

ప్రపంచ టూర్ ఫైనల్స్ December 2019 @ గ్వాంగ్‌జౌ (చైనా) :

i. ప్రపంచ టూర్ టోర్నీల్లో ప్రదర్శన ఆధారంగా తొలి 8 ర్యాంకుల్లో నిలిచిన క్రీడాకారులు ఫైనల్స్‌కు అర్హత సాధిస్తారు.

ii. ఈ ఏడాది ప్రపంచ టూర్ టోర్నీల్లో పెద్దగా రాణించని సింధు 15వ ర్యాంకులో నిలిచింది. ఐతే ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన సింధుకు నేరుగా ఎంట్రీ లభించింది.

చరిత్ర సృష్టించిన భారత్. 312 (174 స్వర్ణ, 93 రజత, 45 కాంస్యాలు) పతకాలు సాధించి అగ్రస్థానం @ దక్షిణ ఆసియా క్రీడలు ఖాట్మండు

SAIMedia @Media_SAI · 6m
India sets new record!
India create a new record at the #SouthAsianGames with as they reach 312 medals. three more than their tally in 2016. India won 174 golds. 93 silver and 45 bronze medals. Many congratulations to all the athletes for the fantastic feat. #SAG2019 #TeamIndia twitter.com/media_sai/stat...

Participating Country		Gold	Silver	Bronze	Total
India		174	93	45	312
Nepal		51	60	95	206
Sri Lanka		40	83	128	251

i. ఆద్యంతం ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ భారత్ 312 (174 స్వర్ణ, 93 రజత, 45 కాంస్యాలు) పతకాలు సాధించి అగ్రస్థానంతో టోర్నీని ముగించింది. ఈ పోటీల చరిత్రలో భారత్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన.

ii. దీంతో 2016లో గువాహటితో జరిగిన పోటీల్లో మన బృందం 309 పతకాలతో (189 స్వర్ణ, 90 రజత, 30 కాంస్యాలు) నెలకొల్పిన రికార్డు బద్దలైంది.

iii. తాజా పోటీల్లో ఆతిథ్య నేపాల్ 206 పతకాలతో (51 స్వర్ణ, 60 రజత, 95 కాంస్యాలు) రెండో స్థానంలో నిలిచింది.

iv. 1984లో దక్షిణ ఆసియా క్రీడలు ఆరంభమైనప్పటి నుంచి ప్రతిసారీ భారత్‌దే అగ్రస్థానం.

హైదరాబాద్‌లో 'గుత్తా జ్వాల అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్':

i. అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ అకాడమీని ప్రారంభిస్తున్నట్లు భారత డబుల్స్ క్రీడాకారిణి గుత్తా జ్వాల తెలిపింది. 'గుత్తా జ్వాల అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్' వచ్చే నెల నుంచి అందుబాటులోకి వస్తుందని జ్వాల ప్రకటించింది.

ii. హైదరాబాద్‌లోని సుజాత హైస్కూల్ (మొయినాబాద్)లో 55 ఎకరాల స్థలంలో బ్యాడ్మింటన్, క్రికెట్, స్విమ్మింగ్, యోగా సెంటర్, ప్రపంచ స్థాయి జిమ్‌లతో అకాడమీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ద్రోణాచార్య ఆరిఫ్ ఆధ్వర్యంలో అకాడమీలో శిక్షణ ఉంటుంది.

Wasim Jaffer becomes first Indian to play 150 Ranji matches :

i. వెటరన్ ఓపెనర్ వసీం జాఫర్ భారత క్రికెట్‌లో 150 రంజీ మ్యాచ్‌ల్లో పాల్గొన్న తొలి ఆటగాడిగా నిలిచాడు.

ii. ముంబయి, అస్సాం తరఫున ఆడిన మధ్యప్రదేశ్ బ్యాట్స్‌మన్ దేవేంద్ర బుందేలా (145 మ్యాచ్‌లు), అమోల్ ముజుందార్ (136 మ్యాచ్‌లు) జాఫర్ తరువాత ఉన్నారు.

>>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<<

✍ కరెంట్ అఫైర్స్ 12 డిసెంబర్ 2019 Thursday ✍

జాతీయ వార్తలు

ఆశ్రయం కోరి వచ్చేవారు మన పౌరులే. పొరుగుదేశాల మైనార్టీలకు పౌరసత్వం. బిల్లుకు పార్లమెంట్ ఆమోదం :

i. కేంద్రంలోని ఎన్డీయే సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పౌరసత్వ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది.

ii. లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లుకు పెద్దల సభ 125-99 ఓట్ల తేడాతో పచ్చజెండా చూపించింది. ఎన్డీయేతో పాటు వైకాపా, తెదేపా, అన్నాడీఎంకే, బిజు జనతాదళ్ పార్టీలు బిల్లుకు మద్దతు పలికాయి.

iii. పీడనకు గురై శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వమిచ్చి రక్షణ కల్పించడమే తమ ఉద్దేశమని, అంతమాత్రాన ముస్లింలకు ఎలాంటి వేధింపులు ఉండబోవని ప్రభుత్వం తేల్చిచెప్పింది.

iv. పీడనకు గురై... అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌ల నుంచి శరణార్థులుగా వచ్చిన మైనార్టీలకు విద్య, ఉద్యోగం, జీవనోపాధి హక్కు కల్పించడమే ప్రతిపాదిత చట్టం ఉద్దేశమని అమిత్‌షా వివరించారు.

v. పౌరసత్వ సవరణపై అపోహల్ని తొలగించాలని, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని భాజపా ఎంపీలకు ప్రధాని మోదీ సూచించారు. ఈ నెల 25న జరిగే సుపరిపాలన దినోత్సవాన్ని దీనికి వేదికగా చేసుకోవాలని చెప్పారు.

బిల్లుకు నిరసనగా ఐపీఎస్ అధికారి రాజీనామా :

vi. పౌరసత్వ సవరణ బిల్లు మన రాజ్యాంగానికి, మతపరమైన బహుళత్వానికి విరుద్ధంగా ఉందని, దానికి నిరసనగా రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నానని మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి అబ్దుర్ రెహ్మాన్ తెలిపారు. ముంబయిలో ఆయన ప్రత్యేక ఐజీగా ఉన్నారు.

LS passes Bill to set up unified authority for financial services :

i. The Lok Sabha passed the International Financial Services Centres (IFSC) Authority Bill, 2019 which provides for the establishment of an authority to develop and regulate the financial services market.

ii. Refuting claims that the IFSC could become a tax haven, the Finance Minister Nirmala Sitharaman said, "Tax holiday is given only for 10 years in the IFSC."

iii. On the question of the crisis-ridden IL&FS in GIFT City, Ms. Sitharaman said the Gujarat government wanted to take over the stake in the IFSC. The Gujarat government has already appointed a new CEO replacing the IL&FS nominee.

iv. The International Financial Services Centres Authority Bill, 2019, was introduced in the Lok Sabha after withdrawal from the Rajya Sabha.

తెలంగాణ వార్తలు

దుమ్ముగూడెం బ్యారేజికి పచ్చజెండా @అమ్మగారిపల్లి, అశ్వాపురం మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :



i. గోదావరిలో అత్యధిక నీటిని నిల్వ చేసే దుమ్ముగూడెం బ్యారేజీ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ.3482 కోట్లతో 37 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో చేపట్టదలచిన ఈ బ్యారేజీ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

ii. ఇక్కడి నుంచే 70 టీఎంసీలకు పైగా వినియోగ అంచనాతో సీతారామ ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. గోదావరిలో ఇప్పటివరకు 1985-86లో అత్యధికంగా వరద వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ వార్తలు

'ఆంధ్రప్రదేశ్ దిశ యాక్ట్'.అత్యాచారానికి పాల్పడితే ఉరే. 14 రోజుల్లో విచారణ :



i. మహిళలు, చిన్నారులపై అత్యాచారం వంటి క్రూర నేరాలకు పాల్పడిన వారికి ఉరిశిక్ష విధించేలా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ దిశ యాక్ట్' పేరుతో రాష్ట్ర కొత్త చట్టం తీసుకురానుంది. అలాంటి కేసుల్లో 21 రోజుల్లోనే తీర్పు చెప్పేలా నిబంధన పొందుపరుస్తోంది.

ii. ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) చట్టంతో పాటు (దీన్నే ఏపీ దిశ యాక్ట్‌గా వ్యవహరించనున్నారు), మహిళలు, పిల్లలపై తీవ్రమైన నేరాల విచారణకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు చట్టాలను కొత్తగా తేవాలని సచివాలయంలో ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించారు.

అంతర్జాతీయ వార్తలు

Bougainville To Become World's Newest Nation :

i. మరో కొత్త దేశం ఆవిర్భవించబోతోంది. దీని పేరు 'బొగాన్‌విల్'. పపువా న్యూ గినియా నుంచి ఈ దక్షిణ పసిఫిక్ ప్రాంతం స్వాతంత్ర్య సాధన దిశగా నిర్వహించిన రిఫరెండంలో ఘనవిజయం సాధించిందంటూ సంబంధిత కమిషన్ చైర్మన్ బెర్టీ అహ్రెన్ ప్రకటించారు.

ii. దీంతో ప్రజలంతా ఆనందంలో మునిగిపోయారు. అయితే, పపువా న్యూగినియా పార్లమెంటు ఇందుకు ఆమోదముద్ర వేయాల్సి ఉంది. బొగాన్‌విల్ జనాభా దాదాపు 3లక్షలు.

World's First commercial electric plane takes flight in Canada :

i. The world's first fully-electric commercial aircraft took its inaugural test flight, taking off from the Canadian city of Vancouver.

ii. Greg McDougall, founder and chief executive of Harbour Air, a British Columbia-based charter airline.

సైన్స్ అండ్ టెక్నాలజీ

పీఎస్ఎల్‌వీ-సీ48 ప్రయోగం విజయవంతం. 10 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టిన రాకెట్. అయిదేళ్లు సేవలందించనున్న రీశాట్-2బీఆర్1. పీఎస్ఎల్‌వీ సిరీస్‌లో ఇది 50వ ప్రయోగం :

i. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) పీఎస్ఎల్వీ-సీ48 రాకెట్ ద్వారా 10 ఉపగ్రహాలను కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఇస్రో నమ్మినబంటు పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్(పీఎస్ఎల్వీ) సిరీస్‌లో ఇది 50వ ప్రయోగం కావడం గమనార్హం.

ii. మనదేశానికి చెందిన రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ (రీశాట్-2బీఆర్1) ఉపగ్రహంతోపాటు విదేశాలకు చెందిన 9 ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యల్లో ప్రవేశపెట్టింది. ఇందులో అమెరికాకు చెందిన 4, ఇజ్రాయెల్, ఇటలీ, జపాన్‌లకు చెందిన ఒక్కో ఉపగ్రహం ఉన్నాయి.

iii. రీశాట్-2బీఆర్1 బరువు 628 కిలోలు. ఇది వ్యవసాయం, అటవీ, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో సేవలందించనుంది. దీని జీవితకాలం ఐదేళ్లు. తాజా ప్రయోగం షార్ నుంచి జరిగిన 75వది.

ఆర్థిక అంశాలు

వృద్ధిరేటు 5.1 శాతమే : ADB

i. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధిరేటు 5.1 శాతానికి పరిమితం అవుతుందని ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) తాజాగా అంచనా వేసింది.

ii. ఉద్యోగ నియామకాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఒత్తిడి, సాగు బాగా లేకపోవడం, రుణలభ్యత తక్కువగా ఉండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, వృద్ధిరేటు అంచనాను తాజాగా 5.1 శాతానికి కుదించింది.

iii. అయితే ప్రభుత్వ ప్రోత్సాహక విధానాల వల్ల వచ్చే ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 6.5 శాతానికి చేరుతుందని ఏడీబీ అంచనా వేసింది. 2020లో భారత వృద్ధిరేటు 7.2 శాతం ఉంటుందని బ్యాంక్ గతంలో అంచనా వేసింది.

Appointments

Smith is CSA director :

i. Former captain Graeme Smith was appointed as Cricket South Africa's (CSA) interim director.

ii. CSA's acting CEO Jacques Faul said Smith will remain in the post until the Indian Premier League (IPL) next year.

Pepsico appoints Salman Khan as Pepsi's new brand ambassador :

i. పెప్సికో తన ప్రధాన పెప్సి బ్రాండ్ కార్బోనేటేడ్ పానీయం యొక్క కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా నటుడు సల్మాన్ ఖాన్‌ను నియమించింది. సాల్మాన్ ఖాన్ రాబోయే చిత్రం "దబాంగ్ -3" పై బ్రాండ్ పెప్సి 2020 సమ్మర్ క్యాంపెయిన్‌ను రూపొందించనుంది. పెప్సికో ఇండియా కొత్త అసోసియేషన్‌ను ప్రభావితం చేయడానికి ప్రచారాన్ని ప్రారంభించనుంది.

ii. సల్మాన్ ఖాన్ మూడు సంవత్సరాల క్రితం పెప్సికో యొక్క ఉత్పత్తి "థమ్స్ ప్" కు ప్రాతినిధ్యం వహించాడు.

PUMA signs Sunil Chhetri as brand ambassador :

i. భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్ సునీల్ ఛెత్రి పుమాతో 3 సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నాడు. పోర్చుగల్ యొక్క క్రిస్టియానో రొనాల్డో తరువాత బెంగళూరు ఎఫ్సి కెప్టెన్ ప్రస్తుతం అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో అత్యధిక గోల్ సాధించిన రెండవ స్థానంలో ఉన్నాడు.

ii. అతను అత్యధికంగా క్యాప్ చేసిన భారత ఆటగాడు మరియు భారత జట్టుకు ఆల్ టైమ్ టాప్ గోల్ స్కోరర్ కూడా. అతను ఆరుసార్లు AIFF ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపికయ్యాడు. ఆయనకు 2011 లో అర్జున అవార్డు, 2019 లో పద్మశ్రీ అవార్డు కూడా అందజేశారు.

అవార్డులు

'టైమ్' ఈ ఏటి మేటిగా గ్రెటాథెన్‌బెర్గ్ :

i. వాతావరణ మార్పులపై చర్యలను డిమాండ్ చేస్తూ...ప్రపంచదేశాధినేతలనే 'మీకెంత ధైర్యం' అంటూ ప్రశ్నించిన పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థెన్‌బెర్గ్(16)ను ఈ ఏటిమేటి వ్యక్తిగా టైమ్

మేగజైన్ ప్రకటించింది. 2019వ సంవత్సరానికి గాను ఆమెను ఈ గౌరవానికి ఎంపిక చేసినట్లు 'టైమ్' తెలిపింది. ఇప్పటిదాకా ఈ పురస్కారానికి ఎంపికైన అత్యంత పిన్నవయస్కురాలు గ్రెటా థెన్‌బెర్గ్ అని పేర్కొంది.

ii. మరోవైపు భారత్‌లోని మణిపుర్‌కు చెందిన ఎనిమిదేళ్ల బాలిక లిసీప్రియా కంగుజామ్.. బడికెళ్లడం మానేసి మరీ వాతావరణ మార్పులపై యుద్ధానికి సన్నద్ధమైంది. ఇదే విషయాన్ని మాడ్రీడ్‌లో జరిగిన సదస్సులో వెల్లడించింది.

Department of Social Justice and Empowerment has started the scheme of National award :

i. సామాజిక న్యాయం మరియు సాధికారత విభాగం (Department of Social Justice and Empowerment) మద్యపాన నివారణ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగ రంగంలో అత్యుత్తమ సేవ చేసినందుకు జాతీయ అవార్డు పథకాన్ని ప్రారంభించింది. మద్యపానం మరియు మాదకద్రవ్యాల నివారణ రంగంలో పనిచేసే సంస్థలు మరియు వ్యక్తులకు ఈ పథకం వర్తిస్తుంది.

ii. 2020 జూన్ 26న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అవార్డు పొందినవారికి జాతీయ అవార్డును ప్రదానం చేస్తారు.

iii. Minister of Social Justice and Empowerment : Thaawar Chand Gehlot.

కమిటీలు

గుజరాత్ అల్లర్లలో మోదీకి క్లీన్‌చిట్. జస్టిస్ నానావతి కమిషన్ నివేదికలో వెల్లడి :



i. గుజరాత్ అల్లర్లలో అప్పటి ముఖ్యమంత్రి, (ప్రస్తుత ప్రధాని) నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదంటూ జస్టిస్ నానావతి కమిషన్ క్లీన్‌చిట్ ఇచ్చింది.

ii. అల్లర్లు జరిగిన 12 ఏళ్లకు ఈ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా, ఆ తర్వాత అయిదేళ్లకు అసెంబ్లీ ముందుంచారు.

iii. 2002లో జరిగిన అల్లర్లలో వెయ్యి మందికి పైగా ప్రజలు మరణించారు. వీటిపై దర్యాప్తునకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.టి.నానావతి, గుజరాత్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కె.జి.షాల ఆధ్వర్యంలో అప్పటి నరేంద్ర మోదీ ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

iv. గోద్రా రైల్వే స్టేషన్ సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్‌కు చెందిన రెండు బోగీలు దహనమై 59 మంది కరసేవకులు మరణించిన అనంతరం గుజరాత్‌లో అల్లర్లు చెలరేగాయి.

ముఖ్యమైన రోజులు

International Universal Health Coverage Day : 12 December

i. Theme 2019 : “Keep the promise”

ii. అంతర్జాతీయ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే (UHC డే) డిసెంబర్ 12 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. అంతర్జాతీయ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే బలమైన మరియు స్థితిస్థాపకంగా ఉండే ఆరోగ్య వ్యవస్థల ఆవశ్యకత మరియు బహుళ-వాటాదారుల భాగస్వాములతో సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ గురించి అవగాహన పెంచడం.

iii. 2017 లో ఐక్యరాజ్యసమితి 72/138 తీర్మానం ద్వారా డిసెంబర్ 12 ను అంతర్జాతీయ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డేగా ప్రకటించింది.

International Day of Neutrality (అంతర్జాతీయ తటస్థ దినోత్సవం) : 12 December

i. International Day of Neutrality is a United Nations observance held on December 12 each year. It was officially declared by a UN General Assembly resolution adopted in February 2017 and first observed on December 12 of the same year.

ii. In international law, a neutral country is a sovereign state that abstains from all participation in a war between other states and maintains an attitude of impartiality toward the belligerents.

iii. The rights and duties of a neutral country are defined in the Hague Convention of 1907.

K.V. రంగారెడ్డి జయంతి : డిసెంబరు 12, 1890



- కొండా వెంకట రంగారెడ్డి (డిసెంబరు 12, 1890 - జూలై 24, 1970) స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలితరం రాజకీయ నాయకుడు. ఈయన పేరు మీదుగానే రంగారెడ్డి జిల్లాకు ఆ పేరు వచ్చింది.
- 1959 నుండి 1962 వరకు దామోదరం సంజీవయ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈయన ఉప ముఖ్యమంత్రిగా పనిచేశాడు. రంగారెడ్డి, నీలం సంజీవరెడ్డి మంత్రివర్గములో కూడా మంత్రి పదవి నిర్వహించాడు.
- రంగారెడ్డి ప్రస్తుత రంగారెడ్డి జిల్లాతెలంగాణరాష్ట్రం లోని మొయినాబాదు మండలం, పెద్దమంగళారం గ్రామంలో 1890, డిసెంబరు 12 న జన్మించాడు.
- రంగారెడ్డి ఆంధ్రమహాసభ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మహబూబ్ నగర్ జిల్లా షాద్‌నగర్ లో జరిగిన ఐదవ ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించాడు. ఈయన నిజాం శాసనసభలో, హైదరాబాదు రాష్ట్ర శాసనసభలోనూ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రాతినిధ్యం

వహించాడు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన మర్రి చెన్నారెడ్డి ఈయన మేనల్లుడు.

- 1940 వరకు జిల్లా కోర్టు, హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. 1943లో జరిగిన ఏడవ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. నిజాం సంస్థానం భారత్‌లో విలీనం అయిన తర్వాత బూర్గుల మంత్రి వర్గంలో రెవెన్యూ, ఎక్సైజ్, కస్టమ్స్ తదితర శాఖలను నిర్వహించారు.
- నాటి ముఖ్యమంత్రి బూర్గులను ఏ కారణం లేకుండానే ముఖ్యమంత్రిగా రాజీనామా చేయాలని కోరినపుడు ఆ నిర్ణయాన్ని కేవీ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా మేం మళ్లీ బూర్గులనే సీఎంగా ఎన్నుకుంటే మేరేం చేస్తారని నిలదీసిన ధీరుడు.
- 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత కూడా నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో హోం శాఖ, రెవెన్యూ శాఖలను నిర్వహించారు. 1960లో నీలం సంజీవరెడ్డి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెళ్లగా ఇక్కడ ముఖ్యమంత్రి పదవిని దామోదరం సంజీవయ్యను వరించింది. ఆయన కాలంలో రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు.
- 1936లో ఆయన శాసనసభకు ఎన్నిక కావడంతో ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగింది. సభలో 24 శాసనాలను, కొన్ని సవరణలు ప్రవేశపెట్టారు. అందులో స్త్రీలకు వారసత్వపు హక్కు కలిగజేయడం, వర్ణాంతర వివాహం చేసుకుంటే వారి సంతానం సక్రమ సంతానమని నిరూపణ, బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలన, అస్పృశ్యతా నివారణ, జాగీర్ల రద్దు, ఉద్యోగాల నియామకానికి పబ్లిక్ సర్వీసు కమిషన్ ఏర్పాటును తన రెండేళ్ల పదవి కాలంలో చేయగలిగారు.

- 1950లోనే ఆయన తెలంగాణ వాదం వినిపించారు. నిజాం పాలన, ఆ తర్వాత మిలిటరీ గవర్నర్ పాలన, వెల్లోడి పాలనలో మహారాష్ట్రులదే పైచేయి ఉండటాన్ని ఆయన నిరసించారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బూర్గులను నిలిపి గెలిపించింది కూడా ఈయనే.
- 1970, జులై 24న రంగారెడ్డి మరణించాడు. ఈయన స్మృత్యర్థం 1978, ఆగస్టు 15న హైదరాబాదు జిల్లాను విభజించి నూతనంగా ఏర్పడిన జిల్లాకు రంగారెడ్డి జిల్లా అని పేరుపెట్టారు.

క్రీడలు

భారత క్రీడల్లో డోపింగ్ కలకలం. పరీక్షల్లో దొరికిన అగ్రశ్రేణి బాక్సర్ సుమీత్, షూటర్ రవికుమార్ :

i. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించగల అవకాశాలున్న ఇద్దరు అగ్రశ్రేణి క్రీడాకారులు డోప్ పరీక్షల్లో దొరికిపోయారు. బాక్సర్ సుమీత్ సంగ్వాన్‌తో పాటు షూటర్ రవికుమార్ నిషేధిత ఉత్ప్రేరకాలు వాడినట్లు పరీక్షల్లో తేలింది.

ii. 2017 ఆసియా బాక్సింగ్‌లో రజతం సాధించడంతో పాటు ఈ ఏడాది జాతీయ ఛాంపియన్‌గా కూడా నిలిచిన 26 ఏళ్ల సుమీత్.. ఒలింపిక్స్‌లో కూడా పోటీ పడ్డాడు.

iii. 29 ఏళ్ల రవికుమార్ నిరుడు షూటింగ్ ప్రపంచకప్‌లో, కామన్వెల్త్ క్రీడల్లో, 2017లో ఆసియా షూటింగ్ కాంస్యాలు నెగ్గాడు.

>>>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<<<

✍ కరెంట్ అఫైర్స్ 13 డిసెంబర్ 2019 Friday ✍

జాతీయ వార్తలు

పౌరసత్వ సవరణ బిల్లు-2019కు రాష్ట్రపతి ఆమోదం :



i. పౌరసత్వ సవరణ బిల్లు-2019కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం తెలిపారు. లోక్‌సభలో, రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొందిన విషయం తెలిసిందే.

ii. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు భారతదేశ పౌరసత్వం కల్పించడం ఈ బిల్లు ఉద్దేశం. రాష్ట్రపతి ఆమోదంతో ఇది ఇప్పుడు చట్టంగా మారింది.

చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల పొడిగింపు. ఆంగ్లో-ఇండియన్లకు ఉపసంహరణ :

i. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో ఎస్సీ/ఎస్టీలకు కల్పించిన రిజర్వేషన్లను మరో పదేళ్ల పాటు పొడిగించడానికి తీసుకొచ్చిన బిల్లును రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ బిల్లుకు లోక్‌సభ ఇప్పటికే అంగీకారం తెలిపింది.

ii. ఇంతవరకు ఆంగ్లో-ఇండియన్లకు రిజర్వేషన్లు ఉండగా, వాటిని మాత్రం పొడిగించలేదు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ISRO begins preparations for setting up 3rd rocket launchpad in Kulashekhrapattinam in the Thuthukudi district of TN :

i. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తమిళనాడులోని తుత్తుకుడి జిల్లాలోని కులాశేఖ్రాపట్టినం చిన్న తీర కుగ్రామంలో 3వ రాకెట్ లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు సన్నాహక పనులను ప్రారంభించింది.

ii. ప్రస్తుతం, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కు ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోట వద్ద రెండు లాంచ్ ప్యాడ్ లు ఉన్నాయి. దేశీయ మరియు అంతర్జాతీయ కస్టమర్ల కోసం భారతదేశం నుండి ఉపగ్రహ ప్రయోగాల సంఖ్య పెరిగిన ఫలితంగా అదనపు లాంచ్ ప్యాడ్ల కోసం డిమాండ్ పెరిగింది.

ఆర్థిక అంశాలు

Xiaomi launches service “Mi Credit” in India for Android phones :

i. Xiaomi has formally launched its lending platform “Mi Credit” in India for Android phones. According to platform “Mi Credit” individuals can avail up to Rs 1 lakh loan. The company is planning to introduce more financial products in India. The company has been operating Mi Credit platform on a pilot basis.

ii. Xiaomi has roped in Aditya Birla Finance Ltd, Money View, EarlySalary, Zestmoney and CreditVidya as the current lending partners for Mi Credit service. Mi Credit app

will come pre-loaded on all MIUI phones, and can be downloaded from Google Play Store.

Appointments

IOC ఛైర్మన్‌గా శ్రీకాంత్ మాధవ్ వైద్య :

i. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) నూతన ఛైర్మన్‌గా శ్రీకాంత్ మాధవ్ వైద్య (56) నియమితులవ్వనున్నారు. ప్రస్తుతం ఈయన ఐఓసీ డైరెక్టర్‌గా (రిఫైనరీస్) కొనసాగుతున్నారు. శ్రీకాంత్ ఐఓసీ బోర్డులో గత అక్టోబరులో చేరారు.

ii. ప్రస్తుతం కొనసాగుతున్న ఛైర్మన్ సంజీవ్ సింగ్ 2020 జూన్ 30న పదవీ విరమణ చేయబోతున్నారు. ఆయన స్థానంలోనే శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈయన 2023 ఆగస్టు వరకు ఛైర్మన్ పదవిలో కొనసాగే అవకాశం ఉంది.

అశోక్ లేలాండ్ ఎండీగా విపిన్ సొంధి :

Vipin Sondhi

i. హిందూజా గ్రూప్ సంస్థ అశోక్ లేలాండ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ), మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ)గా విపిన్ సొంధి నియమితులయ్యారు. 2018 నవంబరులో వినోద్ కె.దాసరి రాజీనామా చేసినప్పటి నుంచి ఈ పదవి ఖాళీగా ఉంది.

ii. అశోక్ లేలాండ్ ఛైర్మన్ ధీరజ్ హిందూజా ఇప్పటివరకు సీఈఓ, ఎండీ అదనపు బాధ్యతలు వహించారు.

Persons in news

ఎనిమిదేళ్లకే ఐరాసకెక్కింది.. మణిపూర్ పర్యావరణ కార్యకర్త లిసిప్రియ కంజుగం :

i. మా భవిష్యత్తును కోల్పోవడం ఎన్నికల్లో ... స్టాక్ మార్కెట్‌లో సంఖ్యలు తగ్గిపోవడంలాంటిది కాదు. మీరు కన్నబిడ్డలం మేం. మమ్మల్ని ఎటువంటి ప్రపంచంలో పెంచాలో మీరే నిర్ణయించండి. భారత ప్రభుత్వానికి నేను చేసే డిమాండ్‌లు మూడు. ‘జీరో కార్బన్ విడుదలకు వాతావరణ చట్టం తీసుకురావాలి, ‘వాతావరణ మార్పులు’ పేరుతో పాఠ్యాంశాలు చేర్చాలి, ప్రతి విద్యార్థి ఏటా మొక్కలను నాటేలా ప్రోత్సహిస్తూ, పెంచిన వృక్షాల ఆధారంగా డిగ్రీ ఇవ్వాలి’.

ii. భూగోళ పరిస్థితిని మెరుగుపరచడమే నా జీవితధ్యేయం. భవిష్యత్తులో అంతరిక్ష శాస్త్రవేత్తనవుతా. ఎందుకంటే... త్వరలో మనం నివసించే ఈ భూమి అంతరించనుంది. ఆ తరువాత మనం జీవించడానికి స్థలం కనుక్కోవడం కోసమే. చంద్రుడు, మార్స్ గ్రహాలపైకి రాకెట్‌ను పంపి, అక్కడ జీవించడం వీలవుతుందా లేదా అని తెలుసుకుంటా...

iii. ఈ మాటలన్నది ఎవరోకాదు, ఏడేళ్లప్పుడే పర్యావరణ కార్యకర్తగా మారిన మణిపూర్‌కు చెందిన అతిచిన్న వయస్కురాలు ఎనిమిదేళ్ల లిసిప్రియ కంజుగం.

iv. వాతావరణాన్ని మార్చే చట్టాన్ని తెమ్మంటూ గతేడాది పార్లమెంటు ఎదుట పోరాటం చేసింది. దిల్లీలో 'ఇండియా గేట్ వద్ద 'గ్రేట్ అక్టోబరు మార్చ్'పేరుతో వేలాదిమంది మద్దతుదారులను కలుపుకొని ఏడు రోజులపాటు మార్చ్ చేసింది. విపత్తు నిర్వహణపై మన దేశం తరఫున ప్రతినిధిగా జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ప్రసంగించింది.

v. ప్రస్తుతం 'ఇంటర్నేషనల్ యూత్ కమిటీలో చైల్డ్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్'కు న్యాయవాదిగా ఉంది. ఇప్పటికే 'వరల్డ్ చిల్డ్రన్స్ పీస్ ప్రైజ్', 'ద ఇండియా పీస్ ప్రైజ్', 'డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం చిల్డ్రన్స్ అవార్డు'లను అందుకుంది.

vi. లిసిప్రియను పర్యావరణ కార్యకర్తగా ప్రపంచమంతా పేరొందిన గ్రేటా తంబర్గ్‌తో పోల్చడం విశేషం. ఈమెను 'గ్రేటా ఆఫ్ ద గ్లోబల్ సౌత్'గా పిలుస్తున్నారు.

vii. స్వీడన్ యొక్క గ్రెటా థన్‌బెర్గ్‌ను 2019 సంవత్సరానికి టైమ్ మ్యాగజైన్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక చేశారు. వాతావరణ మార్పులపై పోరాడటానికి ప్రపంచ ఉద్యమాన్ని ప్రేరేపించిన స్వీడన్ పాఠశాల విద్యార్థి గ్రేటా థన్‌బెర్గ్ "#FridaysForFuture" తో ప్రాచుర్యం పొందారు.

Reports/Ranks/Records

Nirmala Sitharaman 34th among world's 100 most powerful women, German Chancellor Angela Merkel on top : Forbes

i. 'ది వరల్డ్స్ 100 మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్' లో ఫోర్బ్స్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 34వ స్థానంలో నిలిచింది. HCL కార్పొరేషన్ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోష్ని నాదర్ మల్హోత్రా, బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా మరో ఇద్దరు భారతీయులు కూడా పై జాబితాలో ఉన్నారు.

ii. ఫోర్బ్స్ 2019 జాబితాలో 'ది వరల్డ్స్ 100 మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్' జాబితాలో జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ అగ్రస్థానంలో నిలిచారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ప్రెసిడెంట్ క్రిస్టీన్ లగార్డ్ 2వ స్థానంలో, యుఎస్ ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసి 3వ స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కూడా 29వ స్థానంలో ఉన్నారు.

అవార్డులు

Rani Rampal, Saurabh Chaudhary Win Top Honours at FICCI India Sports Awards :

i. Indian women's hockey team captain Rani Rampal and ace pistol shooter Saurabh Chaudhary won the Sports Person of the Year awards at the FICCI India Sports Awards 2019.

ii. The FICCI India Sports Awards are an attempt by FICCI to acknowledge and recognise the contribution of sportspersons and various stakeholders who deliver excellent results throughout the year.

iii. Rani played a crucial role in India's qualification for the 2020 Tokyo Olympics, scoring the winning goal in the two-legged qualifier against the US in November.

iv. Saurabh, on the other hand, is touted as India's biggest hope for a medal in shooting in Tokyo. He won gold at the 2018 Asian Games and has since won a number of individual and team honours at shooting World Cups.

v. FICCI India Sports Awards 2019 has been awarded to Railway Sports Promotion Board under the category of Best Company Promoting Sports.

Art and Culture

National Tribal Dance Festival to be held in Raipur :

i. National Tribal Dance Festival will be held in Chhattisgarh's capital Raipur from December 27 to 29. In the event, international folk artists from 23 states and six other countries are expected to take part and portray their respective tribal folk culture.

ii. Nearly 1,400 artists belonging to 151 art troupes from 23 states and guest artists from six countries including Sri Lanka, Belarus, Uganda and Bangladesh will participate in the three-day programme.

కమిటీలు

దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌పై త్రిసభ్య సంఘం. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సిర్పుర్కర్ నేతృత్వంలో ఏర్పాటు :

i. దిశపై హత్యాచారానికి ఒడిగట్టిన నిందితుల ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.ఎస్. సిర్పుర్కర్ నేతృత్వంలో బొంబాయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రేఖా ప్రకాశ్, సీబీఐ మాజీ అధిపతి డి.ఆర్.కార్తికేయన్ సభ్యులుగా న్యాయ విచారణ సంఘాన్ని నియమించింది.

ii. ప్రారంభించిన నాటి నుంచి ఆరు నెలల్లో విచారణ పూర్తి చేయాలని పేర్కొంది. త్రిసభ్య సంఘానికి సీఆర్‌పీఎఫ్‌తో భద్రత కల్పించాలని ఆదేశించింది. హైదరాబాద్ కేంద్రంగా కమిటీ పనిచేస్తుందని, వీరికి కావాల్సిన వసతుల్ని తెలంగాణ ప్రభుత్వం సమకూర్చాలని ఆదేశించింది.

iii. మహారాష్ట్రకు చెందిన జస్టిస్ సిర్పుర్కర్ 2007 జనవరి 12న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులై, నాలుగున్నరేళ్లపాటు సేవలందించారు. అంతకంటే ముందు బొంబాయి, మద్రాస్

హైకోర్టుల్లో న్యాయమూర్తిగా, ఉత్తరాఖండ్/ కలకత్తా హైకోర్టుల్లో ప్రధాన న్యాయమూర్తిగా చేశారు. 2000 సంవత్సరంలో సంచలనం సృష్టించిన ఎర్రకోటపై దాడి కేసులో నిందితుడు మహ్మద్ ఆరిఫ్ (పాకిస్థాన్)కు విధించిన ఉరిశిక్షను యావజ్జీవ ఖైదుగా మార్చిన ధర్మాసనంలో జస్టిస్ సిర్పుర్కర్ ఉన్నారు.

iv. కర్ణాటకకు చెందిన జస్టిస్ రేఖా ప్రకాశ్ ముంబయి యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పుచ్చుకున్నారు. బొంబయి హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

v. తమిళనాడులోని కోయంబత్తూర్‌కు చెందిన డీఆర్ కార్తికేయన్ 1964లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. కర్ణాటక క్యాడర్‌కు నియమితులయ్యారు. 1998లో సీబీఐ అధిపతిగా విధులు నిర్వర్తించారు. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం ఫస్ట్ సెక్రటరీగా, జాతీయ మానవ హక్కుల కమిషన్ డైరెక్టర్ జనరల్‌గా సేవలందించారు.

మరణాలు

బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి ఇక లేరు :

i. నటుడు, రచయిత, సంపాదకుడు, వ్యాఖ్యాతగా ప్రాచుర్యం పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి మారుతీరావు (80) ఇకలేరు. 1939 ఏప్రిల్ 14న విజయనగరంలో ఆయన జన్మించారు.

ii. ఆకాశవాణి సంస్థలో 20 ఏళ్లు పనిచేసిన గొల్లపూడి.. దుక్కిపాటి మధుసూదనరావు పిలుపుతో 'డాక్టర్ చక్రవర్తి' చిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు. తొలిచిత్రానికే నంది అవార్డు అందుకున్నారు.

iii. 290 చిత్రాల్లో నటుడిగా రాణించారు. ఆరు నంది పురస్కారాలను అందుకున్నారు. 'కళ్లు' నాటకానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్నారు. మరో నాటకం 'ప్రశ్న' అఖిల భారత స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది.

iv. 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే కళారత్న పురస్కారం, 2002లో తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి బంగారు పతకంతోపాటు ఎన్నో పురస్కారాలు అందుకున్నారు.

ముఖ్యమైన రోజులు

Indian Parliament attack : 13 December 2001

i. 2001 భారత పార్లమెంటు దాడి 13 డిసెంబర్ 2001న న్యూఢిల్లీలో భారత పార్లమెంటుపై జరిగిన ఉగ్రవాద దాడి. నేరస్తులు లష్కర్-ఎ-తైబా (LeT) మరియు జైష్-ఎ-మొహమ్మద్ (JeM), పాకిస్తాన్కు చెందిన రెండు ఉగ్రవాద సంస్థలకు చెందినవారు .

ii. ఈ దాడిలో ఐదుగురు ఉగ్రవాదులు, ఆరుగురు ఢిల్లీ పోలీసు సిబ్బంది, ఇద్దరు పార్లమెంట్ సెక్యూరిటీ సర్వీస్ సిబ్బంది మరియు ఒక తోటమాలి - మొత్తం 14 మంది మరణించారు. భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి, ఫలితంగా 2001-02 భారతదేశం-పాకిస్తాన్ ప్రతిష్టంభన ఏర్పడింది.

HOW IT UNFOLDED

THE ATTACK December 13, 2001, during Parliament's winter session. At 11.30 am, five armed men in a white Ambassador car - complete with a red beacon and home ministry sticker - fitted with an IED drove into Parliament House

WHO ALL WERE IN PARLIAMENT AT THE TIME?

Parliament had been adjourned 40 minutes earlier — so PM Atal Bihari Vajpayee and Leader of the Opposition Sonia Gandhi had already left; but home minister L.K. Advani (L) and V-P Krishna Kant (R) were in Parliament

THE ATTACKERS

All Jaish-e-Mohammad (JeM) cadre from Bahawalpur in Pakistan Punjab province; they arrived at Parliament House with grenades and Kalashnikovs

MOHAMMED: One of the JeM operatives sent to India to canvass for potential terror targets; Afzal Guru told Intelligence Bureau that he bragged about having played a key role in the IC-814 hijack episode in 1999, and that he had murdered one passenger; he was accompanied by **Hamza, Rana, Haidar, Raja**

THE CONSPIRATORS

MAULANA MASOOD AZHAR — The seeds for the Parliament attack were sown with JeM front man Azhar instructing, allegedly at the ISI's behest, JeM Kashmir commander Ghazi Baba to orchestrate a strike on India; he's still at large in Pakistan

GHAZI BABA — A native of Bhawal pur in Pakistan, the attack is said to be his brainchild; he was killed in an encounter on August 30, 2003

MOHAMMAD TARIQ — Tariq had been assigned to liaise with the JeM team of five sent to strike Parliament; he convinced Guru to commit to Jihad

SHAUKAT GURU — Guru's cousin; released on December 30, 2010 after being absolved of murder

AFSAN GURU — Shaukat's wife, found guilty of not disclosing information to police, was sentenced to five years but had her conviction overturned on appeal

AFZAL GURU — A one-time JKLF member, he arranged arms and accommodation for the five attackers

THE ONE 'FRAMED'

SAR Geelani, Arabic lecturer at Zakir Hussain college, was handed death sentence for conspiring in the strike but freed on appeal for lack of evidence; had reportedly carried out several tasks for the JeM unit

iii. 2001 డిసెంబరు 13న ఐదుగురు ఉగ్రవాదులు, గృహమంత్రిత్వ శాఖ, పార్లమెంటు గుర్తులు కలిగిన ఒక కారులో, భారత పార్లమెంటులోకి చొరబడ్డారు. అప్పటికి లోక్‌సభ, రాజ్యసభలు రెండూ కూడా వాయిదా పడి 40 నిముషాలైంది. పార్లమెంటు సభ్యులు, అధికారులు అనేకమంది, ఎల్.కె.అడ్వాణీ, హరీన్ పాఠక్ వంటి మంత్రులూ దాడి సమయనికి పార్లమెంటు భవనంలోనే ఉన్నారని భావిస్తున్నారు.

iv. సాయుధ ఇస్లామిక్ ఉగ్రవాదులు భారత పార్లమెంటు పై దాడి చేసారు. ఈ ఉగ్రవాదులు లష్కర్-ఎ-తోయిబా, జైష్-ఎ-మొహమ్మద్ సంస్థలకు చెందినవారు. భద్రతా దళాలు వీరిని సమర్థవంతంగా ఎదుర్కొని, దాడిలో పాల్గొన్న మొత్తం ఐదుగురు ఉగ్రవాదుల్నీ హతమార్చారు.

v. ఈ దాడికి కీలక పాత్ర పోషించిన ఉగ్రవాది అఫ్జల్ మహ్మద్‌కు భారత సుప్రీం కోర్టు ఉరిశిక్షను విధించింది. ఈ దాడితో భారత పాక్ సంబంధాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమై, 2001-02 నాటి సైనిక మోహరింపుకు దారితీసింది. 2001 నవంబరులో కాశ్మీరు శాసనసభపై జరిపిన ఇటువంటి దాడిలో ఉగ్రవాదులు 38 మంది ప్రజలను హతమార్చారు.

vi. ఉగ్రవాదులు తమ కారును ఉపరాష్ట్రపతి కృష్ణ కాంత్ కారుకు ఢీకొట్టి ఆపారు. వెంటనే దిగేసి, కాల్పులు మొదలుపెట్టారు. ఉపరాష్ట్రపతి భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు మొదలుపెట్టి, కాంపౌండు తలుపులు మూసేసారు.

vii. సిఆర్‌పిఎఫ్ కు చెందిన కమలేష్ కుమారి ఉగ్రవాదులను తొలుత గమనించి కేకలు వేసింది. ఉగ్రవాదులు వెంటనే కాల్పులు జరపగా ఆమె అక్కడికక్కడే మరణించింది. ఒక ఉగ్రవాదిపై భద్రతా దళాలు కాల్పులు జరిపినపుడు, అతడు చుట్టుకుని ఉన్న బాంబులు పేలి హతుడయ్యాడు.

viii. 2013 ఫిబ్రవరి 3న అఫ్జల్ గురు క్షమాభిక్ష అభ్యర్ధనను భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తిరస్కరించారు. 2013 ఫిబ్రవరి 9 న అఫ్జల్ గురును తీహార్ జైల్లో ఉరి తీసి, కోర్టు తీర్పును అమలు చేసారు. అతణ్ణి తీహార్ జైల్లోనే అతడి మతవిశ్వాసాల కనుగుణంగా ఖననం చేసారు.

>>>>>>>>>>>>>>>>>> *End of the day* <<<<<<<<<<<<<<<<<<

✍ కరెంట్ అఫైర్స్ 14 డిసెంబర్ 2019 Saturday ✍

- Daily Current affairs prepared from Eenadu, The Hindu newspaper and from online websites, Wikipedia etc..

తెలంగాణ వార్తలు

రెండో దశ పల్లెప్రగతి జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహణ :

i. వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు రెండో దశ పల్లెప్రగతి నిర్వహించేందుకు సిద్ధం కావాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశించారు.

ii. పనితీరు సరిగాలేదని మేడ్చల్-మల్కాజిగిరి, నల్గొండ జిల్లాల అధికారులపై ఎర్రబెల్లి అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండోదశలో రాష్ట్రంలోని 12,751 గ్రామపంచాయతీల్లో నర్సరీల ఏర్పాటు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డుల నిర్మాణం కచ్చితంగా పూర్తి చేయాలన్నారు.

iii. తెలంగాణ పల్లె ప్రగతి పథకం షెడ్యూల్ కులాలు, తెగల జనాభా ఎక్కువగా ఉన్న మండలాల్లో సమీకృత గ్రామీణాభివృద్ధి సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకం ఇది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గతంలో అమలైన తెలంగాణ రూరల్ ఇంటిగ్రేటెడ్ ప్రోగాం (టీఆర్

ఐజీపీ) కి 'తెలంగాణ పల్లె ప్రగతి పథకం' గా నామకరణం చేసి, ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టే ఈ పథకంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతారు.

iv. 2015, ఆగస్టు 23న మెదక్ జిల్లా కౌడిపల్లి లో రాష్ట్ర మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, టి. హరీశ్ రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ప్రారంభించారు.

v. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని రానున్న ఐదేళ్లలో ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పల్లెప్రగతి పథకాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని 150 వెనుకబడిన మండలాల అభివృద్ధి కొరకు ప్రపంచ బ్యాంకు మరియు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో 653 కోట్ల రూపాయల మొత్తంతో ఐదు సంవత్సరాల కాలపరిధిలో "తెలంగాణ పల్లె ప్రగతి పథకం" కార్యక్రమాన్ని అమలు చేయుటకు నిర్ణయించడం జరిగింది. గ్రామాల్లో 'పల్లె సమగ్ర సేవాకేంద్రాలు' ఏర్పాటుచేసి అన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.

రైసస ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పల్లా :

i. రైతు సమన్వయ సమితి(రైసస) రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

ii. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి రైసస కృషి చేస్తుందన్నారు. పంటలకు మద్దతు ధరలు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

లోకాయుక్త చట్టానికి సవరణ. గవర్నర్ తమిళిసై ఆమోదం :

i. లోకాయుక్త పదవికి హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తితో పాటు విశ్రాంత న్యాయమూర్తికీ అవకాశం కల్పించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను జారీ చేసింది.

ii. లోకాయుక్త చట్టం-1983 ప్రకారం హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తిని మాత్రమే లోకాయుక్తగా నియమించాలి. విశ్రాంత ప్రధాన న్యాయమూర్తులు లభించని కారణంగా చట్టాన్ని మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.

iii. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరగని కారణంగా లోకాయుక్త (చట్టసవరణ) ఆర్డినెన్స్ జారీకి నిర్ణయం తీసుకుంది. గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు.

నీటి సంరక్షణలో తెలంగాణ స్థానం 2 :

i. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటి సంరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ద్వితీయ స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు రాష్ట్రానికి అవార్డు ప్రకటించింది.

ii. జిల్లాల విభాగంలో సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలు అవార్డుకు ఎంపికయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ వార్తలు

ఆంధ్రప్రదేశ్ దిశబిల్లు, ప్రత్యేక న్యాయస్థానాల బిల్లులకు శాసనసభ ఆమోదం :

i. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, బాలలపై అత్యాచారాలకు పాల్పడితే కఠినశిక్షలు.. చివరకు మరణశిక్ష కూడా విధించేందుకు వీలుకల్పించే దిశ బిల్లును శాసనసభ ఆమోదించింది.

ii. ఆంధ్రప్రదేశ్ దిశచట్టం - క్రిమినల్ లా (ఏపీ సవరణ) బిల్లు-2019పై 3 గంటల పాటు 15 మంది సభ్యులు మాట్లాడారు. దీని ప్రకారం 16 ఏళ్లలోపు బాలికలపై సామూహిక అత్యాచారానికి తెగబడే నేరగాళ్లకు జీవితఖైదు లేదా మరణదండన విధించనున్నారు.

iii. మహిళలపై అత్యాచారానికి పాల్పడేవారికి కూడా పదేళ్లకు తక్కువ కాకుండా.. గరిష్ఠంగా మరణశిక్ష అమలు చేయనున్నారు.

iv. మహిళలు, బాలలపై జరిగే నేరాల సత్వర న్యాయవిచారణకు అవకాశం కల్పించేందుకు ఉద్దేశించిన ఏపీ ప్రత్యేక న్యాయస్థానాల బిల్లు-2019ను కూడా శాసనసభ ఆమోదించింది.

ఇతర రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాల వార్తలు

'పౌరసత్వ' చట్టంపై 5 రాష్ట్రాల సీఎంల నిరసన. తిరస్కరించే అధికారం వారికి లేదన్న హోంశాఖ :

i. పౌరసత్వ సవరణ చట్టంపై నిరసనలు కొనసాగుతున్నాయి. పశ్చిమ బెంగాల్, పంజాబ్, కేరళ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సీఎంలు తాజాగా నిరసన గళం వినిపించారు. ఆ చట్టం రాజ్యాంగ విరుద్ధంగా ఉందని.. దాన్ని తమ రాష్ట్రాల్లో అమలు చేయబోమని ఉద్ఘాటించారు.

ii. పౌరసత్వ సవరణ చట్టాన్ని తిరస్కరించే అధికారాలు రాష్ట్ర ప్రభుత్వాలకు లేవని కేంద్ర హోంశాఖ అధికారి స్పష్టంచేశారు. రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో భాగమైన కేంద్ర జాబితాలో ఆ చట్టం ఉంటుందని తెలిపారు.

iii. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా తాను చేసున్న పోరాటాన్ని రెండో స్వాతంత్ర్య సమరంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు.

iv. పౌరసత్వ సవరణ చట్టాన్ని భారత లౌకికత్వంపై దాడిగా పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ పేర్కొన్నారు.

అబె, షా పర్యటనలు రద్దు :

v. పౌరసత్వ సవరణ చట్టంపై నిరసనల నేపథ్యంలో జపాన్ ప్రధానమంత్రి షింజో అబె భారత పర్యటన రద్దయింది. అబె, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య వార్షిక సదస్సు గువాహటిలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగాల్సి ఉంది.

vi. మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌ల్లో జరగాల్సిన తన పర్యటనలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా రద్దు చేసుకున్నారు.

అంతర్జాతీయ వార్తలు

బోరిస్ జాన్సన్ ఘన విజయం. బ్రిటన్ దిగువ సభలో సంపూర్ణ ఆధిక్యం. జనవరి 31న బ్రెగ్జిట్ పూర్తికి సన్నాహాలు :

i. బ్రిటన్ ఎన్నికల్లో ప్రధాని బోరిస్ జాన్సన్ ఆధ్వర్యంలోని కన్జర్వేటివ్ పార్టీ ఘన విజయం సాధించింది. హౌస్ ఆఫ్ కామన్స్‌లోని మొత్తం 650 స్థానాలకుగానూ 365 సీట్లు గెల్చుకుంది. 'బ్రెగ్జిట్‌ను అమలు చేద్దాం' అన్న ఒకే ఒక్క నినాదంతో జాన్సన్ ప్రచారం చేశారు.

ii. 67 శాతం పోలింగ్ నమోదు కావడం కన్జర్వేటివ్ పార్టీకి అనుకూలంగా మారింది. స్పష్టమైన మెజార్టీ ఉండడంతో జనవరి 31న బ్రెగ్జిట్ ప్రక్రియను పూర్తి చేస్తామని బోరిస్ జాన్సన్ ప్రకటించారు.

iii. 1983 ఎన్నికల్లో మార్గరెట్ థాచర్ ఆధ్వర్యంలో కన్జర్వేటివ్ పార్టీ 397 స్థానాలు గెలుచుకుంది. మళ్లీ ఇప్పుడే ఆ స్థాయిలో స్థానాలు పొందింది.

<u>Appointments</u>

<u>Bouteflika-era PM elected President of Algeria :</u>

i. A former Algerian PM who served under deposed leader Abdelaziz Bouteflika was elected President of the protest-wracked country after a vote marred by unrest and low turnout, results showed on December 13.

ii. Abdelmadjid Tebboune, 74, took 58.15% of the votes, trouncing his four fellow contenders without the need for a second-round runoff, electoral commission Chairman Mohamed Charfi announced. A record six in 10 Algerians abstained in the vote, Mr. Charfi said.

<u>BOOKS</u>

<u>'Mind Master' – By Viswanathan Anand, co-authored by sports journalist Susan Ninan</u>

A champion's story: Viswanathan Anand, centre, with N. Ram, Chairman, THG Publishing Private Limited, and Susan Ninan, left, the co-author of *Mind Master*. •R. RAVINDRAN

i. Viswanathan Anand, the five-time world chess champion, released his book 'Mind Master', co-authored by sports journalist Susan Ninan in Chennai.

ii. The book insight into Anand’s greatest clashes and worst losses and also share his experience of facing the best minds in the world.

iii. Viswanathan "Vishy" Anand is an Indian chess grandmaster and a former World Chess Champion. He became the first grandmaster from India in 1988.

iv. Anand was also the first recipient of the Rajiv Gandhi Khel Ratna Award in 1991–92, India's highest sporting honour.

v. In 2007, he was awarded India's second highest civilian award, the Padma Vibhushan, making him the first sportsperson to receive the award. He is also regarded as one of the greatest rapid players of all time.

ముఖ్యమైన రోజులు

National Energy Conservation day (జాతీయ శక్తి పరిరక్షణ దినం) : December 14

i. దేశవ్యాప్తంగా ఇంధన ఆదా మరియు పరిరక్షణను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 14 న జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇంధన పరిరక్షణపై అవగాహన కల్పించడానికి విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (BEE-Bureau of Energy Efficiency) చేసిన ప్రయత్నం ఇది.

ii. ఇంధన ఆదా మరియు పరిరక్షణలో భారత ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రదర్శించడానికి ఇది ఒక రోజు.ఇంధన పరిరక్షణ చట్టాన్ని భారత ప్రభుత్వం 2001 లో ప్రారంభించింది.

ఎందుకు జరుపుకుంటారు ?

iii. యుఎన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని చేరుకోవడానికి, 2030 నాటికి భారతదేశం యొక్క ఇంధన డిమాండ్ రెట్టింపు కావచ్చు, ఇది 1500 మిలియన్ టన్నుల చమురు సమానమైనదని అంచనా. ఇంధన డిమాండ్ను తగ్గించడానికి పాలసీ డెవలపర్ మరియు వ్యూహకర్తలకు సహాయం చేయడానికి BEE బాధ్యత వహిస్తుంది.

iv. శక్తిని ఆదా చేయడం ప్రారంభిస్తేనే డిమాండ్ తగ్గించవచ్చు మరియు చేరుకోవచ్చు. జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం యొక్క లక్ష్యం పరిశ్రమలను, తయారీలను మరియు ప్రతి ఇంటిని కూడా శక్తిని ఆదా చేయడం.

v. భారతదేశంలో శక్తి ఉత్పత్తి ఎక్కువ భాగం థర్మల్ పవర్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అవుతుంది, తరువాత జలవిద్యుత్ ఉత్పత్తి ద్వారా ఉత్పత్తి అవుతుంది.

BEE :

vi. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (BEE) 2001 లో ఇంధన పరిరక్షణ చట్టం ప్రకారం, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ మార్చి 1, 2002న స్థాపించబడింది. ఇంధన డిమాండ్ మరియు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావాలను తగ్గించే ప్రాధమిక లక్ష్యంతో ఇది సృష్టించబడింది.

vii. శక్తి సామర్థ్యం మరియు పొదుపుపై అవగాహన కల్పించడం బీఈఈ పాత్ర. ఇంధన పరిరక్షణ కన్సల్టెన్సీలకు కూడా ఇవి బాధ్యత వహిస్తాయి.

>>>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<<<

✍ కరెంట్ అఫైర్స్ 15 డిసెంబర్ 2019 Sunday ✍

తెలంగాణ వార్తలు

Good response to first Bird Walk Festival in Kumram Bheem Asifabad :

A Purple heron stretches itself to spot its prey in the Kumram Bheem reservoir.

i. The Forest department was cheered, literally, by enthusiastic bird watchers on December 14 for organising the first-ever Bird Walk Festival in Kumram Bheem Asifabad district.

ii. The cheering was received by none other than Telangana Head of Forest Force — Principal Chief Conservator of Forest R. Shobha — who was present along with Adilabad Chief Conservation of Forest C.P. Vinod Kumar and District Forest Officer Laxman Ranjeet Naik, among others, for the inaugural at Eluru cheruvu in Penchikalpet.

ఆంధ్రప్రదేశ్ వార్తలు

First Virtual Police Station inaugurated at Andhra University :

i. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వర్చువల్ పోలీస్ స్టేషన్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇదే మొదటి సౌకర్యం. AUలో సౌకర్యం పైలట్ ప్రాజెక్టుగా కనిపిస్తుంది మరియు తరువాత ఇతర విద్యా సంస్థలలో ప్రతిరూపం అవుతుంది. ఈ చొరవ విద్యార్థులకు, పోలీసు శాఖకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు

ii. విద్యార్థులు తమ మనోవేదనలను నివేదించడం సులభతరం చేయడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ సూచన మేరకు వర్చువల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయబడింది.

సదస్సులు

Modi chairs first meeting of Ganga council in Kanpur :

Thorough appraisal: Prime Minister Narendra Modi reviews the Namami Gange project in Kanpur on Saturday. • PTI

i. కాన్పూర్‌లో జరిగిన జాతీయ గంగా కౌన్సిల్ మొదటి సమావేశానికి ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షత వహించారు. గంగా శుభ్రపరచడాన్ని పర్యవేక్షించడానికి 2016లో ఈ కౌన్సిల్ ఏర్పడింది మరియు సెషన్‌కు అధ్యక్షత వహించే ప్రధానమంత్రితో కనీసం సంవత్సరానికి ఒకసారి సమావేశం కానుంది.

ii. నమామి గంగా ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం, పర్యవేక్షించడం మరియు చర్చించే పనిని ప్రతి నెల సమావేశమయ్యే నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా యొక్క కార్యనిర్వాహక కమిటీ నిర్వహిస్తుంది.

iii. మోడీ అటల్ ఘాట్ నుండి సిసామౌ డ్రెయిన్ అవుట్‌ఫాల్ పాయింట్ వరకు బోట్ రైడ్ కూడా చేసాడు. సిసామౌ కాలువ ఆసియాలో అతిపెద్ద కాలువలలో ఒకటి, ఇది గంగాలోకి 140 మిలియన్ లీటర్ల శుద్ధి చేయని మురుగునీటిని ఖాళీ చేసింది మరియు ఇది నదిలో కాలుష్యానికి చిహ్నంగా ఉంది. ఇది ఇకపై గంగాలో మురుగునీటిని ఖాళీ చేయదు కాని నది స్నానం చేయడానికి లేదా తాగునీటి వనరుగా ఉపయోగించడానికి అనర్హంగా కొనసాగుతోంది.

Appointments

Rohit Sharma becomes brand ambassador of La Liga in India, First time a non-footballer :

i. స్పానిష్ క్లబ్ ఫుట్‌బాల్ "లా లిగా" అగ్రశ్రేణి క్రికెటర్ రోహిత్ శర్మను భారతదేశంలో తన బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. రోహిత్ శర్మ, లీగ్ యొక్క 90 సంవత్సరాల చరిత్రలో బ్రాండ్ అంబాసిడర్ అయిన మొదటి నాన్-ఫుట్ బాల్ ఆటగాడు.

ii. స్పానిష్ క్లబ్ ఫుట్‌బాల్ యొక్క అగ్రశ్రేణి వరుస కార్యక్రమాల ద్వారా భారతదేశంలో తన అభిమానుల సంఖ్యను పెంచుతోంది. ఈ కార్యక్రమాలలో లా లిగా ఫుట్‌బాల్ పాఠశాలలు వంటి అట్టడుగు అభివృద్ధి కార్యక్రమం మరియు ఫేస్‌బుక్‌తో డిజిటల్ ప్రసార ఒప్పందం ఉన్నాయి.

Reports/Ranks/Records

Three lakh rural habitations lack quality drinking water supply. Rajasthan, Bengal, Assam, T.N. among worst affected :



i. Over three lakh rural habitations across the country continue to be deprived of the government's minimum prescribed provision of 40 litre per capita per day (lpcd) of potable drinking water with assured quality.

ii. With the ambition to now achieve a service level of 55 lpcd by 2024, the data presented by the Ministry of Jal Shakti in the Lok Sabha this past week notes that Rajasthan, West Bengal, Assam top the list where the coverage is facing quality issues or seeing diminished supply.

iii. Bihar, Punjab, Karnataka, Tamil Nadu and Uttarakhand are the other States which are battling the problem.

iv. As reported by States/UTs till Dec., 2019, 81.27% rural habitations having 76.61% population have provision of minimum 40 lpcd of potable drinking water and 15.56% rural habitations having 19.69% population have service level of less than 40 lpcd,

whereas 3.17% rural habitations having 3.69% population are with water sources having quality issues.

v. The fund-sharing pattern between the Centre and the States/UTs for the National Rural Drinking Water Programme, a Centrally sponsored programme, was 100% for the Union Territories, 90:10 for the Himalayan & the northeastern States and 50:50 for other States.

అవార్డులు

ప్రపంచ సుందరిగా జమైకా యువతి టోనీ. రెండో రన్నరప్‌గా భారత్ అందగత్తె సుమన్‌రావు :

i. ప్రపంచ సుందరి-2019గా జమైకా యువతి టోనీ-యాన్ సింగ్ ఎంపికైంది. శనివారం లండన్‌లో జరిగిన పోటీల్లో ఆమెకు 2018 ప్రపంచ సుందరి వనెస్సా పోన్సె (మెక్సికో) కిరీటం అలంకరించారు.

ii. మొదటి రన్నరప్‌గా ఒఫెలే మెజినో (ఫ్రాన్స్), రెండో రన్నరప్‌గా సుమన్‌రావు (భారత్) నిలిచారు.

iii. రెండో రన్నరప్ సుమన్‌రావు(20)ది రాజస్థాన్. ఈ ఏడాది జూన్‌లో జరిగిన మిస్ ఇండియా పోటీల్లో ఆమె విజేతగా నిలిచారు.

ముఖ్యమైన రోజులు

International Tea Day : December 15

i. అంతర్జాతీయ టీ దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 15న జరుపుకుంటారు. ఇది 2005 నుండి భారతదేశం, శ్రీలంక, నేపాల్, వియత్నాం, ఇండోనేషియా, బంగ్లాదేశ్, కెన్యా, మాలావి, మలేషియా, ఉగాండా మరియు టాంజానియా వంటి టీ ఉత్పత్తి దేశాలలో జరుపుకుంటారు.

ii. అంతర్జాతీయ టీ డే కార్మికులు మరియు సాగుదారులపై ప్రపంచ టీ వాణిజ్యం యొక్క ప్రభావంపై ప్రభుత్వాలు మరియు పౌరుల ప్రపంచ దృష్టిని ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది మరియు ధర మద్దతు మరియు సరసమైన వాణిజ్యం కోసం చేసిన అభ్యర్థనలతో ముడిపడి ఉంది.

సర్దార్ వల్లభ్ భాయి పటేల్ 69వ వర్ధంతి : 15 డిసెంబర్ 1950



i. భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి (31 అక్టోబర్ 1875 - 15 డిసెంబర్ 1950) గుజరాత్‌లోని నాడియార్‌లో జన్మించారు. ఇతను ప్రముఖ స్వాతంత్ర్య

యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు.

ii. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుంది. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నాడు.

iii. బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించాడు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు.

iv. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించాడు. భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించాడు. రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించాడు.

v. స్వాతంత్ర్యానంతరం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ, ఉప ప్రధానమంత్రి గానూ బాధ్యతలను నిర్వహించాడు. దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశాడు.

vi. నెహ్రూ మంత్రిమండలిలో ఉన్ననూ అనేక విషయాలలో నెహ్రూతో విభేదించాడు. నెహ్రూ శాంతికాముకతను కాదని అనేక పర్యాయాలు బలప్రయోగం చేపట్టి సఫలుడైనాడు. కేవలం 40

మాసాలు మాత్రమే పదవిలో ఉన్ననూ అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించి 1950 డిసెంబరు 15న మరణించాడు.

vii. మరణించిన 4 దశాబ్దాల అనంతరం 1991లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదాన్ని ఇచ్చి గౌరవించింది.

viii. 1931 కరాచి భారత జాతీయ కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షుడిగా ఎన్నికైనాడు. ఉప్పు సత్యాగ్రహం, 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమం మొదలగు ఉద్యమాలలో కూడా ప్రముఖ పాత్ర వహించాడు.

ix. భారత రాజ్యాంగ రచనకై ఏర్పడిన భారత రాజ్యాంగ సభలో సీనియర్ సభ్యుడిగా వల్లబ్ భాయి పటేల్ మంచి సహకారాన్ని అందించాడు. అంబేద్కర్ను డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా నియమించుటలో ముఖ్య పాత్ర పోషించాడు. భారత రాజ్యాంగ సభలో ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్ గా పనిచేశాడు. భారత పార్లమెంటులో రాష్ట్రపతి ఆంగ్లో ఇండియన్ లకు నామినేట్ చేయు అధికారానికి కూడా అతనే ప్రతిపాదించాడు.

x. జవహర్ లాల్ నెహ్రూ మంత్రిమండలిలో హోంమంత్రిగాను మరియు ఉప ప్రధాన మంత్రిగాను 1947 నుంచి 1950 డిసెంబరు 15న మరణించేవరకు పదవులు నిర్వహించారు.

xi. 1936 భారతీయ జాతీయ కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని వల్లబ్ భాయి పటేల్ వ్యతిరేకించారు. కాశ్మీర్ అంశాన్ని ఐక్య రాజ్య సమితికి నివేదించడంలో నెహ్రూతో

విభేదించారు. పాకిస్తాన్ కు చెల్లించవలసిన రూ.55 కోట్లు ఇవ్వరాదని కూడా వల్లభ్ భాయి పటేల్ నెహ్రూతో వాదించారు.

xii. తొలి రాష్ట్రపతి ఎన్నికలలో కూడా చక్రవర్తి రాజగోపాలచారి వైపు నెహ్రూ మొగ్గు చూపగా, వల్లభ్ భాయి పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతుడైనారు. అలాగే 1950 కాంగ్రెస్ సమావేశంలో నెహ్రూ అభ్యర్థి కృపలానీని కాదని పురుషోత్తమ దాస్ టాండన్ ను గెలిపించారు.

xiii. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని అక్టోబర్ 31న ఆవిష్కరించనున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన విగ్రహం ఇది. దీని ఎత్తు 182 మీటర్లు. ఈ విగ్రహాన్ని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' (ఐక్యతా ప్రతిమ) అని పిలుస్తున్నారు.

xiv. గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలోని సాధు బెట్ అనే చిన్న దీవిలో దీన్ని నిర్మించారు. 'సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ ఇంటిగ్రేషన్ ట్రస్ట్' ఈ స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాజెక్టును చేపట్టింది.

xv. ఈ విగ్రహన్ని, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు, 31 అక్టోబరు 2018 న అత్యంత ఘనం గా ఆవిష్కరించారు.

పొట్టి శ్రీరాములు 67వ వర్ధంతి : 15 డిసెంబర్ 1952



i. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు, పొట్టి శ్రీరాములు (16 మార్చి 1901 - 15 డిసెంబర్ 1952). భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు.

ii. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు, జార్జిటౌన్, అణ్ణాపిళ్ళై వీధిలోని గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించాడు. వారి పూర్వీకులది ప్రస్తుత శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని పడమటిపాలెం గ్రామం.

iii. 25 యేండ్ల వయసు కలిగిన శ్రీరాములు జీవిత సుఖాలపై విరక్తి చెంది ఉద్యోగానికి రాజీనామా చేసాడు. ఆస్తిపాస్తులను తల్లికి, అన్నదమ్ములకు పంచిపెట్టి, గాంధీజీ అనుయాయిగా సబర్మతి ఆశ్రమం చేరాడు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు.

iv. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు.

v. 1943-44ల్లో నెల్లూరు జిల్లాలో చరఖా వ్యాప్తికి కృషిచేసాడు. కులమతాల పట్టింపులు లేకుండా ఎవరి ఇంట్లోనైనా భోజనం చేసేవాడు. 1946లో నెల్లూరు మూలపేటలోని వేణుగోపాలస్వామి ఆలయంలో హరిజనుల ప్రవేశంకోసం నిరాహారదీక్ష బూని, సాధించాడు.

vi. మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించాడు. చివరికి 1952 డిసెంబర్ 15 అర్ధరాత్రి పొట్టి శ్రీరాములు, తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడు.

vii. డిసెంబర్ 19న ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేస్తూ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటన చేసాడు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే ఒక్క రోజు కూడా ఆంధ్రులు మద్రాసులో రాజధాని పెట్టుకోటానికి వీల్లేదని మరునాడే వెళ్ళిపోవాలని చక్రవర్తుల రాజగోపాలాచారి తెగేసి చెప్పాడు. అయితే కాకతీయులు పాలించిన వరంగల్లు రాజధానిగా బాగుంటుందని అంబేద్కర్ సూచించారు.

viii. రాజమండ్రి కూడా మంచిదేనన్నారు. విజయవాడ కమ్యూనిస్టుల కంచు కోట కాబట్టి కాంగ్రెస్ వాళ్ళు వొప్పుకోలేదు. నెల్లూరు, చిత్తూరు నాయకులు మాకు మద్రాసు దగ్గరగా వున్న సౌకర్యం వదులుకోవాలా అని అలిగారు. కోస్తా వాళ్ళను మేము నమ్మం, రాజధాని రాయలసీమలోనే పెట్టాలని, లేకపోతే ఆంధ్ర రాష్ట్రమే వద్దని నీలం సంజీవరెడ్డి తదితరులు ఎదురుతిరిగారు.

ix. గత్యంతరంలేక కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచారు. బళ్ళారి, బరంపురం, హోస్పేట, తిరువళ్ళూరు లాంటి తెలుగు ప్రాంతాలు కూడా వదులుకొని ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచారు.

x. మద్రాసు మైలాపూరు, రాయపేట హైరోడ్డులో శ్రీరాములు అమరజీవియైన 126 నంబరు ఇంటిని ఆయన స్మృతి చిహ్నంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కాపాడుతున్నది.

xi. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్రప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించింది. నెల్లూరు జిల్లా పేరును 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారు.

క్రీడలు

FIH unveils new world ranking system for 2020 :

i. అంతర్జాతీయ హాకీ సమాఖ్య 2020 కోసం స్విట్జర్లాండ్‌లోని లాసాన్‌లో కొత్త ప్రపంచ ర్యాంకింగ్ వ్యవస్థను ఆవిష్కరించింది. కొత్త పద్ధతి 2020 జనవరి 1 నుండి అమల్లోకి వస్తుంది. టోర్నమెంట్ ఆధారిత గణనకు బదులుగా కొత్త ర్యాంకింగ్ మ్యాచ్ ఆధారితంగా ఉంటుంది.

ii. ప్రస్తుత ప్రపంచ ర్యాంకింగ్ విధానం 2003 నుండి ఉనికిలో ఉంది. టోర్నమెంట్లలో జట్లను కొలనులుగా కేటాయించడానికి మొదట దీనిని రూపొందించారు.

>>>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<<<

✍ కరెంట్ అఫైర్స్ 16 డిసెంబర్ 2019 Monday ✍

జాతీయ వార్తలు

మోదీ సర్కారు ఎజెండాలో మరో 4 కీలక అంశాలు.. NRC, ఉమ్మడి పౌర స్మృతి, జమిలి ఎన్నికలు, జనాభా నియంత్రణ :

i. మోదీ ప్రభుత్వం 370 అధికరణం రద్దు, ముమ్మారు తలాక్ రద్దు తర్వాత తాజాగా పౌరసత్వం సవరణ చట్టాన్ని తీసుకొచ్చింది. రాజ్యసభలో తగిన సంఖ్యాబలం లేనప్పటికీ వీటిపై నిర్ణయాలు తీసుకోగలగడం గమనార్హం.

ii. భాజపా వర్గాల సమాచారం ప్రకారం తొలుత ఎన్ఆర్సీపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఇందుకు పార్లమెంటులో ఎలాంటి చట్టం చేయాల్సిన అవసరం లేదు. మంత్రివర్గంలో చర్చించి ఉత్తర్వులు ఇస్తే సరిపోతుంది.

iii. అన్ని మతాల వారికీ ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫార్మ్ సివిల్ కోడ్-UCC)ని రూపొందించాలన్నది ప్రభుత్వం ముందున్న మరో ప్రాధాన్య అంశం. దీనిపై జైనులు, పార్శీల వంటి మైనార్టీల నుంచి అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో ముందుగా వారి విశ్వాసాన్ని పొందే ప్రయత్నాలు చేయనుంది.

iv. జమిలి ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగాన్ని సవరించాల్సి ఉండడంతో ఈ లక్ష్య సాధనకు ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంది. తొలుత ప్రతిపక్షాల అనుమానాలు తీర్చి వారి మద్దతు పొందాల్సి ఉంది.

v. జనాభా నియంత్రణకూ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వనుంది. వనరుల లభ్యత తగ్గుతున్న దృష్ట్యా జనాభాను అదుపు చేయాల్సి ఉందని, ఇది ఏ ఒక్క మతానికో చేపట్టే కార్యక్రమం కాదంటూ ప్రతిపక్షాలకు నచ్చజెప్పనుంది.

ఐటీబీపీ జవాన్ల కోసం పెళ్లి సంబంధాల పోర్టల్ :

i. పారామిలటరీ దళమైన ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసు (ఐటీబీపీ) తన సిబ్బంది సంక్షేమం కోసం నూతన ప్రయోగాన్ని ప్రారంభించింది. వారి కోసం 'పెళ్లి సంబంధాల' పోర్టల్‌ను ప్రారంభించింది.

ii. దళంలో పనిచేసే స్త్రీ, పురుష ఉద్యోగులకు అందులోనే తగిన సంబంధాలను చూడడం ఈ పోర్టల్ ప్రత్యేకత. దళంలోని వారే భాగస్వాములైతే బాగుంటుందన్న భావన సిబ్బందిలో ఉంది.

iii. దీన్ని గమనించిన ఐటీబీపీ డైరెక్టర్ జనరల్ ఎస్.ఎస్.దేశ్వాల్ పెళ్లి సంబంధాల పోర్టల్‌ను రూపొందించాలని దళానికి చెందిన ఐటీ విభాగాన్ని ఆదేశించారు. ఇందులో బ్రహ్మచారులకే కాకుండా, విడాకులు తీసుకున్న వారు, భాగస్వామిని కోల్పోయిన వారికి కూడా చోటు కల్పించారు.

పురాతన వాహనాలకు ప్రత్యేక నంబరు ప్లేట్ల జారీ :

i. 50 ఏళ్ల క్రితం నాటి పురాతన వాహనాల(వింటేజ్ వాహనాలు)కు ప్రత్యేక నంబరు ప్లేట్లను ఇచ్చేందుకు కేంద్ర రోడ్డురవాణా, రహదారుల మంత్రిత్వశాఖ సిద్ధమవుతోంది. ఈ మేరకు ఓ ముసాయిదా నోటిఫికేషన్ సిద్ధం చేసింది.

ii. ఇక నుంచీ పురాతన వాహనాలకు ఇచ్చే ప్రత్యేక నంబరు ప్లేట్లపై ''VA''(వింటేజ్) అనే అక్షరాలతో రిజిస్ట్రేషన్ సంఖ్య మొదలవుతుంది. సదరు నంబరు ప్లేట్లు కలిగిన వాహనాలను కాలం చెల్లినవిగా పరిగణించకుండా మినహాయింపు లభిస్తుంది.'

iii. అపురూపమైన పురాతన కాలం నాటి కార్లు, ఇతర వాహనాలను ఎంత డబ్బైనా పోసి సొంతం చేసుకునే వారికి ఇది ఉపయోగపడనున్నది.

తెలంగాణ వార్తలు

దేశంలోనే మొట్టమొదటి జాతీయ ఆకృతి కేంద్రం హైదరాబాద్‌లో ఏర్పాటు :

i. దేశంలోనే మొట్టమొదటి జాతీయ ఆకృతి కేంద్రాన్ని (NDC - నేషనల్ డిజైన్ సెంటర్) హైదరాబాద్ లో ఏర్పాటు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గచ్చిబౌలిలో 30 ఎకరాల్లో ప్రపంచ

స్థాయి కేంద్రంగా దీన్ని స్థాపించేందుకు వీలుగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించి కేంద్రానికి సమర్పించింది.

ii. ప్రస్తుతం దేశంలో జాతీయ ఆకృతి సంస్థ(NID)లు 6 ఉన్నాయి. గతంలో కేంద్రం హైదరాబాద్‌కు NIDని మంజూరు చేసింది. 2013లో అప్పటి కేంద్ర మంత్రి ఆనంద్‌శర్మ దీనికి శంకుస్థాపన చేశారు.

iii. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత NIDడీని విజయవాడకు తరలించారు. దాని స్థానంలో మరో సంస్థ తెలంగాణకు మంజూరు కాలేదు.

iv. NIDలో కేవలం కోర్సులే అందుబాటులో ఉంటాయి. అదే NDC పరిధి విస్తృతంగా ఉంటుంది. NDC కోసం సమగ్ర ప్రాజెక్టు ప్రణాళికను రూపొందించి.. కేంద్ర పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (DPIIC) సంయుక్త కార్యదర్శికి సమర్పించింది.

తేలని వివాదం .. విద్యుత్ ఉద్యోగుల పంపకాలపై ముగిసిన జస్టిస్ ధర్మాధికారి కమిటీ విచారణ :

i. తెలుగు రాష్ట్రాల మధ్య విద్యుత్ సంస్థల ఉద్యోగుల పంపకాలపై వివాదం తేలలేదు. ఈ అంశంపై గత రెండు రోజులుగా విచారణ జరిపిన జస్టిస్ ధర్మాధికారి కమిటీ తుది ఆదేశాలేమీ ఇవ్వకుండానే ముగించింది.

ii. వారంలోగా తుది నివేదికను సుప్రీంకోర్టుకు, రెండు రాష్ట్రాలకు ఇస్తామని కమిటీ స్పష్టం చేసింది.

‘ఉమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్’ హోదాను అందుకున్న తొలి తెలంగాణ మహిళ సహజశ్రీ :

i. చదరంగంలో ‘ఉమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్’ పోటీలకు అర్హత సాధించి.. ఈ ఘనత వహించిన తెలంగాణ తొలి తేజంగా సహజశ్రీ గుర్తింపు పొందింది.

ii. తాజాగా విమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్ పోటీకి అర్హత పొందింది. ఇటీవలే ‘చెక్ ఓపెన్-2019’లో చక్కటి ప్రతిభ కనబరిచింది. ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు, నలుగురు ఇంటర్నేషనల్ మాస్టర్లు, ముగ్గురు విమెన్ ఫెడ్ మాస్టర్లతో తలపడి ‘విమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్ నార్మ్’ సాధించింది. తెలంగాణ నుంచి ఈ హోదాను అందుకున్న తొలి మహిళగా పేరొందింది.

ఆంధ్రప్రదేశ్ వార్తలు

ఈ నెల 27 నుంచి విజయవాడలో తెలుగు రచయితల మహాసభలు :

i. విజయవాడలోని సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో 4వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరగనున్నాయి. సభలకు హాజరయ్యేందుకు దేశవిదేశాల నుంచి 1500 మంది వరకు సాహితీవేత్తలు, భాషా సాంకేతిక నిపుణులు పేర్లు నమోదు చేసుకున్నారు.

ii. ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో నాలుగేళ్లకోసారి ఈ మహాసభలను నిర్వహిస్తున్నారు. 'మాతృభాషను కాపాడుకుందాం- స్వాభిమానం చాటుకుందాం' నినాదంతో ఈ ఏడాది సభలను నిర్వహిస్తున్నారు.

iii. 2019ని అంతర్జాతీయ మాతృభాషల పరిరక్షణ సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించినందున తెలుగు నేలపై ఉన్న అన్ని మాతృభాషల పరిరక్షణ, అభివృద్ధి, ఆధునికీకరణ లక్ష్యంగా మహాసభల కార్యాచరణను రూపొందిస్తున్నారు.

ఇతర రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాల వార్తలు

WDO to launch World Design Protopolis in Bengaluru :

WORLD DESIGN ORGANIZATION —WDO—

i. The World Design Organization is all set to launch its new global programme World Design Protopolis in Bengaluru. It is aimed at implementing holistic progress in megacities across the world and thus making them sustainable.

ii. The project also aims to measure the progress of the city, attract investments and solve problems so that the city becomes a better place for citizens.

iii. The International Council of Societies of Industrial Design was founded in 1957 from a group of international organizations focused on industrial design. It was renamed the World Design Organization in January 2017.

సైన్స్ అండ్ టెక్నాలజీ

Google Earth covers 98 percent of entire population :

i. Search engine giant Google has revealed that it's powerful mapping service, Google Earth now covers more than 98 per cent of the world, and has captured 10 million miles of Street View imagery, a distance that could circle the globe more than 400 times.

ii. Google Earth, the software that lets you browse the globe with 3D representation, right from the comfort of your couch, offers 6 million square miles of high definition satellite images, covering more than 98 per cent of the entire population.

సదస్సులు

79వ చట్టసభల అధ్యక్షుల సదస్సు – డెహ్రాడూన్

i. అఖిల భారత చట్టసభల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభాపతులు, ఉప సభాపతులు, శాసనమండలి కార్యదర్శుల 79వ సదస్సు ఈ నెల 17 నుంచి 20 వరకు ఉత్తరాఖండ్ రాజధాని దేహ్రాదూన్‌లో జరగనుంది.

ii. తెలంగాణ నుంచి శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఉపసభాపతి పద్మారావు, కార్యదర్శి వి.నర్సింహాచార్యులు హాజరుకానున్నారు.

iii. నాలుగు రోజుల సదస్సులో రాజ్యాంగంలోని పదో షెడ్యూలు-సభాపతుల పాత్ర, దేశంలోని అన్ని చట్ట సభల్లో ఒకే రకమైన పార్లమెంటరీ నిబంధనల రూపకల్పన, చట్ట సభలు సామాన్య ప్రజలకు చేరువయ్యే మార్గాలు, సమస్యలు-సవాళ్లు, అమర్యాదకర పదాల తొలగింపు తదితర అంశాలపై చర్చించనున్నారు.

ఫలితం లేకుండానే ముగిసిన వాతావరణ సదస్సు @ COP 25 మాడ్రిడ్ 2019 Dec 2-15 :

Delegates were unable to agree on a system to trade carbon credits. •GETTY IMAGES

i. ఐక్యరాజ్య సమితి (ఐరాస) ఆధ్వర్యంలో సుదీర్ఘంగా జరిగిన వాతావరణ చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వకుండానే ముగిశాయి. కార్బన మార్కెట్లపై ప్రపంచ దేశాలు ఒక అంగీకారానికి రాలేకపోయాయి.

ii. 2015 నాటి పారిస్ ఒప్పందంలో పేర్కొన్న లక్ష్యాలకు అనుగుణంగా మరింత పటిష్ఠంగా గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించుకునే అంశంపై చర్చించడానికి ఈ నెల 2 నుంచి స్పెయిన్‌లోని మాడ్రిడ్ లో 'కాప్-25' పేరుతో ఈ సదస్సు జరిగింది.

Persons in news

'స్వర్ణలత మహాపాత్రో' బుద్ధవనంలో స్వర్ణశిల్పి :

i. ఒడిశాకు చెందిన స్వర్ణలత మహాపాత్రో. తథాగతుడి జీవిత చరిత్రను సొంతం తెలిపే శిల్పకళతో రూపొందిన బుద్ధవనం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇందులోని ప్రతి శిల్పం అపురూపమే. వాటి తయారీ వెనుక కృషి చేసిన శిల్పుల్లో ఈమె ఒకరు.

'బుద్ధవనం' ప్రాజెక్టు :

ii. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో 'బుద్ధవనం' ప్రాజెక్టు 274 ఎకరాల్లో ప్రాణం పోసుకుంటోంది. ఇది ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాజెక్టు. జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతలున్న శిల్పి హరిప్రసాద్, ఆయన కుమారుడు హర్షవర్ధన్, స్వర్ణలత మహాపాత్రో ఈ ముగ్గురి కృషి ఫలితమే 'బుద్ధవనం'.

iii. 2012లో ఊపిరి పోసుకున్న ఈ ప్రాజెక్టు పనులు ప్రస్తుతం 90శాతం పూర్తయ్యాయి.

విశాఖపట్నంలో బౌద్ధస్తూపం :

iv. ఈమె విశాఖపట్నంలోని లుంబిని పార్కులో పదిహేను అడుగుల ధ్యానముద్రలో ఉన్న ఏకశిలా బుద్ధుడి స్తూపాన్ని రూపొందించారు. దీనికి ఎనిమిది నెలల సమయం పట్టింది.

‘పిట్టవాలిన చెట్టు’-By వర్దెల్లి వెంకటేశ్వర్లు

[illegible]

i. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ప్రజలు కరవును చూడరని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కొత్తగూడెంలో జరిగిన ‘పిట్టవాలిన చెట్టు’ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ii. పిట్ట వాలిన చెట్టు పుస్తక రచయిత వర్దెల్లి వెంకటేశ్వర్లును మంత్రి అభినందించారు. పల్లెల్లో చెరువులకు జలకళ సంతరించుకుందని.. భూగర్భజలాలు పెరిగి బోర్లు, బావులు పూర్తిగా నిండాయన్నారు.

ముఖ్యమైన రోజులు

Vijay Diwas : 16 December



- 1971 యుద్ధంలో పాకిస్థాన్‌పై భారతదేశం సాధించిన విజయాన్ని జ్ఞాపకార్థం దేశం డిసెంబర్ 16 ను విజయ్ దివాస్‌గా జరుపుకుంటుంది.

- డిసెంబర్ 3న ప్రారంభమైన 1971 నాటి ఇండో-పాకిస్తాన్ యుద్ధం 13 రోజులు కొనసాగి అధికారికంగా డిసెంబర్ 16 తో ముగిసింది, తరువాత పాకిస్తాన్ భారతదేశానికి లొంగిపోయింది.
- 1971 లో ఈ రోజున, పాకిస్తాన్ దళాల చీఫ్ జనరల్ AA ఖాన్ నియాజీతో పాటు 93 వేల మంది సైనికులు భారత సైన్యం మరియు ముక్తి బాహినిలతో కూడిన మిత్రరాజ్యాల దళాలకు బేషరతుగా లొంగిపోయారు. యుద్ధం ముగిసిన తరువాత తూర్పు పాకిస్తాన్ బంగ్లాదేశ్ లోకి విడిపోయింది.

Bangladesh Liberation War (బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం) : 16 December 1971

i. బంగ్లాదేశ్ విమోచన యుద్ధాన్ని పాకిస్తాన్ లో పౌరయుద్ధంగా, అంతర్యుద్ధంగా వ్యవహరిస్తారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యుద్ధం లేదా తేలికగా విమోచన యుద్ధంగా వ్యవహరించే పరిణామం బెంగాలీ జాతీయవాద ఉద్యమం, స్వీయ గుర్తింపు ఉద్యమం, 1971 బంగ్లాదేశ్ జాతినిర్మూలన మారణహోమాలకు ఫలితంగా పాకిస్తాన్ కు వ్యతిరేకంగా ప్రారంభించిన తిరుగుబాటు మరియు సాయుధ సంఘర్షణ.

ii. దీని ఫలితంగా బంగ్లాదేశ్ కు స్వాతంత్ర్యం లభించి ప్రత్యేక దేశంగా ఏర్పాటైంది. 1971 మార్చి 25 రాత్రి తూర్పు పాకిస్తాన్ ప్రజలకు వ్యతిరేకంగా పశ్చిమ పాకిస్తాన్ కు చెందిన పాకిస్తానీ సైనికాధికారుల ముఠా ఆపరేషన్ సెర్చ్ లైట్ ప్రారంభించడంతో యుద్ధం మొదలైంది.

iii. జాతీయవాదులైన బెంగాలీ పౌరులు, విద్యార్థులు, మేధావులు, మతపరమైన మైనార్టీలు, సాయుధులను వెతికి వెతికి చంపడం ఇందులో భాగం. సైనిక ముఠా 1970 పాకిస్తాన్ ఎన్నికల ఫలితాలను రద్దుచేసి, ఎన్నికైన ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్ ను అరెస్ట్ చేశారు.

iv. 1971 డిసెంబర్ 3న పాకిస్తాన్ ఉత్తర భారతదేశంలో ముందస్తు వైమానిక దాడులను ప్రారంభించడంతో భారతదేశం యుద్ధంలో అడుగుపెట్టింది. ఆపైన ప్రారంభమైన భారత్-పాక్ యుద్ధం ప్రారంభమై రెండు పక్షాలూ తలపడ్డాయి. తూర్పున సాధించిన వైమానిక ఆధిపత్యంతో భారత్, బంగ్లాదేశ్ మిత్రపక్షాలు ముందుకు సాగగా డిసెంబర్ 16, 1971న పాకిస్తాన్ ఢాకాలో లొంగిపోయింది.

v. యుద్ధం దక్షిణాసియాలో రాజకీయ భౌగోళిక చిత్రపటాన్ని మార్చివేసి, ప్రపంచంలోకెల్లా ఏడవ జనసమ్మర్ధమైన దేశంగా బంగ్లాదేశ్ ప్రాదుర్భవించింది. సంక్లిష్టమైన ప్రాంతీయ కూటముల కారణంగా, యుద్ధం అమెరికా, సోవియట్ యూనియన్, చైనాల్లో ఉద్రిక్తతలు రేకెత్తిస్తూ ప్రచ్ఛన్నయుద్ధంలో ప్రధాన ఘట్టం అయింది. 1972లో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల్లో చాలావరకూ బంగ్లాదేశ్ గణతంత్రాన్ని గుర్తించాయి.

ప్రధాని నెహ్రు చేత సాలార్ జంగ్ మ్యూజియం ప్రారంభోత్సవం : 1951 డిసెంబరు 16

i. సాలార్ జంగ్ మ్యూజియం భారతదేశంలో మూడవ అతిపెద్ద సంగ్రహాలయంగా ఉంది. వివిధ నాగరికతలు చెందిన సేకరణలు మరియు 1వ శతాబ్దం చెందిన పురాతన వస్తువులకు భారతదేశంలో ప్రసిద్ధి.

ii. 1951 డిసెంబరు 16 న ఈ సంగ్రహాలయం ప్రజలకొరకు తెరవబడింది. హైదరాబాదుకు చెందిన నిజామ్ పరిపాలకుల "సాలార్ జంగ్ కుటుంబం" ప్రపంచం నలుమూలల నుండి ఎన్నో విలువైన వస్తు సామగ్రి, కళాఖండాలు సేకరించింది.

iii. ఇందులో ఇస్లామీయ కళాఖండాలు, ప్రాచీన ఖురాన్ ప్రతులూ, నగలూ, నగిషీలూ, యుద్ధసామగ్రీ, పర్షియా తివాసీలు మొదలగునవి ఉన్నాయి. ఈ సేకరణలన్నీ దాదాపు మీర్ యూసుఫ్ అలీ ఖాన్ సేకరించినవే, ఇతను సాలార్ జంగ్ IIIగా ప్రసిద్ధి. కొన్ని సేకరణలు ఇతడి తండ్రియైన "మీర్ లయిఖ్ అలీ ఖాన్ సాలార్ జంగ్ II" మరియు "నవాబ్ మీర్ తురాబ్ అలీ ఖాన్ సాలార్ జంగ్ I"కు చెందినవి.

iv. సాలార్ జంగ్ మ్యూజియం "దార్-ఉల్-షిఫా" వద్ద గల ఒక కళా సంగ్రహాలయము.హైదరాబాదు నగరంలోని మూసీ నది దక్షిణ ఒడ్డున ఉంది. భారతదేశం లోని 3 జాతీయ మ్యూజియం లలో ఇది ఒకటి. ఇందు "ఏనుగు దంతాల కళాకృతులు", "పాలరాతి శిల్పాలు" గలవు.

v. జపాన్, చైనా, బర్మా, నేపాల్, భారతదేశం, పర్షియా, ఈజిప్ట్, ఐరోపా, ఉత్తర అమెరికా దేశాలకు సంబంధించిన శిల్పాలు, చిత్రలేఖనాలు, బొమ్మలు, వస్త్రాలుచేతివ్రాతలు, సెరామిక్స్, లోహ కళాఖండాలు, తివాచీలు, గడియారాలు ఉన్నాయి.

vi. హైదరాబాద్ యొక్క సాలార్ జంగ్ మ్యూజియం ప్రపంచంలోని విభిన్న యూరోపియన్, ఆసియా మరియు దూర ప్రాచ్య దేశాలలో యొక్క కళాత్మక వస్తువుల భాండాగారం. ఈ సేకరణ ప్రముఖంగా సాలార్ జంగ్ III సేకరించారు.

vii. ఈ మ్యూజియం ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకూ సందర్శకులకొరకు తెరవబడి ఉంటుంది. (శుక్రవారం సెలవు).

క్రీడలు

మొనాకో మహిళల గ్రాండ్ ప్రి చెస్ టోర్నీలో కోనేరు హంపి రజతం :

i. తెలుగు గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి మరోసారి అంతర్జాతీయ స్థాయిలో మెరిసింది. ఫిడే మొనాకో మహిళల గ్రాండ్ ప్రి చెస్ టోర్నీలో ఆమె రజతం గెలిచింది. చివరి రౌండ్లో ఆమె.. రష్యా క్రీడాకారిణి అలెగ్జాండ్ర గోర్యాచ్కినాపై విజయం సాధించింది.

ii. కోస్తనీక్ స్వర్ణం గెలుచుకుంది. హంపి రెండో స్థానంలో నిలిచింది. మరో తెలుగు గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక 5.5 పాయింట్లతో ఆరో స్థానానికి పరిమితమైంది.

Pakistan's Abid Ali first to score Test and ODI hundreds on debut :

i. కెరీర్‌లో తొలి టెస్టు ఆడుతున్న ఓపెనర్ అబిద్ అలీ (109 నాటౌట్; 201 బంతుల్లో 11×4) రావల్పిండిలో శ్రీలంక పై అజేయ సెంచరీ సాధించాడు.

ii. తన తొలి వన్డేలో శతకం సాధించిన అబిద్.. అరంగేట్ర టెస్టులోనూ సెంచరీ చేసి ఈ ఘనత సాధించిన తొలి బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

>>>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<<<

✍ కరెంట్ అఫైర్స్ 17 డిసెంబర్ 2019 Tuesday ✍

- Daily Current affairs prepared from Eenadu, The Hindu newspaper and from online current affair websites, Wikipedia etc..

జాతీయ వార్తలు

పౌరాగ్రహం. దేశవ్యాప్తంగా విస్తరించిన ఆందోళనలు. రోడ్లపైకి వచ్చిన వర్సిటీల విద్యార్థులు :



i. పౌరసత్వ సవరణ చట్టాన్ని, దానిపై ఉద్యమిస్తున్న దిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా (జేఎంఐ) విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జిని నిరసిస్తూ చేపట్టిన కార్యక్రమాలతో దేశమంతా హోరెత్తిపోయింది.

ii. కేంద్రం తెచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ కోల్‌కతా వీధుల్లో భారీ కవాతు నిర్వహించారు. తాను బతికి ఉండగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ చట్టాన్ని అంగీకరించబోనని స్పష్టం చేశారు.

iii. లఖ్‌నవూ, ముంబయి, వారణాసి, గువాహటి, కోల్‌కతా, అలీగఢ్‌లలోని పలు విశ్వవిద్యాలయాల విద్యార్థులు వీధులకెక్కారు. సాధారణంగా ఆందోళనలకు దూరంగా ఉండే కాన్పూర్, మద్రాస్, బొంబాయి ఐ.ఐ.టి.ల విద్యార్థులు కూడా ఈసారి పాలుపంచుకున్నారు. ముంబయిలోని ‘టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్’ (టీఐఎస్ఎస్) విద్యార్థులు సయితం గళమెత్తారు.

iv. వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టంపై దేశవ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల్లో ఆందోళనలు మిన్నంటాయి. అప్రజాస్వామికమైన ర్యాలీలు తగవంటూ బెంగాల్ గవర్నర్ జగదీప్ ధంకడ్ హితవు పలికారు.

CABకు అనుకూలంగా పార్టీలు:

v. ఏఐడీఎంకే(తమిళనాడు), వైకాపా, తెదేపా(ఆంధ్రప్రదేశ్), బిజు జనతాదళ్(ఒడిశా), జేడీయూ(బిహార్), మిజో నేషనల్ ఫ్రంట్(మిజోరం)

CABకు వ్యతిరేకంగా పార్టీలు :

vi. డీఎంకే(తమిళనాడు), తెరాస(తెలంగాణ), జేడీఎస్(కర్ణాటక), ఝార్ఖండ్ ముక్తి మోర్చా(ఝార్ఖండ్), తృణమూల్ కాంగ్రెస్ (పశ్చిమ బెంగాల్), ఏఐడీయూఎఫ్(అసోం), మిజో నేషనల్ ఫ్రంట్(మిజోరం).

CABకు భాజపా మిత్రపక్షం వ్యతిరేకపు పార్టీలు :

vii. అసోం గణ పరిషద్(అసోం), ఎన్‌పీపీ(మేఘాలయ), సిక్కిం క్రాంతికారీ మోర్చా(సిక్కిం), ఐపీఎఫ్‌టీ(త్రిపుర).

viii. అసోం గణ పరిషద్(అసోం) ఎన్డీయేలో భాగస్వామి. పౌరసత్వ సవరణ బిల్లు(క్యాబ్) లోక్‌సభలో ఆమోదం పొందడంతో ఈ ఏడాది జనవరిలో ఎన్డీయే నుంచి బయటికొచ్చింది. 16వ లోక్‌సభ రద్దయ్యాక ఆ బిల్లు మురిగిపోవడంతో తిరిగి భాజపాతో చేతులు కలిపింది. ఇటీవల పార్లమెంటులో క్యాబ్‌కు మద్దతిచ్చింది. రాష్ట్రంలో నిరసనలు తీవ్రమవడంతో రూటు మార్చుకుంది.

ix. పౌరసత్వ సవరణ చట్టం ఏ ఒక్కరి భారత జాతీయతను లాక్కోదు. అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో మత పీడనకు గురై భారత్‌కు శరణార్థులుగా వచ్చిన హిందువులు, బౌద్ధులు, సిక్కులు, జైన్లు, పార్సీలు, క్రైస్తవులకు భారత జాతీయతను ప్రసాదిస్తుందని అమిత్ షా పేర్కొన్నారు.

లోక్‌సభ సభ్యుల సంఖ్య పెంచాలి : మాజీ రాష్ట్రపతి ప్రణబ్ సూచనలు

i. లోక్‌సభ సభ్యుల సంఖ్యను ప్రస్తుతమున్న 543 నుంచి వెయ్యికి పెంచాల్సిన అవసరం ఉందని మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా రాజ్యసభలోనూ బలం పెరగాలన్నారు.

ii. రాష్ట్రాల అసెంబ్లీల సభ్యుల సంఖ్యనూ పెంచాలని సూచించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధుల సంఖ్య.. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా లేదని అభిప్రాయపడ్డారు.

iii. 1977లో చివరిసారిగా లోక్‌సభ సభ్యుల సంఖ్యను సవరించారని ప్రణబ్ చెప్పారు. 1971 నాటి జనాభా లెక్కల ఆధారంగా ఆ కసరత్తు చేశారని, అప్పట్లో జనాభా 55 కోట్లు మాత్రమేనని తెలిపారు. ఆ తర్వాత ఈ జనాభా రెట్టింపు కన్నా ఎక్కువగా పెరిగిందన్నారు.

iv. ప్రస్తుతం 16-18 లక్షల మందికి ఒక లోక్‌సభ సభ్యుడు ఉంటున్నారని పేర్కొన్నారు. అంతమందికి ఆయన ఎలా చేరువ కాగలరని ప్రశ్నించారు. బ్రిటిష్ పార్లమెంటులో 650 మంది సభ్యులు ఉన్నారని, కెనడాలో 443 ఎంపీలు ఉన్నారని గుర్తుచేశారు.

v. లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనపై ప్రణబ్ అనుమానాలు వ్యక్తంచేశారు. రాజ్యాంగ సవరణల ద్వారా ఒక్కసారి ఆ ఎన్నికలను నిర్వహించే వీలుండొచ్చని అయితే భవిష్యత్‌లో ప్రభుత్వాలు అవిశ్వాస తీర్మానాలతో పడిపోవన్న పూచీకత్తు ఏదీ లేదన్నారు.

FASTags becomes mandatory for all vehicles from 15th December 2019 :

i. టోల్ సేకరణ కోసం ఫాస్ట్ ట్యాగ్‌లు లేదా ప్రీపెయిడ్ రీఛార్జిబుల్ ట్యాగ్‌లు 15 డిసెంబర్ 2019 నుండి అన్ని వాహనాలకు తప్పనిసరి అయ్యాయి. ఫాస్ట్‌యాగ్‌లు లేదా ప్రీపెయిడ్ రీఛార్జిబుల్ ట్యాగ్‌లు టోల్‌ను స్వయంచాలకంగా చెల్లించడానికి అనుమతిస్తుంది.

ii. ప్రభుత్వం నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్‌ను ప్రారంభించింది, ఇది ఇంధనం మరియు సమయాన్ని ఆదా చేయడానికి, కాలుష్యాన్ని అరికట్టడానికి మరియు ట్రాఫిక్ యొక్క అతుకులు కదలికను నిర్ధారించడానికి ఫాస్ట్ ట్యాగ్ ద్వారా వినియోగదారు రుసుము వసూలు చేయడానికి అందిస్తుంది.

iii. ఫాస్ట్ ట్యాగ్ సహాయంతో, డ్రైవర్లు పన్ను చెల్లించడానికి టోల్ ప్లాజాల వద్ద తమ వాహనాలను ఆపాల్సిన అవసరం లేదు. కదిలే వాహనం నుండి ప్రత్యక్ష టోల్ చెల్లింపులను ప్రారంభించడానికి ఫాస్ట్ ట్యాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది.

తెలంగాణ వార్తలు

రాష్ట్రంలో ఓటర్లు 2.98 కోట్లు :



i. రాష్ట్రంలో ఓటర్ల ముసాయిదా జాబితా వెల్లడైంది. దీని ప్రకారం ఓటర్ల సంఖ్య 2,98,64,689గా లెక్కతేలింది. ఈ జాబితా ఆధారంగా 2020 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన

యువతీయువకులు, ఇతర ప్రజలు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక సవరణ షెడ్యూలును తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి రజత్‌కుమార్ ప్రకటించారు.

ఇతర రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాల వార్తలు

ఉన్నావ్ కేసులో ఎమ్మెల్యే సెంగార్ దోషి. దిల్లీ జిల్లా కోర్టు తీర్పు :

i. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఉన్నావ్ అత్యాచారం కేసులో ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెంగార్ (53) దోషి అని దిల్లీ జిల్లా జడ్జి తీర్పు ఇచ్చారు.

ii. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బంగర్‌మవూ నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన సెంగార్ భాజపా తరఫున ఎన్నికకాగా, గత ఆగస్టులో ఆయన పార్టీ నుంచి బహిష్కృతులయ్యారు. ఆయన ఆ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు విజయం సాధించారు.

iii. ఉద్యోగం కావాలంటూ వెళ్లిన 17 ఏళ్ల మైనర్ బాలికపై 2017 జూన్ 4 భాజపా ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెంగార్ అత్యాచారం చేసినట్టు ఆరోపణ వచ్చింది. 2018 ఏప్రిల్ 3న బాధితురాలి తండ్రిపై కొందరు వ్యక్తులుదాడి చేయడంతో పాటు, అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్నాడన్న ఆరోపణలపై తప్పుడు కేసులో ఇరికించారు.

iv. సెంగార్‌పై కేసులు నమోదు చేయకపోవడంతో ఏప్రిల్ 8న ఆమె, కుటుంబ సభ్యులతో లఖ్‌నవూ వెళ్లి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నివాసం ముందు ఆత్మహత్యకు ప్రయత్నించింది. మరుసటి రోజునే పోలీసు కస్టడీలో ఉన్న బాధితురాలి తండ్రి మరణించాడు.

v. చివరకు ఏప్రిల్ 13న సెంగార్‌ను అరెస్టు చేశారు. జులై 28న విచారణ నిమిత్తం బాధితురాలు కారులో కోర్టుకు వెళ్తుండగా, నంబరులేని లారీ దాన్ని ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న బాధితురాలికి బంధువులైన ఇద్దరు మహిళలు మృతి చెందగా, న్యాయవాది తీవ్రంగా గాయపడ్డారు.

vi. తనకు బెదిరింపులు వస్తున్నాయని అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయికి బాధితురాలు లేఖ రాశారు. దాంతో కేసులను లఖ్‌నవూ నుంచి దిల్లీ కోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

అంతర్జాతీయ వార్తలు

Nuad Thai massage included in UNESCO heritage list :



i. థాయిలాండ్ యొక్క ప్రసిద్ధ 2000 సంవత్సరాల మసాజ్, నువాడ్ థాయ్ యునెస్కో (ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ మరియు సాంస్కృతిక సంస్థ) ప్రతిష్టాత్మక వారసత్వ జాబితాలో చేర్చబడింది.

ii. నువాడ్ థాయ్ అనేది మసాజ్ యొక్క తీవ్రమైన రూపం, దీనిలో బొటనవేలు, మోచేయి, మోకాలు మరియు పాదాల సహాయంతో శరీరాన్ని బాగా లాగి తిప్పవచ్చు.

iii. థాయ్ మసాజ్ భారతదేశంలో ఉద్భవించి 2500 సంవత్సరాల క్రితం థాయ్‌లాండ్‌కు తరతరాలుగా దాని రహస్యాలను తీసుకువెళ్ళిన వైద్యులు మరియు సన్యాసులు తీసుకొచ్చారు.

iv. యునెస్కో ఏర్పాటు : 4 నవంబర్ 1946; ప్రధాన కార్యాలయం : పారిస్, ఫ్రాన్స్; యునెస్కో డైరెక్టర్ జనరల్ : ఆడ్రీ అజౌలే.

సైన్స్ అండ్ టెక్నాలజీ

NASA will launch rover "Mars 2020" in 2020 :

i. నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) 2020 లో రోవర్ 'మార్స్ 2020' ను విడుదల చేస్తుంది. కాలిఫోర్నియాలోని పసాదేనాలోని నాసా యొక్క జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీ ఈ రోవర్‌ను నిర్మించి, నిర్వహించింది. "మార్స్ 2020" పురాతన డెల్టా యొక్క ప్రదేశమైన 'జెజెరో క్రేటర్' నీటి ఆకారంలో ఉన్న ప్రకృతి దృశ్యాన్ని అన్వేషిస్తుంది.

ii. నాసా ప్రధాన కార్యాలయం : వాషింగ్టన్ డి.సి. స్థాపించబడింది : జూలై 29,1958.

Defence News

కొత్త సైన్యాధిపతిగా మనోజ్ ముకుంద్ :

i. భారత తదుపరి సైన్యాధ్యక్షుడిగా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణే ఎంపికైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన సైనిక ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.

ii. సీనియార్టీ ప్రాతిపదికన ఈ ఎంపిక జరిగినట్లు వివరించాయి. ప్రస్తుత సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ ఈనెల 31న పదవీ విరమణ పొందనున్నారు. ఆ తర్వాత ఆయన దేశ తొలి త్రివిధ దళాధిపతిగా నియమితులయ్యే అవకాశం ఉంది.

iii. ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ మిలటరీ అకాడమీల్లో శిక్షణ అనంతరం నరవాణే 1980 జూన్‌లో సైన్యంలో చేరారు. 37 ఏళ్ల సైనిక ప్రస్థానంలో ఆయన అనేక పదవుల్లో పనిచేశారు.

iv. జమ్మూ-కశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరు జరిపిన రాష్ట్రీయ రైఫిల్స్ బెటాలియన్‌కు నాయకత్వం వహించారు. ఈశాన్య రాష్ట్రాల్లో వేర్పాటువాద అణచివేత విధుల్లో పాలుపంచుకున్నారు. శ్రీలంకకు వెళ్లిన భారత శాంతిసేనలోనూ సభ్యుడిగా ఉన్నారు.

v. మయన్మార్‌లోని భారత రాయబార కార్యాలయంలో మూడేళ్ల పాటు 'డిఫెన్స్ అటాచీ' పదవిలో కొనసాగారు. సైనిక ఉపాధ్యక్ష పదవికి ముందు ఆయన సైన్యంలోని తూర్పు విభాగానికి నాయకత్వం వహించారు. చైనాతో ఉన్న 4వేల కిలోమీటర్ల సరిహద్దు ఈ విభాగం పరిధిలోకి వస్తుంది.

Exercise Surya Kiran-XIV held in Nepal :

i. నేపాల్‌లోని రూపేందేహి జిల్లా సాలిజండిలో "సూర్య కిరణ్- XIV" సంయుక్త సైనిక శిక్షణా వ్యాయామం జరిగింది. భారతదేశం మరియు నేపాల్ సైన్యాల మధ్య ఈ వ్యాయామం జరిగింది.

ii. ఉమ్మడి శిక్షణ వ్యాయామం అడవి మరియు పర్వత భూభాగాల్లోని ప్రతివాద తిరుగుబాటు కార్యకలాపాలపై ఆధారపడింది మరియు ప్రకృతి మరియు మానవుడు చేసిన విపత్తుల యొక్క ప్రతిస్పందన విధానాలను కూడా అభ్యసించింది.

సదస్సులు

భారత్-అమెరికా రక్షణ సంబంధాల సదస్సు – 2019 Dec 18,19 @ హైదరాబాద్

i. రక్షణ వ్యవహారాల హబ్‌గా రూపుదిద్దుకుంటున్న హైదరాబాద్‌లో దేశంలోనే తొలిసారిగా భారత్-అమెరికా రక్షణ సంబంధాల సదస్సు జరగనుంది.

ii. భారత్-పసిఫిక్ కోణంలో రక్షణ రంగ సంబంధాలు స్పష్టంగా, నిక్కచ్చిగా ఉండాలన్నది ఇరు దేశాల ఉద్దేశం. ఇరుదేశాల భాగస్వాములు తమ రక్షణ వనరులను, సహాయ సహకారాలను ఇచ్చిపుచ్చుకునేలా సహకరించడం సదస్సు ప్రధాన లక్ష్యం. సైనిక పాటవాలతోపాటు, శాస్త్రవేత్తల పరిశోధనల్లోని పురోగతిని ఇచ్చిపుచ్చుకోవడమూ జరుగుతుంది.

iii. భారత్‌లో అమెరికా రక్షణ వ్యవహారాల చీఫ్ - డేనియల్ ఫిలియన్

5th EAC meeting of 15th Finance Commission held in New Delhi :

i. 15వ ఆర్థిక కమిషన్ యొక్క ఆర్థిక సలహా మండలి (EAC) యొక్క 5వ సమావేశం న్యూఢిల్లీలో జరిగింది. సమావేశంలో, నిజమైన వృద్ధి, ద్రవ్యోల్బణం, కొనసాగుతున్న నిర్మాణాత్మక సంస్కరణలు, జిఎస్‌టితో సహా పన్ను ఆదాయం, ద్రవ్య బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ చట్టం మరియు ఆర్థిక పారదర్శకతకు సంబంధించిన స్థూల అంచనాలు చర్చించబడ్డాయి.

ii. అంతేకాకుండా, 2020-21 నివేదికను సమర్పించడం మరియు 2021-26 కాలానికి నివేదికను రూపొందించడానికి సంబంధించిన కమిషన్ యొక్క తదుపరి చర్యల గురించి సలహా మండలికి తెలియజేయబడింది.

iii. 15వ ఆర్థిక కమిషన్ ఛైర్మన్ : ఎన్‌కె సింగ్

Appointments

R N Ravi to hold additional charge as governor of Meghalaya :

i. నాగాలాండ్ గవర్నర్ ఆర్ ఎన్ రవికి మేఘాలయ అదనపు బాధ్యతలు అప్పగించారు. మేఘాలయ గవర్నర్ తథాగత రాయ్ సెలవుల నేపథ్యంలో భారత రాష్ట్రపతి ఈ నిర్ణయం తీసుకున్నారు.

Former PM Abdelmadjid Tebboune elected as the President of Algeria :

i. అల్జీరియా మాజీ ప్రధాని అబ్దుల్‌మద్జిద్ టెబ్బౌన్ అల్జీరియా అధ్యక్షుడిగా అబ్దుల్‌కదర్ బెన్సాలా తరువాత ఎన్నికయ్యారు.

ii. అధ్యక్షుడు అబ్దేలాజిజ్ బౌటెఫ్లికా పాలనలో మే 2017 నుండి ఆగస్టు 2017 వరకు ఆయన ప్రధానిగా పనిచేశారు.

Reports/Ranks/Records

అతిపెద్ద దేశీయ కంపెనీగా రిలయన్స్ అవతరణ. రెండో స్థానానికి IOC @ఫార్చ్యూన్ ఇండియా 500 జాబితా

ర్యాంకు 2019	ర్యాంకు 2018	కంపెనీ	ఆదాయం (రూ.కోట్లలో)
1	2	రిలయన్స్ ఇండస్ట్రీస్	5,80,553.00
2	1	ఐఓసీ	5,35,793.18
3	3	ఓఎన్‌జీసీ	4,36,057.04
4	4	ఎస్‌బీఐ	3,30,687.36
5	5	టాటా మోటార్స్	3,03,227.41
6	6	బీపీసీఎల్	3,02,806.71
7	8	రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్	1,75,830.66
8	9	టాటా స్టీల్	1,59,835.46
9	10	కోల్ ఇండియా	1,52,271.30
10	11	టీసీఎస్	1,50,774.00

i. గత ఆర్థిక సంవత్సరం (2018-19)లో రూ.5.81 లక్షల కోట్ల ఆదాయంతో భారత్‌లో ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) అతిపెద్ద కంపెనీగా అవతరించింది.

ii. ఫార్చ్యూన్ ఇండియా 500 జాబితా ప్రకారం.. పదేళ్ల పాటు అగ్రస్థానంలో ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ)ను వెనక్కి నెట్టింది. ఈ ఘనత సాధించిన తొలి ప్రైవేట్ రంగ సంస్థగా నిలిచింది.

iii. ప్రభుత్వ రంగానికి చెందిన ONGC, SBI, BPCLలు గతేడాదితో పోలిస్తే ఎటువంటి మార్పు లేకుండా వరుసగా 3, 4, 6వ స్థానాల్లో నిలిచాయి.

అవార్డులు

Amitabha Bagchi wins 2019 DSC Prize for South Asian Literature :

i. The 8th edition of the IME Nepal Literature Festival, held from December 13-16 at , concluded with the announcement of the winner of DSC Prize for South Asian Literature 2019.

ii. The $25,000 award went to Amitabha Bagchi for his 2018 novel, Half the Night is Gone. It was presented by Pradeep Gawali, Minister of Foreign Affairs, Nepal, in the presence of Surina Narula, founder of the DSC Prize.

iii. The DSC Prize, instituted in 2010, awards fiction from the South Asian region, which includes Afghanistan, Bangladesh, Bhutan, India, the Maldives, Myanmar, Nepal, Pakistan and Sri Lanka, as well as from the diaspora.

Stokes is BBC Sports Personality of the Year :

i. ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ బిబిసి స్పోర్ట్స్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ గా ఎంపికయ్యాడు. స్టోక్స్ 2005 లో ఆండ్రూ ఫ్లింటాఫ్ తరువాత బహుమతి గెలుచుకున్న మొదటి క్రికెటర్.

ii. ప్రజా ఓటులో, ఫార్ములా వన్ డ్రైవర్ లూయిస్ హామిల్టన్ రెండవ స్థానంలో, స్ప్రింటర్ దినా అషర్-స్మిత్ మూడవ స్థానంలో ఉన్నారు.

iii. ఆరుసార్లు ఫార్ములావన్ ప్రపంచ చాంపియన్ లూయిస్ హామిల్టన్ రెండో స్థానంలో నిలిచాడు. ఈ అవార్డు అందుకున్న ఐదో క్రికెటర్‌గా 28 ఏండ్ల స్టోక్స్ నిలిచాడు. గతంలో జిమ్ లేకర్ (1956), డేవిడ్ స్టీలే (1975), ఇయాన్ బోథమ్ (1981), ఫ్లింటాఫ్ (2005)కు ఈ అవార్డు దక్కింది.

Art and Culture

Madhya Pradesh CM to inaugurate International Film Festival in Khajuraho :

i. The Chief Minister of Madhya Pradesh Kamal Nath will inaugurate the International Film Festival in Shilpkala village of Khajuraho.

ii. The International Khajuraho Film Festival is being organized by the Prayas Sanstha in collaboration with the State Government.

iii. Events like interaction with film stars, film making workshop, mobile film making workshop, plays, programmes for promoting local art and culture, herbal forest fair, animal fair etc. are also organized during the Film Festival.

ముఖ్యమైన రోజులు

Mohammad Hidayatullah Birth Anniversary : 17 December 1905



i. Mohammad Hidayatullah (17 December 1905 – 18 September 1992) was the 11th Chief Justice of India serving from 25 February 1968 to 16 December 1970 and the sixth Vice President of India serving from 31 August 1979 to 30 August 1984.

ii. He had also served as the Acting President of India from 20 July 1969 to 24 August 1969 and from 6 October 1982 to 31 October 1982.

iii. During his term as the Chief Justice of India, the then-President of India, Zakir Husain died suddenly, in harness, on 3 May 1969. Then Vice President of India Mr. V. V. Giri became the acting President.

iv. Later, Giri resigned from both offices as acting President and Vice-President to become a candidate in the 1969 Presidential Election. Hidayatullah then served as the President of India for a short period from 20 July to 24 August.

v. He became the only person to have served in all three offices of Chief Justice of India, President of India, and the Vice President of India.

vi. During his long tenure in the Supreme Court he was a party to a number of landmark judgments including the judgment in Golaknath v. State of Punjab which took the view that the Parliament had no power to cut down the Fundamental Rights by constitutional amendment.

vii. His judgment in the case of Ranjit D. Udeshi dealing with the law of obscenity, displayed a flair for literature and is particularly of note.

viii. In his honor, the Hidayatullah National Law University was established in 2003, in his home town of Raipur, in the state of Chhattisgarh.

భోగరాజు పట్టాభి సీతారామయ్య వర్ధంతి : డిసెంబర్ 17, 1959

i. భోగరాజు పట్టాభి సీతారామయ్య (నవంబర్ 24, 1880 - డిసెంబర్ 17, 1959) (Bhogaraju Pattabhi Sitaramayya) స్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకుడు.

ii. సీతారామయ్య నవంబర్ 24 1880 న మద్రాసు ప్రెసిడెంసి రాష్ట్రములోని కృష్ణా జిల్లా (పశ్చిమ గోదావరి జిల్లా, గుండుగొలను) గ్రామములో జన్మించాడు . భారత జాతీయోద్యమ సమయంలో గాంధీజీ చే ప్రభావితుడై ఉద్యమంలో చేరి అతడికి సన్నిహితుడై కాంగ్రెస్‌లో ప్రముఖ స్థానం ఆక్రమించాడు.

iii. 1939లో గాంధీజీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీపడి నేతాజీ చేతిలో ఓడిపోయిననూ 1948లో పురుషోత్తమ దాస్ టాండన్ పై విజయం సాధించాడు. ఆ తర్వాత పార్లమెంటు సభ్యుడిగా, మధ్యప్రదేశ్ గవర్నర్ గా పనిచేశాడు.

iv. రాష్ట్రం బయట పనిచేసిననూ తెలుగు భాషపై మమకారం కోల్పోలేదు. తను స్థాపించిన ఆర్థిక సంస్థలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని సూచించాడు.

v. పట్టాభి సీతారామయ్య ఎన్నో ఆర్థిక సంస్థలను స్థాపించాడు. ఆంధ్రా బ్యాంకు (1923లో స్థాపన), ఆంధ్రా ఇన్స్యూరెన్స్ కంపెనీ, భారత లక్ష్మీ బ్యాంకు, కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంకు మొదలగునవి స్థాపించాడు. ఆంధ్రాబ్యాంకు ద్వారా వ్యవసాయదారులకు ఋణాలిచ్చి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడినాడు. చిన్న మొత్తంలో డిపాజిట్లు సేకరించి పొదుపును ప్రోత్సహించాడు.

vi. స్వాతంత్ర్యం తరువాత 1948లో కాంగ్రెసు అధ్యక్ష పదవి పోటీలో నెగ్గి పీఠాన్ని అధిష్టించాడు. ఆ తరువాత 1952లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంటులో ప్రవేశించాడు. 1952 నుండి 1957 వరకు మధ్య ప్రదేశ్ గవర్నరుగా పనిచేశాడు.

vii. తెలుగు ప్రజలకు ఎంతగానో తోడ్పాటు అందించిన పట్టాభి 1959, డిసెంబర్ 17న స్వర్గస్థుడయ్యాడు.

క్రీడలు

ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లి నంబర్‌వన్ :

i. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ విరాట్ కోహ్లి అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. తాజాగా ప్రకటించిన బ్యాట్స్‌మెన్ జాబితాలో విరాట్ (928 పాయింట్లు) నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు.

ii. పుజారా (791), రహానె (759) నాలుగు, ఆరు ర్యాంకుల్లో నిలిచారు.

iii. ఆల్‌రౌండర్లలో రవీంద్ర జడేజా రెండో స్థానాన్ని నిలబెట్టుకోగా, ఐసీసీ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్ (360) తిరుగులేని స్థానంలో నిలిచింది. ఆస్ట్రేలియా (216), శ్రీలంక (80) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

iv. ఈ ఏడాది ఆగస్టులో యాషెస్ సిరీస్ సందర్భంగా స్టీవ్ స్మిత్ స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అరంగేట్రం చేసిన నాటి నుంచి పరుగుల వరద పారిస్తున్న ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ లబుషేన్.. అప్పుడే ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అయిదో స్థానానికి చేరుకున్నాడు.

టోక్యో ఒలింపిక్స్ @2020 జులై 24 నుంచి ఆగస్టు 9 :

i. వచ్చే ఏడాది జులై 24 నుంచి ఆగస్టు 9 వరకు జరిగే ఒలింపిక్స్ కోసం టోక్యో తన ప్రధాన స్టేడియాన్ని సిద్ధం చేసేసింది. దాదాపు 68 వేల మంది కూర్చొని ఆటలను వీక్షించే వీలున్న ఈ క్రీడా వేదికను ప్రముఖ జపాన్ రూపశిల్పి కెంగో కుమా డిజైన్ చేశాడు.

ii. ఒలింపిక్స్‌తో పాటు పారాలింపిక్స్ కూడా ఇక్కడే జరగనున్నాయి. దీని నిర్మాణం 2016 డిసెంబర్‌లో ఆరంభం కాగా.. మొదట బ్రిటన్ రూపశిల్పి జహా హాజీద్ డిజైనింగ్ ఆరంభించాడు.

A record-smashing year for Momota. Wins 11 titles, including the World Championships, Asia Championships and All England Open :

Undisputed No. 1: Kento Momota, who was banned from the game for gambling in 2016, has enjoyed one of the most successful years in the sport's history.

i. No men's badminton player, not even Malaysia's Lee Chong Wei or Chinese great Lin Dan, has won as many tournaments in a season.

ii. Kento Momota was banned from badminton for gambling in 2016. Fast forward to 2019 and the Japanese has enjoyed one of the most successful years in the sport's history.

iii. The 25-year-old capped his remarkable campaign by fighting back from a game down to defeat Indonesia’s Anthony Ginting in the decider at the BWF World Tour Finals in Guangzhou on December 16th.

>>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<<

✍ కరెంట్ అఫైర్స్ 18 డిసెంబర్ 2019 Wednesday ✍

- Daily Current affairs prepared from Eenadu, The Hindu newspaper and from online current affair websites, Wikipedia etc..

జాతీయ వార్తలు

దేశమంతటా బ్రాడ్‌బ్యాండ్. 2022 కల్లా అన్ని గ్రామాలకు అందుబాటులోకి. జాతీయ స్థాయి మిషన్‌ను ప్రారంభించిన కేంద్రం :

i. దేశవ్యాప్తంగా ప్రతి గ్రామానికి 2022 కల్లా నాణ్యమైన బ్రాడ్ బ్యాండ్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇందుకోసం కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ దిల్లీలో 'జాతీయ బ్రాడ్ బ్యాండ్ మిషన్'ను ప్రారంభించారు.

ii. మనదేశంలో డిజిటల్ వ్యవస్థను మరింత వృద్ధి చేసేందుకు వీలుగా సమాచార వ్యవస్థ మౌలిక వసతులను త్వరితగతిన అభివృద్ధి చేయడం దీని లక్ష్యాల్లో ఒకటి. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా చూడాలన్న ప్రధాని నరేంద్ర మోదీ కల సాకారమయ్యేందుకు ఈ మిషన్ సాధనంగా ఉపయోగపడుతుందని రవిశంకర్ అభిప్రాయపడ్డారు.

iii. దేశవ్యాప్తంగా 30 లక్షల కిలోమీటర్ల పొడవున ఆప్టికల్ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు, ప్రస్తుతం ప్రతి వెయ్యిమంది జనాభాకు 0.42గా ఉన్న టవర్ల సాంద్రతను 2024 కల్లా ఒకటికి పెంచడం లక్ష్యాలు.

ఆంధ్రప్రదేశ్ వార్తలు

జగన్ నోట 3 రాజధానుల మాట. దక్షిణాఫ్రికాలో మాదిరి మూడు ప్రాంతాల్లో ఏర్పాటు :

i. ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానులు ఏర్పడవచ్చంటూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యంగా ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమల్లో మూడు రాజధానులు రావచ్చన్న సీఎం ప్రకటన రాష్ట్రంలో ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది.

ii. ముఖ్యమంత్రి పేర్కొన్న ఆ మూడూ... కార్యనిర్వాహక (ఎగ్జిక్యూటివ్), శాసన (లెజిస్లేటివ్), న్యాయ (జ్యుడిషియరీ) రాజధానులు. కార్యనిర్వాహక రాజధాని విశాఖపట్నంలో ప్రభుత్వ పాలనా కార్యాలయాలు, అమరావతిలో చట్ట సభలు, కర్నూలులో హైకోర్టు రావచ్చని సీఎం చెప్పారు.

ఇతర రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాల వార్తలు

Haryana Police became the first to introduce ‘Trakea’ software in FSL :

i. ఫోరెన్సిక్ నివేదికలలో సేకరించిన నమూనాల ఫూల్‌ప్రూఫ్ భద్రతను ప్రారంభించడానికి హర్యానా పోలీసులు ప్రత్యేకమైన బార్‌కోడింగ్ సాఫ్ట్‌వేర్ “ట్రాకియా” ను ప్రవేశపెట్టారు.

ii. ఈ ప్రత్యేకమైన బార్‌కోడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిన దేశంలో మొట్టమొదటి రాష్ట్రంగా హర్యానా నిలిచింది. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖత్తర్, హర్యానాలోని మధుబన్ వద్ద ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) యొక్క ట్రాకేయా బార్‌కోడింగ్ వ్యవస్థను ప్రారంభించారు.

అంతర్జాతీయ వార్తలు

ముషారఫ్‌కు మరణశిక్ష. దేశ ద్రోహం కేసులో ప్రత్యేక కోర్టు తీర్పు :

i. పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌కు ప్రత్యేక కోర్టు మరణశిక్ష విధించింది. రాజ్యాంగాన్ని సస్పెండ్ చేయడం, నిబంధనలకు విరుద్ధంగా ఎమర్జెన్సీ విధించడం ద్వారా దేశ ద్రోహానికి పాల్పడ్డారంటూ ఆయనకు ఈ శిక్షను ఖరారు చేసింది.

ii. ఒక మాజీ సైనిక పాలకుడికి మరణశిక్ష విధించడం ఈ దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. ధర్మాసనంలో పెషావర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సేథ్, జస్టిస్ నజర్ అక్బర్ (సింధ్ హైకోర్టు), జస్టిస్ షాహిద్ కరీమ్ (లాహోర్ హైకోర్టు) సభ్యులుగా ఉన్నారు.

iii. 2014లోనే ఆయనపై దోష నిర్ధారణ జరిగింది. అయితే 2016లో ఆయన దుబాయ్ వెళ్లడంతో కేసు విచారణ నెమ్మదించింది.

iv. నాటి ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్‌ను పదవీచ్యుతుడిని చేయడం ద్వారా 1999లో ముషారఫ్ అధికారాన్ని దక్కించుకున్నారు. 2001 నుంచి 2008 వరకూ పాక్ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు.

చైనా రెండో విమానవాహక నౌక సేవలు 'షాన్డాంగ్' ప్రారంభం :

i. దేశీయ పరిజ్ఞానంతో చైనా రూపొందించిన రెండో విమాన వాహకనౌక 'షాన్డాంగ్' సేవలు ప్రారంభమయ్యాయి.

ii. దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ దీనిని లాంఛనంగా నౌకాదళానికి అప్పగించినట్టు ప్రభుత్వ మీడియా తెలిపింది. తైవాన్‌తో ఉద్రిక్తతల నడుమ... దక్షిణ చైనా సముద్రతీరంలో షాన్డాంగ్‌ను మోహరించడం విశేషం.

Turkey historic mosque moved before dam waters rise :

i. టర్కీలో, ఇలిసు ఆనకట్ట ప్రాజెక్టులో భాగంగా 610 సంవత్సరాల పురాతన ఎర్-రిజ్క్ మసీదు మునిగిపోయే ముందు హసన్‌కీఫ్ పట్టణం నుండి తొలగించబడింది.

ii. ఇలిసు ఆనకట్ట 1,200 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది, ఇది ఇంధన ఉత్పత్తి పరంగా టర్కీ యొక్క నాల్గవ అతిపెద్ద ఆనకట్టగా మారుతుంది.

Unesco removes 'racist' Belgian carnival from heritage list :

i. యునెస్కో (ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ మరియు సాంస్కృతిక సంస్థ), బెల్జియం యొక్క 'కార్నివాల్ ఆఫ్ ఆల్స్ట్' ను దాని అసంపూర్తి సాంస్కృతిక వారసత్వ మానవ జాబితా నుండి తొలగించింది. 2019 కార్నివాల్‌లో పరేడ్ ఫ్లోట్ ఉంది.

ii. ఇందులో జాత్యహంకార మరియు సెమిటిక్ వ్యతిరేక ప్రాతినిధ్యాలు ఉన్నాయి, ఇది ఆర్థడాక్స్ యూదులను అపహాస్యం చేసింది. కార్నివాల్ 2010 లో కనిపించని సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చబడింది.

సైన్స్ అండ్ టెక్నాలజీ

Land-attack version of BrahMos missile successfully test-fired from Odisha's Chandipur :

i. India successfully conducted a developmental trial of the land-attack version of BrahMos supersonic cruise missile from Chandipur Integrated Test Range, off Odisha coast.

ii. The 9-meter long missile can travel at thrice the speed of sound and carry a conventional warhead weighing up to 300 kg. The BrahMos missile is a medium-range ramjet supersonic cruise missile capable of being launched from submarines, ships, fighter jets or land.

iii. DRDO Chairman : G Satheesh Reddy, Established in : 1958, Headquarters : New Delhi.

ఒప్పందాలు

ICAR & NABARD signed MoU to promote agriculture & farming systems research :

i. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మరియు నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) స్థిరమైన వ్యవసాయం మరియు వాతావరణ-

స్థితిస్థాపక వ్యవసాయ వ్యవస్థలను ప్రోత్సహించడానికి ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి.

ii. ఈ పరిశోధన వాతావరణ-స్థితిస్థాపక పద్ధతులు, నమూనాలు మరియు పాల్గొనే నమూనాలో ఇంటిగ్రేటెడ్ మరియు హైటెక్ వ్యవసాయ పద్ధతుల్లో చురుకుగా పాల్గొంటుంది. ఈ అవగాహన ఒప్పందం యొక్క లక్ష్యం స్థిరమైన వ్యవసాయం మరియు వాతావరణ-స్థితిస్థాపక వ్యవసాయ వ్యవస్థలను ప్రోత్సహించడం.

Reports/Ranks/Records

స్త్రీ-పురుష అంతరం అంశంలో భారత మహిళల స్థానం 112. ఐస్లాండ్ అగ్రస్థానం :

i. గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2020 ప్రకారం భారతదేశం నాలుగు స్థానాలు పడి ప్రపంచవ్యాప్తంగా 112 వ స్థానంలో నిలిచింది. జెనీవాలో ప్రధాన కార్యాలయం ఉన్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) ఈ నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో ఐస్లాండ్ అగ్రస్థానంలో ఉంది మరియు ప్రపంచంలోనే అత్యంత లింగ-తటస్థ దేశంగా నిలిచింది.

ii. అయితే నివేదికలో యెమెన్ చెత్త (153వ) స్థానంలో ఉంది. నివేదిక ప్రకారం, అల్బేనియా, ఇథియోపియా, మాలి, మెక్సికో మరియు స్పెయిన్ దేశాలు బాగా అభివృద్ధి చెందాయి. ప్రాంతాలలో, పశ్చిమ ఐరోపా లింగ సమానత్వంపై అత్యధిక పురోగతి సాధించింది (76.7% వద్ద ఉంది).

iii. WEF ప్రకారం, లింగ అంతరాన్ని మూసివేయడానికి సమయం 2019 లో 99.5 సంవత్సరాలకు తగ్గింది, అయితే ఈ సంఖ్య 2018లో 108 సంవత్సరాలు. WEF ఈ సంవత్సరం ఎక్కువగా మహిళల సంఖ్య రాజకీయాలలో గణనీయమైన మెరుగుదలని పేర్కొంది.

iv. గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2020 153 దేశాలను లింగ సమానత్వం వైపు 4 కోణాలలో అంచనా వేసింది : ఆర్థిక భాగస్వామ్యం మరియు అవకాశం, విద్యా సంబంధమైన నైపుణ్యం, ఆరోగ్యం మరియు మనుగడ, రాజకీయ సాధికారత.

v. 2018లో ప్రకటించిన జాబితాతో పోల్చి వీరి స్థానం తగ్గిందని ప్రకటించింది. మొత్తం 153 దేశాల్లోని మహిళల స్థితిగతులపై అధ్యయనం చేసి ఆయా దేశాలకు జాబితాలో స్థానాలు (ర్యాంకులు) కేటాయించింది.

vi. ఆర్థిక భాగస్వామ్యం మరియు అవకాశాల పరంగా, WEF యొక్క గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2020 లో 0.354 స్కోరుతో భారతదేశం 149వ స్థానంలో ఉంది.

vii. విద్యాసాధన పరంగా, WEF యొక్క గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2020 లో 0.962 స్కోరుతో భారతదేశం 112వ స్థానంలో ఉంది.

viii. ఆరోగ్యం మరియు మనుగడ పరంగా, WEF యొక్క గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2020 లో 0.944 స్కోరుతో భారతదేశం 150వ స్థానంలో ఉంది.

ix. రాజకీయ సాధికారత పరంగా, WEF యొక్క గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2020 లో 0.411 స్కోరుతో భారతదేశం 18వ స్థానంలో ఉంది.

49 journalists were murdered in 2019 : report

i. Forty-nine journalists were killed globally in 2019, Reporters Without Borders has said in a report, the lowest toll in 16 years.

ii. Most died covering conflicts in Syria and Afghanistan.

అవార్డులు

భారత శాంతి పరిరక్షకులకు ఐరాస పతకం :

i. దక్షిణ సూడాన్‌లో పనిచేస్తున్న 850 మంది భారత శాంతి పరిరక్షకులకు ప్రతిష్ఠాత్మక ఐక్యరాజ్యసమితి (ఐరాస) పతకం లభించింది.

ii. ఘర్షణలతో అట్టుడుకుతున్న ఆ దేశంలో శాంతి పరిరక్షణకు, స్థానిక ప్రజలకు సహకరించడంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది.

Gujarat police became 7th state police to get ‘President’s Colours’ :

i. గుజరాత్ రాష్ట్ర పోలీసులను 'ప్రెసిడెంట్స్ కలర్స్' తో సత్కరించారు. గుజరాత్ గాంధీనగర్లో భారత ఉపాధ్యక్షుడు ముప్పవరపు వెంకయ్య నాయుడు గుజరాత్ పోలీసులను రాష్ట్రపతి రంగులతో సమర్పించారు. వారి అత్యుత్తమ సేవలకు అధ్యక్షుడి రంగులను వారికి అందించారు.

ii. ఇది భారతదేశంలో ఒక పోలీసు దళానికి ఇచ్చిన అత్యున్నత గౌరవం. గతంలో ప్రదానం చేయబడిన రాష్ట్రాలు మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, త్రిపుర మరియు అస్సాం.

iii. ప్రెసిడెంట్ యొక్క రంగులను 'నిషాన్' అని కూడా పిలుస్తారు, ఇది ఒక చిహ్నం, ఇది పోలీసు అధికారులందరూ వారి యూనిఫాం యొక్క ఎడమ చేతి స్లీవ్‌లో ధరిస్తారు.

Art and Culture

Orange festival begins in Manipur :

i. మణిపూర్‌లోని టామెంగ్‌లాంగ్ జిల్లాలో రాష్ట్ర స్థాయి ఆరెంజ్ పండుగను ముఖ్యమంత్రి ఎన్. బిరెన్ సింగ్ ప్రారంభించారు. తమెంగ్లాంగ్ జిల్లా మణిపూర్లో అత్యధికంగా నారింజ పండ్లను ఉత్పత్తి చేస్తుంది.

ii. నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ స్పాన్సర్షిప్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం పండుగను పండును ప్రోత్సహించడానికి మరియు దాని సాగుదారులను ప్రోత్సహించడానికి నిర్వహిస్తుంది.

iii. 'మొదటి రోజు, నారింజ పండించేవారు' పోటీ నిర్వహించి, అగ్రస్థానంలో ఉన్నవారికి బహుమతులు పంపిణీ చేశారు. పండుగలో భాగంగా, సాంస్కృతిక ప్రదర్శన, సాంప్రదాయ ఆటలు, నారింజ రాణి పూర్తి, సాగుదారుల కోసం సదస్సు నిర్వహించబడతాయి.

Music festival 'Tansen Samaroh' begins in Gwalior :

i. మధ్యప్రదేశ్‌లో, ప్రసిద్ధ శాస్త్రీయ సంగీత ఉత్సవం 'తన్సేన్ సమరోహ్' గ్వాలియర్‌లో సాంప్రదాయ శైలితో హరికత మరియు మిలాద్ పారాయణాలతో ప్రారంభమైంది. భారతీయ చరిత్రలో ప్రఖ్యాత గాయకులలో ఒకరైన 'మియాన్ తన్సెన్' జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం 5 రోజుల పండుగ జరుపుకుంటారు.

ii. భారతదేశంలోని పురాతన మరియు గౌరవనీయమైన శాస్త్రీయ సంగీత ఉత్సవాన్ని తాన్సేన్ సమరోహ్ ఉస్తాద్ అలావుద్దీన్ ఖాన్ కాలా ఇవం సంగీత అకాడమీ నిర్వహిస్తున్నారు, మధ్యప్రదేశ్ సంస్కృతి విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వేలాది మంది సంగీతకారులు మరియు ఔత్సాహిక గాయకులను ఆకర్షిస్తుంది.

iii. ప్రఖ్యాత గాయకుడు పండిట్ విద్యాధార్ వ్యాస్‌కు 2019 సంవత్సరానికి జాతీయ తాన్సెన్ అవార్డును థాన్సెన్ ఫెస్టివల్ మొదటి రోజున ప్రదానం చేస్తారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం స్థాపించిన

తాన్సెన్ అవార్డు 2 లక్షల రూపాయల నగదు బహుమతిని కలిగి ఉంది మరియు హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం యొక్క విశిష్ట ప్రతిభావంతులకు ఇవ్వబడుతుంది.

మరణాలు

బాలీవుడ్ నటుడు శ్రీరామ్‌లాగూ కన్నుమూత :

i. అలనాటి బాలీవుడ్ నటుడు శ్రీరామ్ లాగూ(92) కన్నుమూశారు. మహారాష్ట్రలోని సాతారా జిల్లాలో 1927 నవంబర్ 16న శ్రీరామ్‌లాగూ జన్మించారు.

ii. ఇప్పటివరకు ఆయన వందకు పైగా హిందీ, మరాఠీ, గుజరాతీ చిత్రాల్లో నటించారు. ఘరొండ చిత్రంలో ఉత్తమ నటనకుగానూ 1978లో ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నారు. మరాఠా చిత్రాల్లో ఆయనను నటసామ్రాట్ అని పిలుస్తారు.

Basil Butcher, former WI batsman, passes away :

Basil Butcher.
• THE HINDU ARCHIVES

i. Former West Indies batsman Basil Butcher passed away after prolonged illness, Cricket West Indies (CWI) confirmed. He was 86.

ii. Butcher, who made his Test debut in 1958 against India, played 44 Tests for the West Indies, amassing 3104 runs with seven centuries and 16 fifties at 43.

ii. స్నిపర్ రైఫిల్స్‌తో సహా వివిధ మందుగుండు సామగ్రి నుండి రక్షణ కల్పించగల సర్వత్రా బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను స్వదేశీగా అభివృద్ధి చేసినందుకు ఆర్మీ డిజైన్ బ్యూరో (ADB) ఎక్సలెన్స్ అవార్డుతో ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ ఆయనను సత్కరించారు.

iii. ఈ ప్రాజెక్ట్ జూన్ 2017 లో మంజూరు చేయబడింది మరియు ప్రారంభంలో లెవల్ IIIA సాఫ్ట్ బాడీ కవచం సూట్ యొక్క రూపకల్పన మరియు అభివృద్ధి మంజూరు చేయబడింది మరియు తరువాత లెవల్ IV హార్డ్ కవచం ప్యానెల్ ఇన్సర్ట్‌లను చేర్చడానికి సవరించబడింది.

iv. పరిశ్రమ మరియు విద్యాసంస్థలతో సంబంధాలు పెట్టుకోవడానికి మరియు ఆర్మీ కోసం స్వదేశీ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ADB ను ఏర్పాటు చేశారు.

ఒప్పందాలు

Wipro partners Nasscom to train 10,000 students on emerging technologies :

i. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి విప్రో నాస్కామ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ వంటి టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వనుంది.

ii. విప్రో యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం "టాలెంట్ నెక్స్ట్" లో భాగంగా భారతదేశంలోని ఇంజనీరింగ్ కళాశాలల నుండి 10,000 మంది విద్యార్థులకు విప్రో శిక్షణ ఇస్తుంది.

iii. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి అధ్యాపకులు మరియు విద్యా నాయకులను సిద్ధం చేయడం ద్వారా ఇంజనీరింగ్ విద్య యొక్క నాణ్యతను మెరుగుపరచడం టాలెంట్ నెక్స్ట్ లక్ష్యం. ఈ కార్యక్రమం ఇప్పుడు నాస్కామ్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్యూచర్ స్కిల్స్ ద్వారా నేరుగా విద్యార్థులకు విస్తరించబడుతుంది.

iv. "ఫ్యూచర్ స్కిల్స్" పరిశ్రమ-అకాడెమియా నైపుణ్యం అంతరాన్ని తగ్గిస్తుంది మరియు విద్యార్థులకు కొత్త-వయస్సు సాంకేతికతలను నేర్చుకోవడంలో సహాయపడుతుంది.

Bank of Baroda partners with Gujarat govt to provide MSME loans :

i. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ (MSME) రంగంలో రుణాల ప్రవాహాన్ని సులభతరం చేయడానికి బ్యాంక్ ఆఫ్ బరోడా గుజరాత్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

ii. ఒప్పందం ప్రకారం, గుజరాత్ సింగిల్ విండో క్లియరెన్స్ యాక్ట్ 2017 & 2019 అక్టోబర్ 24 నాటి ఆర్డినెన్స్ నంబర్ 1 ప్రకారం గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులు, స్టార్టప్‌లు, మహిళా పారిశ్రామికవేత్తలు మరియు వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికవేత్తలకు క్రెడిట్ MSMEకి ఇవ్వబడుతుంది.

Appointments

తెలంగాణ తొలి లోకాయుక్తగా జస్టిస్ చింతపట్టి వెంకటరాములు ప్రమాణస్వీకారం :

లోకాయుక్తగా జస్టిస్ వెంకటరాములుతో ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్. వేదికపై ముఖ్యమంత్రి కేసీఆర్, నిరంజన్‌రావు

i. తెలంగాణ తొలి లోకాయుక్తగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చింతపట్టి వెంకటరాములు, ఉపలోకాయుక్తగా విశ్రాంత జిల్లా జడ్జి వొలిమినేని నిరంజన్‌రావు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు.

ii. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్ఎస్ చౌహాన్ హాజరయ్యారు.

తెలంగాణ SHRC తొలి ఛైర్మన్‌గా జస్టిస్ చంద్రయ్య బాధ్యతల స్వీకారం :

బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ చంద్రయ్య. పక్కన ఆనందరావు, ఇర్ఫాన్ మొయినుద్దీన్

i. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్(ఎస్‌హెచ్‌ఆర్‌సీ) తొలి ఛైర్మన్‌గా జస్టిస్ జి.చంద్రయ్య బాధ్యతలు స్వీకరించారు.

ii. జ్యుడీషియల్ సభ్యుడిగా విశ్రాంత జిల్లా జడ్జి ఆనందరావు, నాన్ జ్యుడీషియల్ సభ్యుడిగా మహ్మద్ ఇర్ఫాన్ మొయినుద్దీన్ బాధ్యతలు చేపట్టారు. దాదాపు మూడేళ్ల తర్వాత పూర్తిస్థాయిలో కమిషన్ కొలువుదీరింది.

iii. హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో చిన్నారులపై ఔషధ ప్రయోగాలు జరుగుతున్నాయని.. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలంటూ న్యాయవాది రాపోలు భాస్కర్ ఎస్‌హెచ్చార్సీ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. జస్టిస్ చంద్రయ్య అందుకున్న తొలి ఫిర్యాదు ఇది.

విదేశీ వ్యవహారాల శాఖ నూతన కార్యదర్శిగా హర్ష్‌వర్ధన్

i. భారత విదేశీ వ్యవహారాలశాఖ నూతన కార్యదర్శిగా హర్ష్ వర్ధన్ శ్రింగ్లా నియమితులయ్యారు. శ్రింగ్లా ప్రస్తుతం అమెరికాలో భారత రాయబారిగా ఉన్నారు.

ii. 1984 ఐఎఫ్ఎస్ అధికారుల బ్యాచ్‌కు చెందిన శ్రింగ్లా జనవరి 29వ తేదీన నూతన బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం ఇదే బాధ్యతలు నిర్వర్తిస్తున్న విజయ్ కేశవ్ గోఖలే రెండేళ్ల పదవీకాలం జనవరి 28వ తేదీతో ముగుస్తుంది.

ఫిక్కీ అధ్యక్షురాలిగా సంగీతారెడ్డి :

i. అపోలో హాస్పిటల్స్ జాయింట్ ఎండీ సంగీతారెడ్డి ఫిక్కీ (FICCI -ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు.

ii. ఇప్పటి వరకూ అధ్యక్ష పదవిలో హెచ్ఎస్ఐఎల్ సీఎండీ సందీప్ సోమానీ ఉన్నారు. ఆయన స్థానంలో సంగీతా రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆమె ఒక ఏడాది కాలం పాటు ఈ పదవిలో ఉంటారు.

అసోచామ్ కొత్త అధ్యక్షుడిగా నిరంజన్ హీరానందానీ :

i. అసోచామ్ కొత్త అధ్యక్షుడిగా హీరానందానీ గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) నిరంజన్ హీరానందానీ నియమితులయ్యారు.

ii. ఇప్పటికే ఈ సమాఖ్యకు అధ్యక్షుడిగా కొనసాగుతున్న వెల్‌స్పన్ గ్రూపు ఛైర్మన్ బాలక్రిష్ణన్ గోయెంకా స్థానాన్ని ఆయన భర్తీ చేశారు.

బోయింగ్ కొత్త సీఈఓ ఛైర్ డేవిడ్ :

i. విమాన తయారీ సంస్థ బోయింగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్, ప్రెసిడెంట్‌గా బోర్డ్ ఛైర్మన్ ఛైర్ డేవిడ్ కాల్‌హోన్ నియమితులయ్యారు.

ii. 737 మ్యాక్స్ సంక్షోభం నుంచి బయట పడేందుకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ పదవి నుంచి డెన్నిస్ ములెన్ బర్గ్‌ను తొలగించినట్లు సంస్థ ప్రకటించింది.

iii. ముల్లెన్‌బర్గ్ తన బాధ్యతల నుంచి ఇప్పుడే తప్పుకుంటున్నా, కాల్‌హోన్ మాత్రం 2020 జనవరి 13న బాధ్యతలు చేపడతారు. ఈ మధ్యకాలంలో ముఖ్య ఆర్థిక అధికారి గ్రెగ్ స్మిత్ తాత్కాలిక సీఈఓగా వ్యవహరిస్తారు.

Reports/Ranks/Records

South has higher prevalence of mental disorders : study



i. Tamil Nadu, Kerala, Telangana, Karnataka and Andhra Pradesh account for a higher prevalence of mental disorders that manifest primarily during adulthood in depression and anxiety, according to the first comprehensive estimates of disease burden attributable to mental health from 1990 prepared by the India State-Level Disease Burden Initiative and published in the Lancet Psychiatry.

ii. The study finds that roughly one in seven Indians, or 197 million persons, suffered from mental disorders of varying severity in 2017.

iii. Importantly, the contribution of mental disorders to the disability adjusted life year (DALY) — the sum of total years of life lost and years lived with disability — has doubled between 1990 and 2017 increasing from 2.5% to 4.7%.

iv. Prevalence of depressive disorders was highest in Tamil Nadu (top), Kerala, Goa, Telangana in the high SDI (socio-demographic index) State group and Andhra Pradesh in the middle SDI State group.

v. Similarly, anxiety disorders were found to be more common in Kerala in the high SDI State group and Andhra Pradesh in the middle SDI State group.

India world's 3rd largest producer of Scientific Articles :


Science & Tech Articles: India 3rd

China and India have increased their share of the growing world output of peer-reviewed science and engineering (S&E) journal articles and conference papers. China produced 5% of global output in 2000 and grew to 21% in 2018. India's share rose from 2% to 5% during this period..

No. of science and engineering articles published in peer-reviewed journals in 2018

Rank	Region/country	2018	Global share
–	World	2,555,959	–
1	China	528,263	20.67%
2	US	422,808	16.54%
3	India	135,788	5.31%
4	Germany	104,396	4.08%
5	Japan	98,793	3.87%
6	UK	97,681	3.82%
7	Russia	81,579	3.19%
8	Italy	71,240	2.79%
9	S Korea	66,376	2.60%
10	France	66,352	2.60%
11	Brazil	60,148	2.35%
12	Canada	59,968	2.35%
13	Spain	54,537	2.13%
14	Australia	53,610	[illegible]
15	Iran	48,306	1.89%
–	EU	622,125	24.34%

Source: National Science Board, US

i. సైన్స్ మరియు ఇంజనీరింగ్ వ్యాసాల యొక్క ప్రపంచంలో మూడవ అతిపెద్ద ప్రచురణకర్తగా భారతదేశం అవతరించింది, తాజా యుఎస్ నివేదిక ప్రకారం. 2008 లో, భారతదేశం 48,998 సైన్స్ మరియు ఇంజనీరింగ్ కథనాలను ప్రచురించింది.

ii. యుఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ (NSF) సంకలనం చేసిన గణాంకాల ప్రకారం, శాస్త్రీయ వ్యాసాలలో మొత్తం ప్రపంచ ప్రచురణలలో 20.67 శాతం చైనా అగ్రస్థానంలో ఉంది, యుఎస్ తరువాత 16.54 శాతంగా ఉంది.

అవార్డులు

Writer Anand bags Ezhuthachan Award :

i. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ 2019 సంవత్సరానికి ఎజుతాచన్ అవార్డును రచయిత ఆనంద్ (పి. సచిదానందన్) కు తిరువనంతపురంలో అందజేశారు. ఈ అవార్డు విలువ ₹ 5 లక్షలు.

ii. రచయిత ఆల్యూటమ్, మారనాసర్టిఫికేట్, మారుభూమికల్ ఉందకున్నతు వంటి నవలలు రాశారు.

Malayali boy Aditya bags top bravery award :

i. Aditya K. of Kozhikode, Kerala has become the first child from the State to bag the Bharat Award for bravery. The most prestigious of the National Bravery Awards, given away by the Indian Council for Child Welfare.

ii. The Bharat Award has gone to Aditya for rescued 20 people from a bus carrying members of the Calicut University Pensioners' Forum and their families when it caught fire coming down a steep mountain road.

BOOKS

'Turbulence and Triumph: The Modi Years' – By Rahul Agarwal and Bharathi S Pradhan

i. భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు న్యూ ఢిల్లీలో 'Turbulence and Triumph: The Modi Years' (అల్లకల్లోలం మరియు విజయం: మోడీ ఇయర్స్) అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని రాహుల్ అగర్వాల్ మరియు భారతి ఎస్ ప్రధాన్ సంయుక్తంగా రచించారు మరియు ఓం బుక్స్ ఇంటర్నేషనల్ ప్రచురించింది.

ii. ఈ పుస్తకం ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గుజరాత్ యువకుడిగా ఉన్నప్పటి నుండి భారత ప్రధాని అయ్యే వరకు జీవిత ప్రయాణం గురించి తెలుపుతుంది.

కమిటీలు

మోదీ అధ్యక్షతన పెట్టుబడుల కమిటీ భేటీ :

i. ఆర్థిక వ్యవస్థను తిరిగి వృద్ధి పథంలో పరుగులు పెట్టించాలని ప్రభుత్వం భావిస్తున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 'పెట్టుబడులు, వృద్ధి అంశాల కేబినెట్ కమిటీ(CCIG)' తొలిసారిగా భేటీ అయింది.

ii. ఈ సమావేశానికి కమిటీ సభ్యులైన అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, పీయూష్ గోయెల్ హాజరయ్యారు.

సినిమా వార్తలు

66వ జాతీయ చలనచిత్ర అవార్డులు ప్రదానం :

ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు నుంచి పురస్కారం అందుకుంటున్న కీర్తి సురేష్, విక్కీ కౌశల్, ఆయుష్మాన్ ఖురానా

i. ఢిల్లీలో 66వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అందజేశారు. చలనచిత్ర స్నేహపూర్వక రాష్ట్రంగా అవార్డు అందుకొన్న ఉత్తరాఖండ్ రాష్ట్రానికి ఉపరాష్ట్రపతి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ii. ఉత్తమ నటి - కీర్తి సురేష్ (మహానటి)

iii. ఉత్తమ చిత్రం - గుజరాత్‌కు చెందిన 'హెల్లరో'

iv. ఉత్తమ నటుడు - ఆయుష్మాన్ ఖురానా (అంధాధున్), విక్కీ కౌషల్(ఉరి: ది సర్జికల్ స్ట్రైక్)

v. ఉత్తమ సంగీత దర్శకుడిగా - సంజయ్ లీలా భన్సాలీ (పద్మావత్)

vi. ఉత్తమ సామాజికచిత్రం - ప్యాడ్‌మ్యాన్

vii. ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా - రాహుల్ రవీంద్రన్ (చిలసౌ)

viii. ఉత్తమ తెలుగు చిత్రం – మహానటి

ix. ఉత్తమ ఆడియోగ్రాఫర్ - ఎం.ఆర్.రాజాకృష్ణన్ (రంగస్థలం)

x. అమితాబ్‌కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 'దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు'ను ఈనెల 29న అందజేస్తారు.

ముఖ్యమైన రోజులు

24 December – National Consumer Rights Day (జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం)

i. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏటా డిసెంబర్ 24 న దేశవ్యాప్తంగా ఒక నిర్దిష్ట ఇతివృత్తంతో పాటిస్తారు. కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్, 1986 ఈ రోజున అధ్యక్షుడి అంగీకారం పొందింది.

ii. దేశంలో వినియోగదారుల ఉద్యమంలో ఇది చారిత్రాత్మక మైలురాయిగా పరిగణించబడుతుందనడంలో సందేహం లేదు. ఈ రోజు వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన కల్పిస్తుంది.

iii. ప్రతి సంవత్సరం మార్చి 15ను ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారు.

క్రీడలు

క్రికెట్‌కు దక్షిణాఫ్రికా ఫాస్ట్‌బౌలర్ ఫిలాండర్ వీడ్కోలు :

i. దక్షిణాఫ్రికా ఫాస్ట్‌బౌలర్ వెర్నన్ ఫిలాండర్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పనున్నాడు.

ii. 60 టెస్టులాడి 216 వికెట్లు పడగొట్టిన ఫిలాండర్.. 30 వన్డేల్లో 41, ఏడు టీ20ల్లో 4 వికెట్లు తీశాడు. అతను తన తొలి ఏడు టెస్టుల్లోనే 51 వికెట్లు తీసి సత్తా చాటాడు.

బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో కోహ్లి. బౌలింగ్‌లో బుమ్రా. ఆల్‌రౌండర్లలో బెన్ స్టోక్స్. జట్టులో ఇంగ్లాండ్ అగ్రస్థానం @ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్

i. ఈ ఏడాది ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌ను భారత స్టార్లు విరాట్ కోహ్లి, రోహిత్‌శర్మ టాప్-2 స్థానాలతో ముగించారు. కోహ్లి (887 పాయింట్లు) అగ్రస్థానం సాధించగా.. రోహిత్ (873 పాయింట్లు) రెండో ర్యాంకులో నిలిచాడు.

ii. ఈ సీజన్లో ఏడాది అన్ని ఫార్మాట్లలో కలిసి 2455 పరుగులతో ప్రపంచ నంబర్‌వన్‌గా నిలవగా.. అతనితోపాటు పోటాపోటీగా ఆడిన రోహిత్ 10 సెంచరీలు సహా 2442 పరుగులతో రెండో స్థానం సాధించాడు.

iii. రోహిత్ వన్డేల్లో ఈ ఏడాది అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచినప్పటికీ.. ర్యాంకుల్లో మాత్రం కోహ్లి వెనుకే నిలిచాడు. ఒక ఏడాదిలో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు చేసిన శ్రీలంక స్టార్ సనత్ జయసూర్య (2387 పరుగులు) రికార్డును కూడా రోహిత్ బద్దలు కొట్టిన సంగతి తెలిసిందే.

iv. వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతుండటం విశేషం. ట్రెంట్ బౌల్ట్ (న్యూజిలాండ్), ముజీబ్ రెహ్మాన్ (అఫ్గానిస్థాన్) తర్వాతి రెండు స్థానాల్లో ఉన్నారు.

v. ఆల్‌రౌండర్ల జాబితాలో బెన్ స్టోక్స్ (ఇంగ్లాండ్) నంబర్‌వన్ ర్యాంకులో కొనసాగుతుండగా.. టాప్-10లో భారత ఆటగాళ్లెవ్వరూ లేరు. జట్టు ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ (125 పాయింట్లు), భారత్ (123) తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

Nadal and Barty named 2019 ITF World Champions

i. 2019లో సింగిల్స్‌లో ఆష్లీ బార్టీ మరియు రాఫెల్ నాదల్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ (ITF) ప్రపంచ ఛాంపియన్లుగా ఎంపికయ్యారు.

ii. ఈ అవార్డులు 2020 జూన్ 2న పారిస్‌లో జరిగే ఐటిఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌లలో ఇవ్వబడతాయి.

>>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<<

<u>కరెంట్ అఫైర్స్ 25 డిసెంబర్ 2019 Wednesday</u>

<u>జాతీయ వార్తలు</u>

<u>జాతీయ జనాభా పట్టికకు రూ.3,941 కోట్లతో కసరత్తు. జనగణనకు రూ.8754 కోట్లు. కేంద్ర కేబినెట్ ఆమోదం. త్రిదళాధిపతి నియామకానికీ పచ్చజెండా :</u>


ఎన్పీఆర్ ఉద్దేశం

దేశంలోని 'సాధారణ నివాసితుల జాబితా'ను సవరించడం

సాధారణ నివాసితులంటే?: సంబంధిత స్థానిక ప్రాంతంలో గడిచిన ఆరు నెలలు లేదా అంతకన్నా ఎక్కువ కాలం నివసించిన వారు (లేదా) రాబోయే ఆరు నెలలూ అక్కడే కొనసాగే ఉద్దేశం ఉన్నవారు.

ప్రక్రియ ఎప్పుడు?: వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు.

ప్రభుత్వ హామీ: ఎన్పీఆర్‌ను అప్‌డేట్ చేసే సమయంలో ప్రజల నుంచి ఎలాంటి పత్రాన్ని కానీ బయోమెట్రిక్ డేటాను కానీ కోరబోం. ఎన్ఆర్సీకి ఎన్పీఆర్‌కు సంబంధం లేదు.

– ప్రకాశ్ జావడేకర్

(ఎన్పీఆర్‌లో బయోమెట్రిక్ వివరాలూ ఉంటాయని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్' అధికారిక వెబ్‌సైట్ పేర్కొనడం గమనార్హం.)

i. జాతీయ పౌర పట్టిక (NRC)పై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరో భారీ కసరత్తుకు శ్రీకారం చుట్టింది. జాతీయ జనాభా పట్టిక (NPR)లో మార్పులు చేర్పులు చేయాలని నిర్ణయించింది.

ii. దీంతోపాటు 2021 జనాభా లెక్కల సేకరణకు రూ.12,700 కోట్లను కేటాయిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో జనగణనకు రూ.8,754.23 కోట్లు, ఎన్పీఆర్‌కు రూ.3,941.35 కోట్లను ఇవ్వాలని నిర్ణయించింది.

iii. జనాభా లెక్కల సేకరణ-2021లోని మొదటి దశతో పాటు ఎన్పీఆర్‌ను చేపడతామని కేంద్ర మంత్రి ప్రకాశ్ జావడేకర్ తెలిపారు. అయితే ఎన్ఆర్సీకి దీనితో సంబంధం లేదన్నారు. ఎన్పీఆర్‌ను అప్

డేట్ చేసే సమయంలో ప్రజల నుంచి ఎలాంటి పత్రాన్ని కానీ బయోమెట్రిక్ డేటాను కానీ కోరబోమని చెప్పారు.

iv. ఎన్‌పీఆర్ ఉద్దేశం దేశంలోని ప్రతి నివాసితుడికి సంబంధించి సమగ్ర గుర్తింపు డేటాబేస్‌ను తయారుచేయడమని, అందులో బయోమెట్రిక్ వివరాలూ ఉంటాయని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్' అధికారిక వెబ్‌సైట్ పేర్కొనడం గమనార్హం.

v. 2010లో యూపీయే హయాంలో ఎన్‌పీఆర్ కసరత్తు మొదలయిందని జావడేకర్ చెప్పారు. సదరు పట్టికలో నమోదు చేసుకున్న వారికి కార్డులను పంపిణీ చేశారని తెలిపారు.

త్రివిధ దళాలకు ఉమ్మడి అధిపతి :

Single point of contact

The Cabinet approved the creation of the post of Chief of Defence Staff (CDS) as part of military reforms

▪ The CDS will be of the rank of a four-star General with salary equivalent to a service chief

▪ He will head the Department of Military Affairs (DMA), which will be created in the Ministry of Defence. The armed forces will be brought under the DMA

▪ The CDS will look after the jointness in operations, logistics, transport, training, support services, communications, repairs and maintenance

▪ He will act as the principal military adviser to the Defence Minister on all services matters. However, the three chiefs will continue to advise the Minister on respective services

i. సైన్యం, నౌకాదళం, వాయుసేనకు కలిపి త్రివిధ దళాధిపతి పదవి (చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్-CDS)ని కొత్తగా సృష్టించడానికి భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది.

ii. మూడు దళాల పక్షాన ప్రధాన మంత్రికి, రక్షణ మంత్రికి ఈ అధికారే ఏకైక సలహాదారుగా ఉంటారు. కీలక రక్షణ, వ్యూహాత్మక అంశాలపై సలహాలిస్తారు. రక్షణ మంత్రిత్వశాఖలో సీడీఎస్ అధ్యక్షతన సైనిక వ్యవహారాల శాఖ ఏర్పాటవుతుందని జావడేకర్ తెలిపారు.

iii. ఆ శాఖకు సీడీఎస్ కార్యదర్శిగా ఉంటారని చెప్పారు. ఆ అధికారికి 'ఫోర్ స్టార్ జనరల్' హోదా ఉంటుందని వివరించారు.

iv. 1999లో కార్గిల్ యుద్ధం అనంతరం దేశ భద్రతా వ్యవస్థలో లోపాలను గమనించేందుకు ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ ఈ పదవి ఏర్పాటును సిఫార్సు చేసింది.2012లో నరేశ్ చంద్ర నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ కూడా ఇదే సూచన చేసింది.

v. సీడీఎస్ పదవిని చేపట్టే అధికారి తన పదవీ విరమణ అనంతరం ఏ ప్రభుత్వ పదవినీ చేపట్టరాదు. అనుమతి లేకుండా ప్రైవేటు ఉద్యోగాల్లో చేరకూడదు.

రైల్వేబోర్డు పునర్వ్యవస్థీకరణకు పచ్చజెండా :

i. రైల్వేబోర్డు పునర్వ్యవస్థీకరణకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఛైర్మన్‌తో కలిసి బోర్డులో ఇకపై 8 మందికి బదులు ఐదుగురే ఉంటారు. ఆపరేషన్స్, వ్యాపారాభివృద్ధి, మానవ వనరులు, మౌలిక సదుపాయాలు-ఆర్థిక వ్యవహారాలకు ఒక్కో సభ్యుడు ఉంటారు.

ii. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్వదేశ్ దర్శన్ పథకం కింద అదనంగా రూ.1854.67 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. 2015లో ప్రారంభమైన ఈ పథకం కింద దేశంలో కోస్తా సర్క్యూట్ సహా 15 పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేయనున్నారు.

జాతీయ జనాభా పట్టిక (NPR) :

i. ఎన్‌పీఆర్ అనేది దేశంలోని సాధారణ నివాసితుల జాబితా. పౌరసత్వ చట్టం-1955, 'పౌరసత్వ (పౌరుల నమోదు, జాతీయ గుర్తింపు కార్డుల మంజూరు) నిబంధనలు-2003' కింద గ్రామ, జిల్లా,

రాష్ట్ర, జాతీయ స్థాయిలో దాన్ని సిద్ధం చేస్తారు. దేశంలోని సాధారణ నివాసితులందరూ ఇందులో నమోదు చేసుకోవడం తప్పనిసరి.



The numbers game

The Cabinet approved over **₹3,941.35 crore** for updating the NPR and **₹8,754.23 crore** for conducting the Census of India

- The data for NPR was collected in 2010, along with the house-listing phase of the Census of India, 2011
- This data was updated in 2015 through a door-to-door survey, and its digitisation has also been carried out
- It was decided to update the NPR, along with the house-listing phase of Census 2021, during April to September 2020 in all States and UTs, except Assam
- Details under 14 categories would be collected through door-to-door enumeration, along with the Census
- The objective of the NPR is to create a comprehensive identity database of every usual resident (who has been living at a particular place for the past six months). The database would contain demographic as well as biometric particulars

ii. దేశంలోని సాధారణ నివాసితులందరి సమగ్ర గుర్తింపు వివరాల(డేటాబేస్)ను తయారుచేయడం ఎన్‌పీఆర్ ఉద్దేశం. ఇందులో జనాభా సమాచారంతోపాటు బయోమెట్రిక్ వివరాలు ఉంటాయి.

iii. 2011 జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా 2010లోనే ఎన్‌పీఆర్ కోసం డేటాను సేకరించారు. 2015లో ఇంటింటి సర్వే ద్వారా దాన్ని అప్‌డేట్ చేశారు.

iv. ఎన్‌పీఆర్ డేటా ప్రజలకు బహిరంగంగా అందుబాటులో ఉండదు. అవసరమైన వ్యక్తులు పాస్‌వర్డ్ రక్షిత ప్రోటోకాల్ విధానాల్లో సమాచారాన్ని పొందవచ్చు. దేశ అంతర్గత భద్రతను మెరుగుపర్చేలా, సంక్షేమ పథకాల ప్రయోజనాలు వాస్తవ లబ్ధిదారులకు చేరేలా ఈ డేటాను ఉపయోగించుకుంటామని ప్రభుత్వం చెబుతోంది.

v. ఎన్‌పీఆర్, జన గణన వేర్వేరు. జన గణనను ప్రతి పదేళ్లకోసారి చేపడతారు. అక్షరాస్యత, పట్టణీకరణ, మతాలు, జనన మరణాలు, వలసల వంటి విస్తృత వివరాలు అందులో ఉంటాయి.

vi. పౌరసత్వ నిబంధనలు-2003'లోని 3వ నిబంధనలో ఉన్న 4వ ఉప నిబంధనకు అనుగుణంగా ఎన్‌పీఆర్‌ను అప్‌డేట్ చేస్తామని నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. నిబంధన-3 భారత పౌరుల జాతీయ పట్టిక(ఎన్‌ఆర్‌ఐసీ)కు సంబంధించినది.

2024 కల్లా ఆకాశవాణిని పునర్‌వ్యవస్థీకరిస్తాం : జావడేకర్

i. డిజిటల్ రేడియోని 2024 కల్లా ప్రవేశపెట్టి ఆకాశవాణిని పునర్‌వ్యవస్థీకరిస్తామని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ చెప్పారు.

తెలంగాణ వార్తలు

పురపాలక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి :

State Election Commissioner V. Nagi Reddy

i. ఎన్నికలు జరుగుతున్న పురపాలకసంఘాలు, నగరపాలక సంస్థల పరిధిలో మాత్రమే కోడ్ అమల్లో ఉంటుందని, ఎన్నికలు జరగని పురపాలికలు, మున్సిపాలిటీలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు కోడ్ వర్తించదని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ వి.నాగిరెడ్డి వెల్లడించారు.

ii. నగరపాలక సంస్థల్లో అభ్యర్థుల ఎన్నికల వ్యయం రూ. 1.5 లక్షలు. పురపాలక సంస్థల్లో ఎన్నికల వ్యయ పరిమితి లక్ష రూపాయలు.

iii. పురపాలక సంఘాల్లో వార్డు సభ్యుడిగా పోటీ చేసే వారు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులైతే రూ. 1,250 ఇతరులు రూ. 2,500 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది.

iv. నగరపాలక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ. 2,500, ఇతరులు రూ.5000 డిపాజిట్ చెల్లించాలి.

2020 కృత్రిమ మేధ(AI) సంవత్సరం : KTR

i. సమాచార సాంకేతికలో విప్లవాత్మకమైనదిగా గుర్తింపు పొందిన కృత్రిమ మేధ(AI - ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)కు ప్రత్యేక విధానం అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే దశాబ్దాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్వాగతం పలకనుంది.

ii. రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖల మంత్రి కేటీఆర్ వచ్చే నెల రెండో తేదీన హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రముఖులు, నిపుణుల సమక్షంలో 2020ని కృత్రిమ మేధ సంవత్సరంగా అధికారికంగా ప్రకటించనున్నారు. అదే రోజు ప్రోత్సాహక విధానాన్ని విడుదల చేయనున్నారు.

iii. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల అమలులో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. రోబోటిక్స్, డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్, డ్రోన్, బ్లాక్‌చైన్ సాంకేతికతలను వివిధ రంగాల్లో అమలు చేస్తోంది.

iv. కృత్రిమ మేధ, బిగ్ డేటా అనలిటిక్స్‌లు ఇప్పుడు సాంకేతిక రంగాల్లో అగ్రస్థానంలో ఉన్నాయి. వీటి ద్వారా 2021 నాటికి భారతదేశంలో 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా. నాస్కామ్ ద్వారా దీనిని అవలంభిస్తారు.

ఇతర రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాల వార్తలు

రోహ్‌తంగ్‌కు వాజ్‌పేయీ పేరు :

i. హిమాచల్‌ప్రదేశ్‌లోని అత్యంత వ్యూహాత్మక సొరంగ మార్గంగా పరిగణించే రోహ్‌తంగ్‌కు ప్రభుత్వం దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పేరు పెట్టనుంది. ఆయన జయంతి (December 25)ని పురస్కరించుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ii. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు 2000 సంవత్సరం జూన్ మూడోతేదీన రోహ్‌తంగ్ మార్గం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు.

29న సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం :

i. ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ఈ నెల 29న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌ను కలిసి కోరారు.

Defence News

మిగ్-27కు వీడ్కోలు పలకనున్న IAF :

i. భారత వైమానిక దళంలో(ఐఏఎఫ్)ని శక్తిమంతమైన మిగ్-27 యుద్ధవిమానం ఇక చరిత్రగా మిగిలిపోనుంది. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో తన సత్తా చాటిన ఈ లోహ విహంగాలకు వాయుసేన శుక్రవారం వీడ్కోలు పలకనుంది.

ii. ఆ రోజున జోధ్‌పుర్ వైమానిక స్థావరం నుంచి ఏడు మిగ్-27లు చివరిసారిగా గగనవిహారం చేస్తాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈ యుద్ధవిమానాల ప్రస్థానానికి ముగింపు పడుతుంది. ప్రస్తుతం ఏ దేశంలోనూ ఇవి వినియోగంలో లేవు. భారత వైమానిక దళంలో దీన్ని 'బహదుర్'గా వ్యవహరిస్తారు.

ఆర్థిక అంశాలు

ఏప్రిల్ 1కి విలీనం పూర్తి. ఒక్కటి కానున్న ఆంధ్రా బ్యాంకు, యూబీఐ, కార్పొరేషన్ బ్యాంకు :

i. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) లో ఆంధ్రా బ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకుల విలీన ప్రక్రియ వచ్చే ఏడాది ఏప్రిల్ 1 తేదీ నాటికి పూర్తి కానుందని తెలుస్తోంది. ఈ విలీనం తర్వాత యూనియన్ బ్యాంక్ దేశంలో ఐదో అతిపెద్ద బ్యాంకుగా నిలుస్తుంది.

ii. అదనపు మూలధన నిధుల సమీకరణకు, రాని బాకీల భారాన్ని తగ్గించుకునేందుకు అవకాశం కలుగుతుందని బ్యాంకింగ్ వర్గాలు పేర్కొంటున్నాయి.

iii. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రా బ్యాంకుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాల (ఆర్ఎస్ ఈటీఐ) విభాగంలో ఉత్తమ పనితీరు సాధించిన బ్యాంకుగా అవార్డుకు ఎంపికైంది.

Persons in news

Uber co-founder Kalanick to leave company's board :

i. Travis Kalanick, the co-founder of Uber, will resign from the board next week, the company announced. He was ousted as the CEO in 2017 with the company mired in numerous lawsuits.

Reports/Ranks/Records

ముకేశ్‌కు కలిసొచ్చిన 2019.ఏడాదిలో రూ.1.20 లక్షల కోట్లు పెరిగిన సంపద :

i. భారత శ్రీమంతుడు, ఆసియాలోనే ధనవంతుడు ముకేశ్ అంబానీ మరోసారి తనకు పోటీలేదని నిరూపించారు. 2019లో ఈయన సంపద ఏకంగా 17 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.20 లక్షల కోట్లు) పెరిగింది. ఆసియాలో ఇదే అత్యధికం.

ii. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల సూచీ ప్రకారం.. డిసెంబరు 23కు ముకేశ్ నికర సంపద దాదాపు 61 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.4.27 లక్షల కోట్లు). ఇదే సమయంలో అలీబాబా గ్రూప్ వ్యవస్థాపకుడు జాక్ మా సంపద 11.3 బిలియన్ డాలర్లు పెరగ్గా, అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ ఆస్తి 13.2 బిలియన్ డాలర్లు తగ్గింది.

iii. ప్రారంభించిన మూడేళ్లలోపే జియో.. భారత్‌లో అగ్రగామి టెలికాం సంస్థగా అవతరించి సత్తా చాటింది. వచ్చే మూడేళ్లలో కొత్త వ్యాపారాలు రిలయన్స్ ఆదాయంలో 50% సమకూర్చనున్నాయి.

ముఖ్యమైన రోజులు

25 December : Good Governance Day (India) / సుపరిపాలన దినం (భారతదేశం)

i. అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదినం సందర్భంగా డిసెంబర్ 25 న భారతదేశంలో సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటారు, అతని సమాధి 'సాదియాప్ అటల్' దేశానికి అంకితం చేయబడింది.

ii. కవి, మానవతావాది, రాజనీతిజ్ఞుడు మరియు గొప్ప నాయకుడిగా అతని వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. అతను ఆగస్టు 16, 2018 న తన 93వ ఏట మరణించాడు.

iii. భారత ప్రజలలో పాలనలో జవాబుదారీతనం గురించి అవగాహన పెంచడానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళి అర్పించడానికి 2014 లో సుపరిపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు.

25 December - Christmas Day

i. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25 న క్రిస్మస్ రోజును జరుపుకుంటారు. క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా, ప్రధానంగా డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ.

ii. క్రీస్తు ఏ నెలలో, ఏ తేదీన జన్మించాడన్న విషయం తెలియకపోయినా, నాలుగవ శతాబ్ది మధ్యభాగం నాటికల్లా పశ్చిమ క్రైస్తవ చర్చి క్రిస్మస్ ను డిసెంబరు 25 నాటికి నిర్వహించడం సాగించింది, ఇదే తేదీని తర్వాత తూర్పు క్రైస్తవం కూడా స్వీకరించింది. ప్రస్తుత కాలంలో క్రైస్తవుల్లో అత్యధికులు గ్రెగోరియన్ కేలండర్లోని డిసెంబరు నెల 25వ తేదీన నిర్వహించుకుంటున్నారు.

అటల్ బిహారీ వాజపేయి 95వ జయంతి : 1924 డిసెంబర్ 25

i. అటల్ బిహారీ వాజపేయి (1924 డిసెంబర్ 25 - 2018 ఆగస్టు 16) మధ్య ప్రదేశ్ లోని గ్వాలియర్లో జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు. ఈయన బ్రహ్మచారి.



ii. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభకు ఎన్నికయ్యాడు. మధ్యలో 3వ, 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్ సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యాడు.

iii. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశాడు.

iv. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించాడు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నాడు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ

వ్యవహారాల శాఖను నిర్వహించాడు. అనారోగ్య కారణాల వల్ల క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నాడు.

v. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది.

vi. 2015 మార్చి 27 న రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, వాజపేయికి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేసాడు. అనారోగ్యంతో పూర్తిగా మంచంపై ఉన్న వాజపేయికి భారత రత్న ప్రదానం చేయడానికి స్వయంగా రాష్ట్రపతే వాజపేయి నివాసానికి తరలి వెళ్ళాడు.

vii. 1977 సార్వత్రిక ఎన్నికలలో జనతా పార్టీ విజయం తరువాత ఆయన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశాడు. విదేశీ వ్యవహారాల మంత్రిగా ఆయన ఐక్యరాజ్యసమితి యొక్క సర్వప్రతినిధి సభలో హిందీలో ప్రసంగించిన మొట్టమొదటి వ్యక్తిగా నిలిచాడు.

viii. వాజపేయి, జనసంఘ్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ల నుండి వచ్చిన తన సహచరులను, ముఖ్యంగా దీర్ఘకాల స్నేహితులైన ఎల్.కె.అద్వానీ, భైరాన్ సింగ్ షెకావత్ లను కలుపుకొని 1980 లో భారతీయ జనతా పార్టీని ఏర్పరచి, మొట్టమొదటి అధ్యక్షునిగా పనిచేసాడు.

ix. వాజపేయి 1996 నుండి 2004 ల మధ్య మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. మే 1996లో వాజపేయి భారత 10వ ప్రధానమంత్రి అయ్యాడు. కానీ బి.జె.పి

ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవటంలో విఫలమై, వాజపాయి ప్రభుత్వం సభలో ఆధిక్యతను నిరూపించుకోలేకపోయింది. పార్లమెంటులో మెజారిటీ పొందలేమని స్పష్టమైన వెంటనే, 13 రోజుల అనంతరం వాజపేయి తన పదవికి రాజీనామా చేశాడు.

x. 1996 నుండి 1998 ల మధ్యన రెండు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు పడిపోయిన తరువాత, లోక్‌సభ రద్దై, మధ్యంతర ఎన్నికలు జరిగాయి. 1998 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బి.జె.పి అన్ని పార్టీల కంటే అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. ఈ ప్రభుత్వం 13 నెలల కాలం అనగా 1999 మధ్య వరకు కొనసాగింది. సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామైన, జయలలిత నాయకత్వంలోని ఆలిండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఏ.ఐ.ఏ.డి.ఎం.కె) పార్టీ మద్దతు ఉపసంహరించిన కారణంగా ఈ ప్రభుత్వం మెజారిటీని కోల్పోయింది. 1999 ఏప్రిల్ 17 లో జరిగిన విశ్వాస పరీక్షలో ఒక ఓటుతో ఓడిపోయింది.

xi. 1974 లో తొలిసారిగా "ప్రోఖ్రాన్-I" అణుపరీక్ష జరిపిన భారతదేశం, మళ్ళీ 24 సంవత్సరాల తరువాత, 1998 మే నెలలో భారతదేశం రాజస్థాన్ లోని పోఖ్రాన్ ఎడారిలో ఐదు భూగర్భ అణు పరీక్షలను నిర్వహించింది. ఈ పరీక్షను "ప్రోఖ్రాన్-II"గా వ్యవహరిస్తారు. వాజపేయి ప్రభుత్వం యేర్పడిన నెలరోజులలోనే ఈ పరీక్షలు జరిగినవి.

xii. 1988 చివరలో, 1999 మొదట్లో వాజపేయి పాకిస్తాన్‌తో శాంతి కోసం పూర్తిస్థాయి దౌత్యచర్యలు ప్రారంభించాడు. దీని ఫలితంగా ఢిల్లీ-లాహోర్ బస్సును 1999 ఫిబ్రవరిలో ప్రారంభమైంది. కార్గిల్ యుద్ధం, భారత్ పాకిస్తాన్ మధ్య మే - జులై 1999 లో కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలోను,

మరికొన్ని సరిహద్దుల వద్దనూ జరిగింది. ఈ యుద్ధానికి కారణం పాకిస్తాన్ సైనికులు, కాశ్మీరీ తీవ్రవాదులు ఎల్.ఒ.సి (వాస్తవాధీన రేఖ) దాటి భారతదేశంలోకి చొరబడడం.

xiii. కార్గిల్ పరిణామాల తరువాత జరిగిన 1999 సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీతో కూడిన ఎన్.డి.ఏ కూటమి లోక్‌సభ 303 స్థానాలు గెలిచి, భారత పార్లమెంటులో స్థిరమైన మెజారిటీని పొందింది. వాజపేయి 1999 అక్టోబరు 13 న మూడవసారి ప్రధానమంత్రి పీఠాన్ని అధిష్టించాడు.

అవార్డులు :

xiv. 1992 పద్మవిభూషణ్, 1994 లోకమాన్య తిలక్ పురస్కారం, 1994 ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు, 1994, భారతరత్న గోవింద్ వల్లభ్‌పంత్ అవార్డు, 2014 భారతరత్న.

రచనలు :

xv. శక్తి సే శాంతి (1999), కుఛ్ లేఖ్ కుఛ్ భాషణ్ (1996), నేషనల్ ఇంటిగ్రేషన్ (1961), డైనమిక్ ఆఫ్ ఎన్ ఓపెన్ సొసైటీ (1977), బాక్ టు స్క్వేర్ వన్ (1998), డిసైసివ్ డేస్ (1999).

మదన్ మోహన్ మాలవ్యా 158వ జయంతి : డిసెంబర్ 25, 1861

i. మదన్ మోహన్ మాలవ్యా (డిసెంబర్ 25, 1861 - నవంబరు 12, 1946) భారతీయ విద్యావేత్త మరియు రాజకీయవేత్త. భారతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న సమరయోధుడు. ఆయన గౌరవంగా "పండిట్ మదన్ మోహన్ మాలవీయ"గా కూడా పిలువబడుతున్నారు. ఆయన "మహాత్మా"గా కూడా గౌవరింపబడ్డాడు.

ii. మాలవ్యా బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు. ఈయన వారణాసిలో ఈ విశ్వవిద్యాలయాన్ని 1915 లో స్థాపించాడు. ఇది ఆసియాలోనే అతిపెద్ద రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయం మరియు ప్రపంచంలోనే పెద్ద విశ్వవిద్యాలయం. ఇందులో 12,000 లకు పైగా విద్యార్థులు కళలు,విజ్ఞానశాస్త్రము, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ లలో విద్యనభ్యసిస్తున్నారు. మాలవ్యా ఆ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా 1919 నుండి 1938 వరకు పనిచేశారు.

iii. మాలవ్యా భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షునిగా నాలుగు సార్లు (1909 & 1913,1919,1932) పనిచేశారు. ఆయన 1934లో కాంగ్రెస్ ను విడిచిపెట్టారు. ఆయన హిందూ మహాసభలో ముఖ్యమైన నాయకునిగా కూడా ఉన్నారు. మాలవ్యా "భారతీయ స్కౌట్స్ మరియు గైడ్స్"కు ఒక వ్యవస్థాపకుడు.

iv. ఆయన 1909 లో అలహాబాదు నుండి వెలువడుతున్న ఆంగ్ల పత్రిక లీడర్ పత్రికను స్థాపించారు. ఆయన 1924 నుండి 1946 వరకు హిందూస్థాన్ టైమ్స్ చైర్మన్ గా ఉన్నారు. ఆయన సేవలు 1936 లో హిందీ ఎడిషన్ ప్రారంభానికి ఉపయోగపడ్డాయి.

v. మాలవ్యా భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక అవార్డు అయిన భారతరత్నకు డిసెంబర్ 24,2014 న ఎంపికైనారు. ఈ అవార్డును ఆయన 125 వ జన్మదినం ముందుగా పొందారు. మాలవ్య 1861, డిసెంబర్ 25న అలహాబాదులో ఒక నిష్ఠులైన హిందూ కుటుంబములో జన్మించారు.

vi. బ్రిటిష్ రాజ్యంలో భారత భవిష్యత్తును నిర్ధారించడానికి ఏర్పాటైన సైమన్ కమీషన్ను వ్యతిరేకించడానికి లాలా లజపతి రాయ్, జవహర్ లాల్ నెహ్రూ ఇంకా ఇతర స్వాతంత్ర్య సమరయోధులతో కలిశాడు. 1931లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీతో కలిసి కాంగ్రేసు పార్టీకి ప్రాతినిధ్యం వహించాడు. 1922-23 లో హిందు మహాసభ అధ్యక్షుడుగా చేశారు

vii. "సత్యమేవ జయతే" అనే నినాదాన్ని వ్యాపింపచేసాడు. అతడు గొప్ప విద్యావేత్త, కర్మయోగి, భగవద్గీతను పాటించెను. సమకాలిక నాయకుల వలే కులమత భేదములను పోగొట్టడానికి ప్రయత్నించాడు.

జ్ఞాని జైల్ సింగ్ 25వ వర్ధంతి : 1994 డిసెంబరు 25



i. జ్ఞాని జైల్ సింగ్ పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ జిల్లాలో "సంధవాన్" అనే గ్రామంలో 1916 మే 5 న జన్మించాడు. జైల్ సింగ్ తండ్రి సర్దార్ కిషన్ సింగ్ మంచి దేశభక్తుడు. జైల్ సింగ్ సిక్కుమతానికి సంబంధించి చేసిన కృషి వలన "జ్ఞాని" అని గౌరవించబడ్డాడు.

ii. 1956 లో రాజ్యసభ సభ్యుడయ్యాడు. 1962 లో పంజాబ్ మంత్రివర్గంలో పనిచేసాడు. 1972 మార్చిలో పంజాబ్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి, పంజాబ్ ముఖ్యమంత్రిగా ఐదు సంవత్సరాల పరిపాలన సాగించాడు.

iii. 1980 జనవరి లో జరిగిన ఎన్నికలలో హోషియాపూర్ నియోజకవర్గం నుండి లోక్ సభకు గెలిచి హోమ్ శాఖామంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించాడు. 15.07.1982 న రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. అదేనెల 25 వ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించాడు.

iv. అతని అధ్యక్ష పదవిని ఆపరేషన్ బ్లూ స్టార్, ఇందిరా గాంధీ హత్య మరియు 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లు గుర్తించాయి. అతను 1994 లో కారు ప్రమాదం తరువాత గాయాలతో మరణించాడు.

మహమ్మద్ అలీ జిన్నా 143వ జయంతి : 1876 డిసెంబరు 25 (Quiad-e-Azam day in Pakistan)



i. మహమ్మద్ అలీ జిన్నా (1876 డిసెంబరు 25 – 1948 సెప్టెంబరు 11), 20వ శతాబ్దానికి చెందిన రాజకీయనాయకుడు, భారత్‌ను విభజించి పాకిస్తాన్ ను ఏర్పాటుచేసిన నాయకుడు.

ii. ఇతడు షియా ముస్లిం. ముస్లిం లీగ్ నకు అధ్యక్షుడిగా ఉన్నాడు. ఇతడికి పాకిస్తాన్ లో, కాయద్ ఎ ఆజం మరియు జాతి పిత Baba-e-Qaum అని పిలుస్తారు.

iii. జిన్నా భారత జాతీయ కాంగ్రెస్ లో ప్రధానపాత్ర పోషించేవాడు, 1916 లక్నో ఒప్పందంలోనూ ముస్లింలీగ్ ను హిందూ-ముస్లింల ఐక్యత కొరకునూ పాటుపడ్డాడు. అంతేగాక అఖిలభారత హోంరూల్ లీగ్ లోనూ క్రియాశీలకంగా ఉన్నాడు.

iv. ఇతను రాజ్యాంగ సంస్కరణ ప్రణాళిక-పద్నాలుగు సూత్రాలు తయారుచేశాడు, దీని ప్రకారం ముస్లింల హక్కులు సంరక్షింపబడుతాయి. ముస్లింలీగ్ లోని అభిప్రాయభేదాలవలన ఈ ప్రతిపాదన సఫలం కాలేదు. దీనివలన జిన్నా దీర్ఘకాలం కొరకు లండన్ వెళ్ళిపోయాడు.

v. అనేక ముస్లిం నాయకులు, జిన్నాను బుజ్జగించి, 1934లో మరలా భారత్‌ను రప్పించుటలో సఫలీకృతులయ్యారు. భారత్ వచ్చిన జిన్నా ముస్లింలీగ్ ను ప్రక్షాళణా కార్యక్రమం చేపట్టాడు. లాహోర్ తీర్మానం ద్వారా తన "దేశ విభజన" కావాలి ముస్లింల కొరకు ప్రత్యేక దేశం కావాలి అనే పట్టును సాధించుకున్నాడు.

vi. 1946లో జరిగిన ఎన్నికలలో ముస్లింలీగ్ అనేక సీట్లను గెలుచుకున్నది. జిన్నా నేరు కార్యాచరణ ఉద్యమం చేపట్టాడు, ఈ ఉద్యమం ద్వారా పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందుటకు మార్గం

సుగమమయింది. ఆంగ్లేయుల విభజించు-పాలించు సూత్రాన్ని అమలు పరచుటలో జిన్నా ఒక పావుగా మారాడు.

vii. ఇందుకు విరుద్ధంగా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాందోళనలకు దిగారు, దక్షిణాసియాలో హింస ప్రజ్వరిల్లినది. దేశాన్ని పాలించుటకు, కాంగ్రెస్-ముస్లింలీగ్ లు ఏకం కాలేదు, కనీసం ఏక సూత్రముపైనా రాలేదు. ఇదే అదనుగా బ్రిటిష్ ప్రభుత్వం భారత్-పాకిస్తాన్ లకు స్వతంత్రాన్ని ప్రకటించింది. స్వాతంత్ర్యం పొందిన ఇరుదేశాలలో కాందిశీకులు ఇరువైపులా ఎక్కువయ్యారు, వీరి గృహసౌకర్యాలను కల్పించడంలో తన సాధారణ పాత్రను అమలులో పెట్టాడు.

క్రీడలు

టెస్టులకు కోహ్లి, వన్డేలకు ధోని. క్రికెట్ ఆస్ట్రేలియా దశాబ్దపు జట్లకు కెప్టెన్లుగా ఎంపిక :

i. 2010-2019 మధ్య దశాబ్ద కాలానికి క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ప్రకటించిన అత్యుత్తమ టెస్టు, వన్డే జట్లకు కెప్టెన్లుగా విరాట్ కోహ్లి, మహేంద్రసింగ్ ధోని ఎంపికయ్యారు.

ii. గత పదేళ్లలో అత్యధిక టెస్టు విజయాలందుకున్న ప్రపంచ కెప్టెన్ కోహ్లీనే. భారత టెస్టు చరిత్రలోనే అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గానూ అతను నిలిచాడు.

iii. ఈ రెండు జట్లలోనూ పాకిస్థాన్, వెస్టిండీస్ ఆటగాళ్లెవ్వరికీ చోటు దక్కకపోవడం గమనార్హం.

విరాట్ నం.1, బౌలర్ల ర్యాంకింగ్స్‌లో పాట్ కమ్మిన్స్ @ICC టెస్టు ర్యాంకింగ్స్ :

i. టీమ్ ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లి నంబర్‌వన్ టెస్టు బ్యాట్స్‌మన్‌గా ఈ ఏడాదిని ముగిస్తున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో 928 పాయింట్లతో అతడు అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. రెండో స్థానంలో ఉన్న స్టీవ్ స్మిత్ (911) కంటే అతడు 17 పాయింట్లతో ఆధిక్యతతో ఉన్నాడు.

ii. కేన్ విలియమ్సన్ (864) మూడో స్థానంలో ఉన్నాడు. పుజారా నాలుగో స్థానాన్ని నిలబెట్టుకోగా.. రహానె ఓ ర్యాంకును కోల్పోయి ఏడో స్థానానికి పడిపోయాడు.

iii. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో బుమ్రా ఆరో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా బౌలర్ పాట్ కమ్మిన్స్ అగ్రస్థానంలో ఉన్నారు.

iv. టెస్ట్ ఆల్ రౌండర్లలో రవీంద్ర జడేజా 2 వ స్థానంలో నిలిచాడు. వెస్టిండీస్ జాసన్ హోల్డర్ మొదటి స్థానంలో ఉన్నాడు.

v. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ 360 పాయింట్లతో మొదటి స్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా (216) రెండో స్థానంలో, పాకిస్థాన్ (80) మూడో స్థానంలో ఉన్నాయి.

>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<

✍ <u>కరెంట్ అఫైర్స్ 26 డిసెంబర్ 2019 Thursday</u> ✍

- Daily Current affairs prepared from Eenadu, The Hindu newspaper and from online current affair websites, Wikipedia etc..

జాతీయ వార్తలు

కల్కా-శిమ్లా మార్గంలో విస్టాడోమ్ రైలు :

i. కల్కా-శిమ్లా వారసత్వ మార్గంలో ఏడు అద్దాల బోగీలతో కూడిన విస్టాడోమ్ రైలుని భారతీయ రైల్వే ప్రారంభించింది. ఈ మార్గంలో నడిచే హిమ దర్శన్ రైలుకు గతంలో ఒక్కటే విస్టాడోమ్ బోగీ ఉండేది.

ii. పర్యాటకుల నుంచి అద్భుత స్పందన రావడంతో మొత్తం రైలుని విస్టాడోమ్ బోగీలతో నడుపుతున్నారు. ఈ మార్గంలో శిమ్లా వెళుతూ ప్రయాణికులు హిమపాతాన్ని, వర్షాన్ని పెద్దపెద్ద అద్దాల్లోంచి ప్రత్యక్షంగా తిలకిస్తూ మైమరచిపోవచ్చు. ప్రపంచంలోని అతికొద్ది వారసత్వ రైలు మార్గాల్లో కల్కా-శిమ్లా ఒకటి.

Centre promises free Wi-Fi to 48,000 villages till March 2020 :

Ravi Shankar Prasad

i. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్‌ను ప్రోత్సహించడానికి, టెలికాం మరియు ఐటి మంత్రి రవిశంకర్ ప్రసాద్ ప్రభుత్వ ప్రధాన భారత్‌నెట్ ప్రాజెక్టు ద్వారా అనుసంధానించబడిన సుమారు 48,000 గ్రామాలకు ఉచిత వై-ఫైను వాగ్దానం చేశారు.

ii. "ఇప్పటికే 1.3 లక్షల గ్రామ పంచాయతీలను భారత్ నెట్ ద్వారా అనుసంధానించాము. దీనిని 2.5 లక్షల గ్రామ పంచాయతీలకు తీసుకెళ్లడమే లక్ష్యం . భారత్ నెట్ సేవల వినియోగాన్ని ప్రోత్సహించడానికి, మేము అనుసంధానించబడిన అన్ని గ్రామాలలో ఉచితంగా మార్చి 2020 వరకు వై-ఫైని అందిస్తాము” అని మంత్రి అన్నారు.

iii. భారత్ నెట్ చొరవతో, మొత్తం 2.5 లక్షల గ్రామ పంచాయతీలను ఆప్టికల్ ఫైబర్ ద్వారా అనుసంధానించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు, సుమారు 48,000 గ్రామాలు భారత్ నెట్ ఉపయోగించి వైఫైకి అనుసంధానించబడ్డాయి.

Petroleum Minister unveils India’s first long distance CNG bus :

i. పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రి న్యూఢిల్లీ లో సిఎన్జి సిలిండర్లతో అమర్చిన భారతదేశపు మొదటి సుదూర సిఎన్జి బస్సును ఆవిష్కరించారు. ఇది ఒకసారి నింపితే 1000 కిలోమీటర్లు ప్రయాణించగలదు.

ii. మొదటి సుదూర అంతరాష్ట్ర సిఎన్‌జి బస్సు ఢిల్లీ నుండి డెహ్రాడూన్‌కు వెళ్తుంది. ఈ తరహా బస్సులు త్వరలో ఢిల్లీ నుంచి జైపూర్, చండీగఢ్ మరియు ఆగ్రా మధ్య నడుస్తాయి. ఈ ప్రాజెక్టును దేశంలోని అతిపెద్ద సిఎన్‌జి పంపిణీ సంస్థ ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ అమలు చేసింది.

iii. పెట్రోలియం, సహజవాయువు మంత్రి : ధర్మేంద్ర ప్రధాన్.

కేంద్ర ప్రభుత్వ కొత్త పథకాలు

'అటల్ భూ జల్' ప్రారంభం :

అటల్ భూజల్ యోజనను ప్రారంభించిన సందర్భంగా కరపత్రాన్ని విడుదల చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్, జలశక్తి మంత్రి గజేంద్రసింగ్

i. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో భూగర్భ జలాల సక్రమ వినియోగానికి ఉద్దేశించిన 'అటల్ భూ జల్ పథకం' (అటల్ జల్)ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించి ప్రసంగించారు.

ii. పాత కాలపు పద్ధతుల కారణంగా భూ గర్భ జలాలు వృథా అవుతున్నందున వాటికి స్వస్తి పలికి, సూక్ష్మ తరహా నీటిపారుదలవైపు మళ్లాలని సూచించారు.

iii. మహారాష్ట్ర, హరియాణా, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక- ఈ ఏడు రాష్ట్రాలకు చెందిన 78 జిల్లాల్లోని 8,300 గ్రామాల్లో భూగర్భ జలవనరులను పెంచడం ఈ పథకం ఆశయం.

iv. జల్ జీవన్ మిషన్ ద్వారా వచ్చే అయిదేళ్లలో గ్రామాల్లోని 15 కోట్ల ఇళ్లకు కొళాయిల ద్వారా తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రధాని తెలిపారు. ఈ పథకం అమలులో పంచాయతీలదే కీలకపాత్ర కానుందని మోదీ చెప్పారు.

తెలంగాణ వార్తలు

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ వయసు రెండేళ్ల పెంపు. 60 సంవత్సరాలకు పెంచుతూ దస్త్రంపై కేసీఆర్ సంతకం :

i. తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల సర్వీసును ప్రభుత్వం రెండేళ్లు పొడిగించింది. పదవీ విరమణ వయసును 58 నుంచి 60 ఏళ్లకు పెంచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దస్త్రంపై సంతకం చేశారు.

ii. ఆర్టీసీలో అధికారుల నుంచి శ్రామిక్ వరకు అన్ని స్థాయుల వారికి ఈ పెంపుదల వర్తిస్తుందని ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. పెంపుదల ఏ నెల, ఏ తేదీ నుంచి అమల్లోకి వస్తుందనేది ఉత్తర్వులు వెలువడ్డాకనే తెలుస్తుందని చెప్పారు.

రంగారెడ్డి జిల్లా యాచారం వద్ద ఔషధ నగరి :

i. తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా యాచారం వద్ద 19,333 ఎకరాల్లో నిర్మించనున్న ఔషధ నగరిలో కాలుష్య నియంత్రణ పనులను ముందుగానే చేపట్టాలని నిర్ణయించారు.

ii. ఈ పనులకు రూ.3500 కోట్ల వ్యయమవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. నిష్ఠ నిబంధనల ప్రకారం ఆ మొత్తంలో 50 శాతం ఇవ్వాలని కేంద్రాన్ని అభ్యర్థించింది. కేంద్ర సాయం అందకపోయినా రాష్ట్రమే ఈ పనులను చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది.

iii. సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్ సంస్థ ద్వారా అధ్యయనం చేయించి నివేదికను తయారు చేసింది. ఔషధనగరి ప్రారంభమయ్యాక రోజు 47 మిలియన్ లీటర్ల వృథా నీరు ఉంటుందని అంచనా.

iv. ఔషధనగరిలో రోజుకు 70 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని భావిస్తున్నారు.. ఇందులో 35 శాతం బయోమెడికల్ వ్యర్థాలుంటాయి. వీటి కోసం 1100 ఎకరాల్లో ఘనవ్యర్థాల శుద్ధి ప్లాంటును స్థాపిస్తారు.

Jango-Lingo deeksha from December 27

i. రాజ్ గోండ్ యొక్క నెల రోజుల జంగో-లింగో దీక్ష మరియు పూర్వ ఆదిలాబాద్ జిల్లాలోని ఇతర తెగలు డిసెంబర్ 27 న ఆదిలాబాద్ జిల్లాలోని ఉత్నూర్ మండలంలోని లక్సెట్టిపేటలోని జాంగో-లింగో దేవస్థానంలో ప్రారంభమవుతాయి.

ii. 21 రోజుల దీక్ష 2020 జనవరి 4 న అదే ఆలయం నుండి ప్రారంభమవుతుందని లక్సెట్టిపేటలోని జాంగో-లింగో దేవస్థానం కమిటీ తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ వార్తలు

Feasibility concerns dog 'YSR Adarsham'. The scheme designed for unemployed youth got the nod in October :

i. రాష్ట్ర క్యాబినెట్, అక్టోబర్లో జరిగిన సమావేశంలో, ఇసుక మరియు అవసరమైన వస్తువుల రవాణా కోసం నిరుద్యోగ యువత కోసం స్వయం ఉపాధి పథకం 'వైయస్ఆర్ ఆదర్శం'ను ప్రారంభించాలనే ప్రతిపాదనను క్లియర్ చేసింది.

ii. గిరిజన, మైనారిటీలు, కాపు, ఎస్సీలు, బీసీలతో సహా సంక్షేమ శాఖల ద్వారా ఈ పథకాన్ని అమలు చేయాలని, కనీసం 6 వేల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని కింద ప్రభుత్వం వాహనాలను కొనుగోలు చేయడానికి బ్యాంకు అనుసంధానం ద్వారా రుణాలు అందిస్తుంది.

Earliest Sanskrit inscription in South India found in A.P :

i. ఒక ముఖ్యమైన అన్వేషణలో, భారత పురావస్తు సర్వే యొక్క ఎపిగ్రాఫి బ్రాంచ్ సప్తమాత్రికా కల్ట్ కోసం ఇప్పటివరకు పురాతన ఎపిగ్రాఫిక్ ఆధారాలను కనుగొంది. దక్షిణ భారతదేశంలో కనుగొనబడిన తొలి సంస్కృత శాసనం కూడా ఇదే.

ii. సప్తమాత్రికులు హిందూ మతంలో ఆరాధించే ఏడుగురు ఆడ దేవతల సమూహం, ఆయా భార్యల శక్తిని వ్యక్తీకరిస్తుంది. ఈ శాసనం సంస్కృతంలో మరియు బ్రాహ్మి అక్షరాలలో ఉంది మరియు 207 A.D లో శాతవాహన రాజు విజయ చేత జారీ చేయబడింది. ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లాలోని చెబ్రోలు గ్రామంలో కనుగొన్నారు.

ఇతర రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాల వార్తలు

లఖ్‌నవూ లోక్‌భవన్ వద్ద వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరించిన నరేంద్ర మోదీ :

i. దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ 95వ జయంతి (December 25) సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో జరిగిన పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు.

ii. లోక్‌భవన్ వద్ద వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇక్కడ నిర్మించనున్న వాజ్‌పేయీ వైద్య కళాశాలకు శంకుస్థాపన చేశారు. వాజ్‌పేయీ సమాధి సదైవ్ అటల్ వద్ద ప్రార్థన సమావేశం జరిగింది.

ట్రాన్స్‌జెండర్లకు ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ వర్సిటీ :

i. ట్రాన్స్‌జెండర్ల కోసం ఉత్తర్‌ప్రదేశ్‌లోని కుశీనగర్ జిల్లాలో ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటుకానుంది. ఇక్కడ ఒకటో తరగతి నుంచి పీజీ, పీహెచ్‌డీ వరకు కూడా చదువుకోవచ్చు.

ii. అఖిల భారత ట్రాన్స్‌జెండర్ విద్యా సేవ ట్రస్ట్ ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయనుంది.

సైన్స్ అండ్ టెక్నాలజీ

బొగ్గు, పెట్రో ఇంధనాలతో ముప్పు :



i. ప్రపంచంలో ఇప్పటికీ బొగ్గు, పెట్రోలియం, గ్యాస్‌లతో ఉత్పత్తి చేస్తున్న ఇంధనాలనే ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటిని విపరీతంగా మండిస్తుండటంతో ఏటా 5,500 కోట్ల టన్నుల వరకు కర్బన ఉద్గారాలు వెలువడుతున్నాయి. ఫలితంగా భూగోళం వేడెక్కుతోంది. పర్యావరణం దెబ్బతింటోంది.

ii. వాతావరణంలో 1 డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత వృద్ధి చెందితే సముద్ర మట్టాలు 10 సెం.మీ. పెరుగుతాయి. ప్రజలకు మేలుచేసే 5% క్రిమి కీటకాలు కనుమరుగు అవుతాయి. ప్రపంచంలో తాగునీటి లభ్యత 4 నుంచి 9% తగ్గుతుంది.

iii. శిలాజ ఇంధనాల ఉత్పత్తి, వినియోగాన్ని తగ్గించాలి. తద్వారా ఆ ఇంధన వనరులపై ఒత్తిడి తగ్గుతుంది. సౌర ఫలకాల్ని ఏర్పాటుచేసుకుని.. సొంతంగా విద్యుత్తు తయారుచేసుకునే వారికి ప్రభుత్వాలు తగిన ప్రోత్సాహకాలు అందివ్వాలి.

iv. ఆస్ట్రేలియా, జర్మనీ, స్పెయిన్, పోర్చుగల్, ఫ్రాన్స్ దేశాల్లో సంప్రదాయ విద్యుత్తును మించి సౌరఉత్పత్తి అవుతోంది.

v. పవన విద్యుత్తు 98% స్వచ్ఛ, ఆధారపడదగ్గ ఇంధనం. గాలిమరల ఏర్పాటుకు మినహా నిర్వహణకు పెద్దగా ఖర్చు ఉండదు. ఈ విభాగంలో చైనా, అమెరికా, జర్మనీ, స్పెయిన్‌ల తర్వాత భారత్‌ది అయిదో స్థానం.

vi. పునరుత్పాదన రంగంలో జల విద్యుత్తుదీ కీలక పాత్రే. ప్రపంచంలో ఏటా 2700 టెరావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి అవుతోంది. మన దేశ మొత్తం విద్యుత్తు అవసరాల్లో 34% జల విద్యుత్తే తీరుస్తోంది.

vii. సూర్యునిపై హైడ్రోజన్ సంలీనం ద్వారా అపారశక్తి ఉత్పత్తి అవుతోంది. అదే తరహాలో భూమిపైనా శక్తిని ఉత్పత్తి చేసి, విద్యుత్తుగా మార్చేందుకు ప్రయోగాలు సాగుతున్నాయి.

ఆర్థిక అంశాలు

NITI member bats for 2 GST slabs :

Bigger picture: GST issues are much larger than merely asking for rates, according to Ramesh Chand.

i. Government think-tank NITI Aayog Member Ramesh Chand made a case for only two slabs under the Goods and Services Tax (GST) regime as against the current multiple slabs, and said rates should be revised annually, if required.

ii. The GST, which replaced almost all the indirect taxes, came into force on July 1, 2017 and the tax rates have been revised several times since then.

iii. Currently, there are four GST rate slabs — 5%, 12%, 18% and 28%. Several items fall in the exempt or nil duty category. Besides, cess is also levied on five goods.

iv. The GST Council, presided over by the Union Finance Minister and comprising State Finance Ministers, decides the rates for particular goods and services.

NTPC to invest ₹50,000 cr. for 10 GW solar capacity :

i. ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ దిగ్గజం ఎన్‌టిపిసి 2022 నాటికి 10 గిగావాట్ల సౌరశక్తి ఉత్పాదక సామర్థ్యాన్ని జోడించాలని యోచిస్తోంది, ఇది సుమారు 50,000 కోట్ల పెట్టుబడిని కలిగి ఉంటుంది, ప్రధానంగా గ్రీన్ బాండ్ల ద్వారా నిధులు సమకూరుతాయి.

ii. ప్రస్తుతం, ఎన్‌టిపిసి 920 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఏర్పాటు చేసింది, ఇది ప్రధానంగా సౌరశక్తిని కలిగి ఉంది. శిలాజ రహిత ఇంధనం లేదా పునరుత్పాదక ఇంధన సామర్థ్యంతో 2032 నాటికి 130 GW కంపెనీగా మారడానికి ఇది దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించింది.

iii. 2022 నాటికి 175 GW స్వచ్ఛమైన శక్తిని కలిగి ఉండాలనే భారతదేశం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని 10 GW సౌర శక్తి సామర్థ్యాన్ని జోడించే NTPC యొక్క ప్రణాళికలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

iv. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ ఇప్పటికే రియల్ టైమ్ విద్యుత్ మార్కెట్‌ను ఆమోదించింది, ఇది 2020 ఏప్రిల్ 1 నాటికి ప్రారంభమవుతుందని భావిస్తున్నారు. వినియోగదారులకు కావలసిన విద్యుత్ సరఫరాను పొందడానికి రోజుకు 48 అరగంట చొప్పున 48 సెషన్లు ఉంటాయి.

సదస్సులు

తీవ్రంగా నిరాశపర్చిన కాప్-25 సదస్సు 2019 @మ్యాడ్రిడ్ :

i. పుడమి పరిరక్షణలో ప్రపంచ దేశాలకు దిక్సూచీలా మారుతుందని ఆశించిన 'కాప్-25' సదస్సు ఉసూరుమనిపించింది. కర్బన ఉద్గారాల తగ్గింపు దిశగా స్పష్టమైన మార్గనిర్దేశనం చేయకుండానే ముగిసిపోయింది.

ii. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో స్పెయిన్ రాజధాని మ్యాడ్రిడ్ వేదికగా ఈ నెల్లోనే సదస్సు జరిగింది. భూతాపం పెరుగుదలను నియంత్రించి, మానవాళి భవిష్యత్తును పదిలం చేయడమే లక్ష్యంగా పారిస్ సదస్సు(2015)లో కుదిరిన ఒప్పందానికి మాడ్రిడ్ సదస్సు తుది రూపునిస్తుందని అంతా భావించారు.

iii. తాజా సదస్సులో పాల్గొనేందుకు దాదాపు 30 వేల మంది దౌత్యవేత్తలు, నిపుణులు, పర్యావరణ కార్యకర్తలు, ప్రముఖులకు అనుమతి లభించగా.. అందులో హై-ఆక్టేన్ శిలాజ ఇంధనాల లాబీయిస్టులే కొన్ని వందల మంది ఉన్నారు. ఆ ఇంధనం పర్యావరణానికి హాని కలిగించేది కావడం గమనార్హం.

iv. ప్రపంచంలో అత్యధికంగా కార్బన్ డై ఆక్సైడ్‌ను వాతావరణంలోకి విడుదల చేస్తున్న దేశం చైనా. తర్వాతి స్థానాల్లో వరుసగా అమెరికా, రష్యా, భారత్ ఉన్నాయి. తన తర్వాత ఉన్న మూడు దేశాలు సంయుక్తంగా వాతావరణంలోకి విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్‌తో పోలిస్తే ఒక్క చైనా ఉద్గారాలే ఎక్కువ.

v. ఈ నేపథ్యంలో 2030 కల్లా కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించుకుంటామంటూ పారిస్ ఒప్పంద సమయంలో చైనా స్వచ్ఛందంగా ముందుకు రావడం అందరికీ సంతోషం కలిగించింది. అయితే లక్ష్య సాధనకు సంబంధించి తాజా సదస్సులో చైనా మౌనం పాటించింది.

vi. ప్రపంచ ప్రయోజనాలతో పోలిస్తే స్వలాభాలకే కొన్ని దేశాలు ప్రాధాన్యమిస్తుండటం పర్యావరణ పరిరక్షణ చర్చలకు విఘాతం కలిగిస్తోంది. జాతీయవాదం, సొంత ఆర్థిక వ్యవస్థలను కాపాడుకునేందుకే అవి కృషి చేస్తున్నాయి. ఫ్రాన్స్, కొలంబియా, చిలీ, ఈక్వెడార్, ఈజిప్ట్ సహా పలు దేశాల్లో జీవన వ్యయం పెరగడంపై ఇప్పటికే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

vii. పారిస్ ఒప్పందం నుంచి అమెరికా తప్పుకుంటుందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండేళ్ల క్రితమే ప్రకటించారు. ఆ ప్రభావం తాజా సదస్సుపై స్పష్టంగా కనిపించింది. అమెరికాలో డెమోక్రాట్ల

ప్రభుత్వం ఆమోదం తెలిపిన పర్యావరణ ఒప్పందం నుంచి తప్పుకోవాలని రిపబ్లికన్ పాలకులు నిర్ణయించడం ఇది రెండోసారి. గతంలో క్యోటో ప్రోటోకాల్ విషయంలోనూ ఇలాగే జరిగింది.

viii. ప్రపంచ స్థాయి సదస్సు విజయవంతమవ్వాలంటే ఆతిథ్య దేశం నైపుణ్యాలు, సామర్థ్యాలు కీలకం. 2015 నాటి పారిస్ సదస్సులో పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రపంచ దేశాలు పలు కీలక నిర్ణయాలు తీసుకోవడంలో ఫ్రాన్స్ దౌత్యం ప్రధాన భూమిక పోషించింది. తాజా సదస్సులో అలాంటి పాత్ర పోషించడంలో స్పెయిన్ సఫలీకృతం కాలేకపోయింది.

ix. ప్రపంచవ్యాప్తంగా వెలువడుతున్న కార్బన్ డై ఆక్సైడ్ పరిమాణంలో చైనా వాటా 29%.

x. వచ్చే ఏడాది జరగనున్న 2020 కాప్ - 26 సదస్సుకు వేదిక : గ్లాస్గో (స్కాట్లాండ్)

Appointments

నాబార్డు డిప్యూటీ ఎండీగా చింతల గోవిందరాజులు

ii. గవర్నర్ ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. రాంచీలోని మొర్హాబాది మైదానంలో జరిగిన ఈ కార్యక్రమం భాజపా వ్యతిరేక పార్టీల ప్రదర్శనకు వేదికగా నిలిచింది.

iii. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అశోక్ గహ్లోత్, భూపేశ్ బఘేల్, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, డీఎంకే నేత ఎంకే స్టాలిన్, ఆయన సోదరి కణిమొళి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

iv. 44 ఏళ్ల హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. గతంలో ఆయన 2009-2013 మధ్య ఉప ముఖ్యమంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారు.

మళ్లీ తెరపైకి బెళగావి వివాదం :

i. మహారాష్ట్ర-కర్ణాటకల మధ్య దశాబ్దాలుగా నలుగుతున్న బెళగావి వివాదం మరోమారు తెరపైకి వచ్చింది. మరాఠీ భాష మాట్లాడేవారు అధికంగా ఉన్న బెళగావి తమదంటూ మహారాష్ట్ర వాదిస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతం కర్ణాటకలో ఓ జిల్లాగా ఉంది.

ii. కర్ణాటకలో ఉన్న మరాఠీ మాట్లాడే గ్రామాలను అన్నింటినీ మహారాష్ట్రలో కలపాలంటూ చాన్నాళ్లుగా ఉద్యమం చేస్తున్న మహారాష్ట్ర ఏకీకరణ సమితి(ఎంఈఎస్)పై కన్నడ సంస్థ ఒకటి ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో ఈ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది.

అంతర్జాతీయ వార్తలు

Cyclone Sarai batters Fiji :

i. Tropical Cyclone Sarai was moving slowly away from Fiji, leaving two people dead and more than 2,500 needing emergency shelter.

ii. The cyclone damaged houses, crops and trees, cut power and forced the cancellation of several flights, stranding holidaymakers visiting the island nation, which is a major tourist draw.

సైన్స్ అండ్ టెక్నాలజీ

గగనయాన్‌కు రవ్వుర్కెలా ఉక్కు :

i. గగనతలంలోకి సొంతంగా వ్యోమగాములను పంపడమే లక్ష్యంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'గగనయాన్' ప్రాజెక్టులో రవ్వుర్కెలా ఉక్కు కర్మాగారం (ఆర్ ఎస్‌పీ) ఉక్కును వినియోగించనున్నారు.

ii. ఇందుకోసం తొలి దశలో భాగంగా 30.5 టన్నుల మరాజింగ్ ఉక్కు పలకలను ఆర్‌ఎస్‌పీ పంపించింది. మరాజింగ్ ఉక్కు చాలా ప్రత్యేకమైనది. అందులో నికెల్, కోబాల్ట్, మాలిబ్డినమ్, టైటానియం, అల్యూమినియం కలిసి ఉంటాయి.

iii. సాధారణంగా ఉక్కుకు దృఢత్వం పెరిగేకొద్దీ దానిలో సాగే గుణం తగ్గుతుంది. మరాజింగ్ ఉక్కు అందుకు భిన్నమైనది. అది చాలా దృఢంగా ఉన్నప్పటికీ సాగే గుణమూ ఉంటుంది.

Defence News

అమ్ములపొదిలో మరో 24 జలాంతర్గాములు :

i. నీటి లోలోతుల్లో పోరాట సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా మరో 24 జలాంతర్గాములను అమ్ములపొదిలో చేర్చుకోవాలని భారత నౌకాదళం ప్రణాళికలు రచిస్తోంది. కొత్తగా నిర్మించే ఈ జలాంతర్గాముల్లో 6 అణ్వస్త్ర సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

ii. ప్రస్తుతం తమ దగ్గర 15 సంప్రదాయ జలాంతర్గాములు, 2 అణు జలాంతర్గాములు (ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ చక్ర) ఉన్నట్లు తెలిపింది. ఐఎన్ఎస్ చక్రను రష్యా నుంచి లీజుకు తీసుకొని నడిపిస్తున్నట్లు వెల్లడించింది.

ఆర్థిక అంశాలు

SBI to implement OTP-based ATM cash withdrawals from January 1 2020 :

i. State Bank of India will introduce One Time Password (OTP)-based ATM cash withdrawals. The step has been taken to reduce the occurrences of unauthorised transactions happening at ATMs.

ii. SBI will introduce one-time password for every cash withdrawal of Rs 10,000 and above between 8 am and 8 pm. The OTP-based cash withdrawal will be effective from January 1, 2020 across all SBI ATMs.

iii. When an SBI cardholder will enter the amount of cash he/she wishes to withdraw, a screen will appear asking for the OTP. The customer will then have to put the OTP that the bank will send to the registered mobile number.

iv. OTP is a system-generated string of numeric characters that allow users to make a single transaction. The facility will not be applicable at other banks' ATM as this functionality has not been developed in National Financial Switch (NFS).

Mastercard signs agreement to acquire RiskReckon :

i. Mastercard has announced an agreement to acquire RiskRecon. RiskRecon is one of the leading providers of data analytics solutions and artificial intelligence focused on cyber-risk and security and offering solutions to mitigate cyber risks faced by the companies.

ii. The acquisition would enhance the cyber-security systems for MasterCard which offers payment processing services on a global scale.

Persons in news

జాతీయ గిరిజన కమిషన్ ఛైర్మన్ - డాక్టర్ నంద్‌కుమార్‌సాయి

సింగరేణి సంస్థ ఎండీ - శ్రీధర్ (సింగరేణిలో కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతం)

దాల్ సరస్సు – శ్రీనగర్

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి - రమేశ్ పోఖ్రియాల్

<u>చెస్‌దేశపు యువరాణి కోనేరు హంపి :</u>

i. 15 ఏళ్లకే గ్రాండ్‌మాస్టర్ హోదా.. అత్యంత పిన్న వయసులో ఆ ఘనత సాధించిన అమ్మాయిగా ప్రపంచ రికార్డు.. పదేళ్ల వయసులో ప్రపంచ యూత్ చెస్‌లో మూడు స్వర్ణాలతో సంచలనం.

ii. జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్.. 2600కు పైగా ఎలో రేటింగ్ సాధించిన తొలి భారత మహిళా క్రీడాకారిణిగా ఘనత.. ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం.

iii. 1997లో ప్రపంచ యూత్ చెస్‌లో ఒకేసారి అండర్-10, 12, 14 విభాగాల్లో స్వర్ణాలు గెలవడంతో పదేళ్ల హంపి పేరు మార్మోగింది. ఆ తర్వాత దిగ్గజ క్రీడాకారిణి జుడిత్ పోల్గర్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొడుతూ అత్యంత పిన్న వయసులో (15 ఏళ్ల 67 రోజులు) గ్రాండ్‌మాస్టరైన మహిళా క్రీడాకారిణిగా 2002లో రికార్డు నెలకొల్పాక హంపి స్థాయి ఏంటో మరోసారి అందరికీ అర్థమైంది.

iv. ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో హంపి ఎలాంటి అంచనాల్లేకుండా బరిలోకి దిగింది. టైబ్రేక్ లో ఉత్కంఠను అధిగమించి టైటిల్ సొంతం చేసుకుంది. మెరుగైన టేబ్రేక్ స్కోరు ఆధారంగా లీ టింగ్ జీ (చైనా), హంపి తొలి రెండు స్థానాలు సాధించారు.

v. హంపికి ఇది ఓవరాల్‌గా ఐదో ప్రపంచ పతకం. గతంలో మూడు ప్రపంచ యూత్ స్వర్ణాలు (1997, 1998, 2000) గెలిచిన ఆమె.. 2015లో ప్రపంచ టీమ్ కాంస్యాన్ని సొంతం చేసుకుంది. తాజాగా ప్రపంచ ర్యాపిడ్ స్వర్ణం హంపి వశమైంది.

నిజామాబాద్ నిప్పు కణిక 'నిఖత్ జరీన్' :

i. ఢీ కొంటే కొండనే ఢీ కొనాలి.నిఖత్ జరీన్ అదే చేసింది.మేరీకోమ్‌తో తలపడింది. మేరీకోమ్‌ను నేరుగా టోక్యో ఒలింపిక్స్‌కు పంపించాలని బాక్సింగ్ సంఘం ప్రయత్నించినప్పుడు ట్రయల్స్ పెట్టాల్సిందేనని పట్టుబట్టింది. తనకు అన్యాయం జరుగుతోందని ఆమె కేంద్ర క్రీడామంత్రికే లేఖ రాసింది. ట్రయల్స్ పెట్టించింది.

ii. ఫైనల్స్‌లో మేరీకోమ్ చేతిలో నిఖత్ ఓడిపోయుండొచ్చు కానీ ఆమె ధైర్యాన్ని మాజీ క్రీడాకారులు, క్రీడా విశ్లేషకులు మెచ్చుకున్నారు. అభినవ్ బింద్రా లాంటి దిగ్గజ షూటర్ ఆమెకు అండగా నిలిచాడు. కరణం మల్లీశ్వరి కూడా సమర్థించింది.

iii. నిజానికి 23 ఏళ్ళ నిఖత్..ముందు బాక్సర్ కాదు...అథ్లెట్.. ఇప్పుడు ఆమె ఖాతాలో ప్రపంచ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్, ప్రపంచ యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ లాంటి ప్రతిష్ఠాత్మక టైటిళ్లున్నాయి.

Christina Koch records longest single spaceflight by woman :

i. NASA Astronaut Christina Koch has created a record for the longest single spaceflight by a woman. She has surpassed the earlier record of 288 days in space which was previously established by NASA astronaut Peggy Whitson in 2017.

ii. She would return to Earth in February 2020. Till then, she would have spent more than 300 days in the space. She is onboard the International Space Station since 14th March 2019.

iii. The world record for the single longest mission by any space explorer whether man or woman, is held by cosmonaut Valery Polyakov, who spent 438 consecutive days on board Russia's former space station Mir from January 1994 to March 1995.

Reports/Ranks/Records

దేశవ్యాప్తంగా తగ్గుతున్న ఆడపిల్లల జననాలు. లింగ నిష్పత్తిలో పంజాబ్, గుజరాత్‌లకు అథమ స్థానం. మొదటి స్థానంలో ఉన్న అరుణాచల్‌ప్రదేశ్ :

i. తెలుగు రాష్ట్రాల్లో ఆదర్శంగా జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా. ఇక్కడ మాత్రమే ఆడ శిశువుల జననాలు ఎక్కువ.

ii. రాష్ట్రాల వారీగా లింగ నిష్పత్తిలో తెలంగాణ 20, ఏపీ 11వ స్థానంలో ఉన్నాయి.



iii. దేశంలో అమ్మాయిల జననాలు నానాటికీ తగ్గుతున్నాయి. ఒక్క అరుణాచల్‌ప్రదేశ్ మినహా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉంది. ప్రతి వెయ్యి మంది అబ్బాయిలకు, ఎంత మంది అమ్మాయిలు పుట్టారనే సంఖ్యను 'లింగ నిష్పత్తి'గా పిలుస్తారు.

iv. దేశ వ్యాప్తంగా 2017 జనవరి ఒకటి నుంచి డిసెంబరు 31 వరకూ నమోదైన జననాల ప్రకారం మొదటి స్థానంలో ఉన్న అరుణాచల్‌ప్రదేశ్‌లో లింగ నిష్పత్తి 1047 ఉండగా..రెండో స్థానంలో ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో 78 తగ్గి 968గా నమోదైంది.

v. జాబితాలో ఆఖరున ఉన్న పంజాబ్ రాష్ట్రంలో ప్రతి వెయ్యి మంది బాలురకు కేవలం 890 మంది అమ్మాయిలే పుట్టగా, చివర నుంచి రెండో స్థానంలో ఉన్న గుజరాత్‌లో 898 మందే ఉన్నారు.

vi. తెలంగాణ రాష్ట్రంలో మారుమూలన ఉన్న జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా ఈ విషయంలో తెలుగు రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంది. గిరిజన గ్రామాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో 4,962 మంది

బాలురుకు, 4,994 మంది బాలికలున్నారు. ఇలా ఆడపిల్లల సంఖ్య ఎక్కువగా జిల్లాలు తెలుగు రాష్ట్రాల్లో ఒక్కటీ లేదు.

తెలంగాణలో 2017లో జిల్లావారీగా బాలురు, బాలికల జననాలు

జిల్లా	బాలురు	బాలికలు
జయశంకర్ భూపాల్‌పల్లి	4962	4994
ఆదిలాబాద్	10552	10203
కుమురంభీం	2484	2325
జోగులాంబ గద్వాల	6101	5387
జగిత్యాల	8168	7224
జనగామ	1341	1190
కామారెడ్డి	9165	8829
కరీంనగర్	9505	8589
ఖమ్మం	10675	10017
భద్రాద్రి కొత్తగూడెం	6296	5416
మహబూబ్‌నగర్	11683	10834
మంచిర్యాల	5703	5208
మెదక్	4666	4133
మేడ్చల్	1491	1299
నాగర్‌కర్నూల్	3889	3633
నల్గొండ	10315	8145
నిర్మల్	10510	9928
నిజామాబాద్	17613	16103
పెద్దపల్లి	6422	5899
సంగారెడ్డి	13134	12201
రంగారెడ్డి	6477	5914
సిద్దిపేట	8610	8233
రాజన్న సిరిసిల్ల	3532	3275
సూర్యాపేట	7881	7041
వికారాబాద్	11117	10014
వనపర్తి	1809	1783
వరంగల్ గ్రామీణం	2430	1984
వరంగల్ అర్బన్	17397	15013
యాదాద్రి భువనగిరి	7182	6641
హైదరాబాద్	97962	90495

ఆహార భద్రతలో భారత్ 76వ స్థానం. వ్యవసాయాన్ని పండగ చేద్దాం :

i. దేశంలో 1995 నుంచి 3 లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గణాంకాలు చెబుతున్నాయి. ఒక్క మహారాష్ట్రలోనే 2014లో 60 వేల మంది రైతులు అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలు చేసుకున్నారు.

ii. దేశంలో ఇప్పటికీ 50 శాతానికి పైగా కుటుంబాలకు వ్యవసాయమే జీవనాధారం. ఆర్థిక సర్వే ప్రకారం 17 రాష్ట్రాల్లో సగటున వ్యవసాయ కుటుంబ వార్షిక ఆదాయం రూ.20 వేలు మాత్రమే.

iii. దేశంలో ఏటా మూడో వంతు సాగు భూముల్లో విపత్తులు, అతివృష్టి, అనావృష్టితో పంట నష్టపోవడం సర్వసాధారణంగా మారింది. దేశవ్యాప్తంగా రసాయన ఎరువులను అవసరానికి మించి వినియోగిస్తున్నారు. అతి వాడకం వల్ల భూసారమూ క్షీణిస్తోంది.

iv. పలు పంటల సాగు విస్తీర్ణం పరంగా భారత్ ప్రపంచంలో రెండు, మూడు స్థానాల్లో ఉన్నా... ఉత్పాదకతలో చాలా వెనకబడి ఉంది. వరి పంటకు సంబంధించి ఎకరాకు సరాసరిన 20 క్వింటాళ్ల దిగుబడి సాధించాలని నీతిఆయోగ్ లక్ష్యంగా ప్రకటించింది. ప్రస్తుతం ఎకరాకు సగటున 10 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే సాధిస్తున్నాం.

v. ఆహార భద్రతలో 113దేశాల్లో భారత్‌ది 76వ స్థానం.

2026కి భారత్ జర్మనీని అధిగమిస్తుంది. సీఈబీఆర్ నివేదిక :

i. 2026 నాటికి భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ఒక నివేదిక అంచనా వేసింది. ఈ క్రమంలో జర్మనీని వెనక్కి నెడుతుందని, ఇక 2034కి జపాన్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని బ్రిటన్‌కు చెందిన సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ బిజినెస్ రీసెర్చ్ (సీఈబీఆర్) తెలిపింది.

ii. ఇక భారత జీడీపీ 2026కి 5 లక్షల కోట్ల డాలర్లు (దాదాపు రూ.350 లక్షల కోట్లు)కు చేరొచ్చని, ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాన్ని చేరడానికి అదనంగా రెండేళ్లు పడుతుందని అభిప్రాయపడింది. 2019లో బ్రిటన్, ఫ్రాన్స్‌లను వెనక్కి నెట్టి భారత్ అయిదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది.

అవార్డులు

Veteran actor Amitabh Bachchan presented with 2018 Dada Saheb Phalke Award :

Thespian's day: President Ram Nath Kovind presenting the Dada Saheb Phalke Award for 2018 to actor Amitabh Bachchan in New Delhi on Sunday. Mr. Bachchan said he was looking forward to doing more work in the future.

i. Dada Saheb Phalke Award recipient and megastar Amitabh Bachchan, who was presented the award by President Ram Nath Kovind here at Rashtrapati Bhawan in a special ceremony, quipped that initially when he was announced as the 2018 recipient.

ii. The Bollywood veteran thanked the government, the I&B Ministry and the jury members of the National Film Awards for naming him the Dada Saheb Phalke Award recipient.

మరణాలు

పెజావర మఠాధిపతి విశ్వేశతీర్థ అస్తమయం :

i. మఠాలను సమాజసేవ వైపు మళ్లించిన పెజావర మఠాధిపతి స్వామి విశ్వేశతీర్థ (89) తుదిశ్వాస విడిచారు. కొన్నిరోజులుగా శ్వాస సంబంధ, న్యూమోనియా వ్యాధులకు మణిపాల్‌లోని కస్తూరిబా ఆసుపత్రిలో చికిత్స పొందారు.

ii. మఠాధిపతి మృతికి సంతాపసూచకంగా కర్ణాటకలో మూడురోజులు సంతాపదినాలుగా ముఖ్యమంత్రి యడియూరప్ప ప్రకటించారు.

iii. పెజావర మఠానికి 33వ అధిపతిగా ఏడు దశాబ్దాలు కొనసాగిన విశ్వేశతీర్థ శ్రీకృష్ణుడి సేవకు ఉపకరించే 'పర్యాయ పీఠాధిపతి'గా ఐదుసార్లు వ్యవహరించారు. అయోధ్యలో శ్రీరాముడి ఆలయాన్ని నిర్మించి.. అందులో ఓ రోజైనా పూజలు చేయాలనే సంకల్పం నెరవేరకుండానే కృష్ణైక్యం చెందారు.

క్రీడలు

Siddle quits internationals :

Peter Siddle.

i. Veteran Australian bowler Peter Siddle announced his international retirement on Sunday after a 67-Test career, with national coach Justin Langer praising him as giving his "heart and soul" to the team.

ii. The 35-year-old had been called up to the second Test squad in Melbourne but was not selected in the side to face New Zealand and decided to call it quits.

>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<

✍ కరెంట్ అఫైర్స్ 31 డిసెంబర్ 2019 Tuesday ✍

- Daily Current affairs prepared from Eenadu, The Hindu newspaper and from online current affair websites, Wikipedia etc..

జాతీయ వార్తలు

సెల్‌ఫోన్ పోయిందా.. పట్టేయొచ్చు. దిల్లీలో వెబ్‌పోర్టల్ ప్రారంభం. దేశవ్యాప్తంగా 2020లో విస్తరణ :

i. పోగొట్టుకున్న, అపహరణకు గురైన సెల్‌ఫోన్ ఎక్కడుందో కనిపెట్టేందుకు, పనిచేయకుండా చూసేందుకు ప్రత్యేక పోర్టల్ సేవలను ప్రభుత్వం విస్తరిస్తోంది. గత సెప్టెంబరులో ముంబయిలో ఈ సేవ ఆరంభం కాగా, ఇప్పుడు దేశ రాజధాని దిల్లీ ప్రాంతానికి విస్తరించారు.

ii. 2020లో దేశవ్యాప్తంగా ఈ సేవలను విస్తరించాలన్నది ప్రభుత్వ ప్రణాళిక. దిల్లీలోని మొబైల్ చందాదారులు www.ceir.gov.in (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్‌ను ఇందుకోసం ఆశ్రయించాలి.

iii. ప్రతి సెల్‌ఫోన్‌కు ఉండే ఐఎంఈఐ (ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ) సంఖ్యను, ఫోన్ పోయిందని పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు వివరాలు, వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలను ఈ పోర్టల్‌లో నమోదు చేస్తే, అన్ని టెలికాం నెట్‌వర్క్‌ల పరిధిలో ఆ ఫోన్ పనిచేయకుండా నిరోధిస్తారు.

iv. సెల్‌ఫోన్‌లో వేరే సిమ్‌కార్డు వేసి, ఎక్కడ వాడినా తెలిసిపోతుంది. పోలీసులు వెంటనే ఆచూకీ కనిపెట్టడం వీలవుతుందని టెలికాం మంత్రి రవిశంకర్ ప్రసాద్ చెప్పారు.

v. ప్రయోగాత్మక సేవల కోసం హువావె సహా అన్ని సంస్థలకూ 5జీ స్పెక్ట్రమ్‌ను ప్రభుత్వం కేటాయించనుంది.

CACS & e-BCAS launched to enhance security & ease of doing at airports :

i. Minister of State (I/C) for Civil Aviation launched the Biometric enabled Centralised Access Control System (CACS) and 'e-BCAS Project Training Module'.

ii. The two projects aims to enhance security and ease of doing business at airports. The CACS project is aimed to digitize the employee movement process at the airports. This multi-layered security system encompasses the uniqueness of the Airport Entry Permit (AEP) users, biometric authentication in addition to PIN-based identity verification through contactless smart card technology.

iii. The 'e-BCAS' project envisaged to achieve a "paperless office" under e-Governance initiative of Government of India. The 'e-BCAS Project: Training Module' aims to switch from manual process of training to digital platform. The objective of the e-BCAS project is to make all the activities in the BCAS transparent, user-friendly, and efficient. It also intends to provide an ease of doing business with the stakeholders.

తెలంగాణ వార్తలు

హాజరు సంవత్సరంగా ‘2020’ : విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి

i. హాజరు సంవత్సరంగా ‘2020’ని ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బి.జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు.

ii. ప్రస్తుతం తెలంగాణలో 60-70 శాతంగా ఉన్న విద్యార్థుల హాజరును వచ్చే ఏడాదిలో 90 శాతానికి పెంచేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు కృషి చేయాలన్నారు.

‘ఆపరేషన్ స్మైల్’ ఆరోదశ కార్యక్రమం వచ్చే జనవరి 1 నుంచి :

ఆపరేషన్లు ప్రారంభించిన తర్వాత ఇదీ పరిస్థితి

కార్యక్రమం	సమయం	రక్షిత చిన్నారులు	తల్లిదండ్రుల చెంతకు చేరినవారు	రక్షిత గృహాల్లో ఉన్న వారు
ఆపరేషన్ స్మైల్-1	జనవరి-2015	2,552	1,619	933
ఆపరేషన్ ముస్కాన్-1	జులై-2015	2,729	1,108	1,621
ఆపరేషన్ స్మైల్-2	జనవరి-2016	5,531	2,966	2,565
ఆపరేషన్ ముస్కాన్-2	జులై-2016	2,628	1,210	1,418
ఆపరేషన్ స్మైల్-3	జనవరి-2017	4,374	1,502	2,872
ఆపరేషన్ ముస్కాన్-3	జులై-2017	2,572	999	1,573
ఆపరేషన్ స్మైల్-4	జనవరి-2018	2,611	1,676	935
ఆపరేషన్ ముస్కాన్-4	జులై-2018	3,408	1,814	1,594
ఆపరేషన్ స్మైల్-5	జనవరి-2019	2,119	1,303	816
ఆపరేషన్ ముస్కాన్-5	జులై-2019	4,097	1,701	2,396

i. తప్పిపోయిన పిల్లల్ని గుర్తించి వారిని తల్లిదండ్రుల వద్దకు చేర్చడమే లక్ష్యంగా చేపట్టిన ‘ఆపరేషన్ స్మైల్’ ఆరోదశ కార్యక్రమం వచ్చే జనవరి ఒకటి నుంచి నెలంతా చేపడుతున్నట్లు డీజీపీ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది.

ii. పోలీసుశాఖతో పాటు మహిళా శిశుసంక్షేమ, కార్మిక, వైద్య, విద్యా, రెవెన్యూ, క్రీడాశాఖలతో పాటు స్వచ్ఛంద సేవాసంస్థలు, బాలల సంరక్షణ కమిటీలు ఇందులో భాగస్వాములవుతాయని వివరించారు.

iii. ఆపరేషన్ల సందర్భంగా తనిఖీ బృందాలు చిన్నారుల ఆచూకీ కనుగొనేందుకు 'దర్పణ్' యాప్ సహకారం తీసుకుంటున్నారు. ఈ యాప్‌లో దేశవ్యాప్తంగా చిన్నారుల అదృశ్యం ఘటనల్లో నమోదైన కేసులకు సంబంధించి డేటాబేస్ నిక్షిప్తమై ఉంటుంది.

iv. తప్పిపోయిన చిన్నారుల్ని గుర్తించడంతో పాటు పనిస్థలాల నుంచి బాలకార్మికులకు విముక్తి కలిగించి తల్లిదండ్రుల చెంతకు చేర్చేందుకు ఉద్దేశించిన కార్యక్రమాల వల్ల ఫలితం ఆశించిన స్థాయిలో ఉండటంలేదు.

v. దేశవ్యాప్తంగా ఏటా జనవరి, జులైల్లో 'ఆపరేషన్ స్మైల్', 'ఆపరేషన్ ముస్కాన్' కార్యక్రమాలను ప్రత్యేక బృందాలు నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో గుర్తిస్తున్న చిన్నారులకు సంబంధించి సరైన వివరాలు లేక సగం మంది రక్షిత గృహాల్లోనే ఉండిపోవాల్సి వస్తోంది.

రాజకీయ వార్తలు

మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ. ఉపముఖ్యమంత్రిగా అజిత్ పవార్. కేబినెట్‌లోకి ఆదిత్య ఠాక్రే :

ఎన్సీపీ నేత అజిత్ పవార్, ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేల పరస్పర అభివాదం
* మంత్రిగా ప్రమాణం చేయడానికి వెళుతూ నమస్కరిస్తున్న ఆదిత్య ఠాక్రే

i. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే మంత్రివర్గాన్ని విస్తరించారు. కొత్తగా 26 మంది కేబినెట్ మంత్రులు, 10 మంది సహాయ మంత్రులను తీసుకున్నారు. శాసనసభ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ భగత్ సింగ్ కోశ్యారీ వీరి చేత ప్రమాణం చేయించారు.

ii. ఎన్సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రిగా, ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు ఆదిత్య (29) కేబినెట్ మంత్రిగా, మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ (కాంగ్రెస్) మంత్రిగా ప్రమాణం చేశారు. దీంతో ముఖ్యమంత్రితో కలిసి మొత్తం మంత్రుల సంఖ్య 43కు పెరిగింది.

iii. ఎన్సీపీ తరఫున 12 మంది కేబినెట్ మంత్రులు, నలుగురు సహాయ మంత్రులు; శివసేన పక్షాన 10 మంది కేబినెట్, నలుగురు సహాయ మంత్రులు; కాంగ్రెస్ తరఫున 10 మంది కేబినెట్, ఇద్దరు సహాయ మంత్రులు మంత్రివర్గంలో ఉన్నారు.

Defence News

నౌకాదళ స్థావరాల్లో స్మార్ట్‌ఫోన్లపై నిషేధం :

i. నౌకాదళ స్థావరాల్లో తమ సిబ్బంది స్మార్ట్‌ఫోన్లను, సామాజిక మాధ్యమాలను వినియోగించరాదని భారత నౌకాదళం ఆదేశించింది. ఇటీవల విశాఖలోని తూర్పు నౌకాదళానికి చెందిన ముగ్గురు నావికులు సహా మొత్తం ఏడుగురు నౌకాదళ సిబ్బంది కీలకమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ఇతర దేశాలకు చేరవేస్తూ పట్టుబడిన విషయం తెలిసిందే.

ii. సున్నితమైన సమాచారాన్ని రాబట్టేందుకు వలపు వల విసురుతున్న 150 తప్పుడు సామాజిక మాధ్యమ ఖాతాలపై అప్రమత్తంగా ఉండాల్సిందిగా భారత సైన్యం గత నెలలో తమ అధికారులకు సూచించింది.

ఆర్థిక అంశాలు

ఎస్‌బీఐ రుణ రేట్ల తగ్గింపు. జనవరి 1 నుంచి అమల్లోకి :

i. ఎక్స్‌టెర్నల్ బెంచ్‌మార్క్ ఆధారిత రేటు (EBR)ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) తగ్గించింది. వార్షికంగా 8.05 శాతంగా ఉన్న రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 7.80 శాతం చేసింది. కొత్త రేట్లు జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

ii. ఈ ఏడాది జులై 1 నుంచి ఎస్‌బీఐ చలన రేటు ఆధారిత గృహ రుణాలను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అక్టోబరు 1 నుంచి గృహ, రిటైల్, ఎంఎస్‌ఎంఈ రుణాలకు ఎక్స్‌టెర్నల్ బెంచ్‌మార్క్‌గా ఎస్‌బీఐ రెపో రేటును అమలు చేసింది.

ఇండియన్ బ్యాంక్ ఎంసీఎల్‌ఆర్ మార్పు:

i. జనవరి 3 నుంచి నిధులపై వ్యయానికి అనుగుణంగా రుణాలపై వడ్డీ రేటు (MCLR)ను సవరించనున్నట్లు ఇండియన్ బ్యాంక్ తెలిపింది. ఒక రోజు రుణాలపై ఎంసీఎల్‌ఆర్‌ను 7.95 శాతం నుంచి 7.90 శాతానికి తగ్గించింది.

RBI buys ₹10,000 crore worth government securities via OMO :

i. In its second special open market operation (OMO), the Reserve Bank of India on Monday bought ₹10,000 crore of long-term government securities and sold ₹8,501 crore of three short-term bonds.

ii. The RBI offered to sell four government securities — 6.65% GS 2020; 7.8% GS 2020; 8.27% GS 2020 and 8.12% GS 2020 through the OMO sale.

iii. Separately, the RBI also proposed a reduction in the loan amount an urban co-operative bank can lend to a single entity and a group of borrowers to 10% and 25%, respectively, with an aim to prevent occurrences as with PMC Bank, caused by large exposures to one group.

iv. Currently, urban co-operative banks are permitted to have exposures up to 15% and 40% of their capital funds to a single borrower and a group of borrowers, respectively.

v. Punjab and Maharashtra Co-operative Bank collapsed because of its huge exposure totalling ₹6,226.01 crore to Housing Development and Infrastructure Ltd Group firms.

Finance Minister launches an e-auction platform "eBkray"

- Finance Minister has launched an e-auction platform "eBkray". The platform will enable online auction of attached assets by banks. The platform provides navigational links to all PSB e-auction sites, property search feature.

- It also presents single-window access to information on properties up for e-auction, comparison of similar properties, and also contains videos and photographs of the uploaded properties.
- Indian Banks Auctions Mortgaged Properties Information (IBAPI) portal is an initiative of Indian Banks Association under the policy of the Department of Financial Services, Ministry of Finance was launched to provide a platform to give details of mortgaged properties to be auctioned online by Banks, starting with PSBs.

HDFC Life partners with Paytm to expand its distribution :

- HDFC Life Insurance has partnered with Paytm to expand its distribution. The partnership is aimed to enable customers of Paytm to purchase insurance products from HDFC Life. HDFC Life Insurance is constantly exploring opportunities to create and sustain new partnerships to strengthen its distribution network.
- With the partnership, HDFC Life Insurance aims to increase insurance penetration in India and to simplify the customers experience right from the purchase to the claim process.

Appointments

త్రిదళాధిపతిగా బిపిన్ రావత్. దేశ తొలి సీడీఎస్‌గా నియామకం. రక్షణ సంస్కరణల దిశగా ముందడుగు :

i. దశాబ్దాల నిరీక్షణ తర్వాత దేశ రక్షణ రంగంలో కీలక సంస్కరణ చోటుచేసుకుంది. దేశ తొలి త్రిదళాధిపతి (సీడీఎస్)గా జనరల్ బిపిన్ రావత్ నియమితులయ్యారు. December 31 నుంచి ఈ నియామకం అమల్లోకి వస్తుంది.

ii. మూడేళ్ల పాటు ఈ పదవిలో ఉంటారు. గరిష్ఠంగా 65 ఏళ్లు వచ్చేవరకూ సీడీఎస్ తన పదవిలో కొనసాగే వీలు కలిగింది.1999లో కార్గిల్ యుద్ధం అనంతరం దేశ రక్షణ విధానాల్లో లోపాలను పరిశీలించేందుకు ఏర్పడ్డ అత్యున్నత స్థాయి కమిటీ సూచనల మేరకు సీడీఎస్ పదవి తెరపైకి వచ్చింది.

iii. త్రివిధ దళాలకు సంబంధించిన అన్ని అంశాలపై రక్షణ మంత్రికి ఏకైక సలహాదారుగా సీడీఎస్ వ్యవహరిస్తారు. ఆయనకు సైనిక పరమైన అధికారాలు ఉండవు.

iv. 2016 డిసెంబర్ 31న సైన్యాధిపతిగా బాధ్యతలు చేపట్టిన రావత్.. మూడేళ్ల పాటు ఆ పదవిలో పనిచేశారు. ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం సైన్యాధిపతి ఆ పదవిలో మూడేళ్లు కానీ 62 ఏళ్లు వచ్చే వరకూ కానీ ఉండొచ్చు. రావత్‌కు ఇంకా 62 ఏళ్లు నిండనప్పటికీ సైన్యాధిపతిగా బాధ్యతలు చేపట్టి మూడేళ్లు పూర్తయిన నేపథ్యంలో డిసెంబర్ 31న పదవీ విరమణ చేస్తున్నారు.

రావత్ స్థానంలో సైన్యాధిపతిగా మనోజ్ ముకుంద్ నరవణే :

i. రావత్ స్థానంలో సైన్యాధిపతిగా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవణే డిసెంబర్ 31న బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఆయన సైనిక దళాల ఉప అధిపతిగా వ్యవహరిస్తున్నారు.

Umesh Sinha gets extension :

Umesh Sinha

i. Umesh Sinha, Deputy Election Commissioner in the Election Commission of India, who was set to retire on December 31, was on Monday given a one-year extension by the Appointments Committee.

ii. The Cabinet Committee approved the re-employment of Mr. Sinha, a 1986 batch IAS officer of the Uttar Pradesh cadre, on contract basis from January 1, 2020 till December 31, 2020, an order of the Ministry of Personnel, Public Grievances and Pensions said.

iii. In the past, Mr. Sinha has served as Chief Election Commissioner, Uttar Pradesh.

Persons in news

ఆరేళ్ళ వ్యవధిలోనే ఆరు ఖండాల్లోని ఎత్తైన పర్వతాలను అధిరోహించి మాలావత్ పూర్ణ చరిత్ర :

i. సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన మాలావత్ పూర్ణ..ఈ నెల 26న అంటార్కిటికా ఖండంలో 16,050 అడుగుల ఎత్తులో ఉన్న విన్సన్ మసిఫ్ పర్వతంపై అడుగుపెట్టి సగర్వంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ii. ప్రపంచంలోని ఏడు ఖండాల్లోని ఎత్తయిన పర్వతాలను అధిరోహించాలన్న లక్ష్యంతో ప్రారంభమైన యాత్రలో ఇక ఒక ఖండం మాత్రమే మిగిలి ఉంది. ఉత్తర అమెరికాలోని 'డెనాలి'ని అధిరోహిస్తే ఆ కల సైతం సాకారమవుతుంది.

అదరహో.. చిరుతలు @2019 :

యశస్వి జైస్వాల్, క్రికెటర్ :

i. ముంబయిలో పానీపురి అమ్మి... పెయింటింగ్ పని చేసే నాన్నకు సాయం చేసేవాడు. ఒకవైపు పనులు చేస్తూనే క్రికెట్ నేర్చుకున్నాడు. విజయ్ హజారె టోర్నీలో జార్ఖండ్‌పై డబుల్ సెంచరీ (154 బంతుల్లో 203). ఐపీఎల్ వేలంలో ఈ లెఫ్ట్ హ్యాండర్‌ని రాజస్థాన్ రాయల్స్ రూ.2.40 కోట్లకు ఎగరేసుకుపోయింది. అండర్-19 ప్రపంచకప్ జట్టులోనూ అతను సభ్యుడు.

షెఫాలీ వర్మ, క్రికెటర్ :

ii. రోహ్‌తక్‌కు చెందిన ఈ చిన్నది.. 15 ఏళ్లకే భారత జట్టులో చోటు సంపాదించింది. పిన్న వయసులో అంతర్జాతీయ అర్ధసెంచరీ సాధించిన భారత క్రికెటర్‌గా తన ఆరాధ్య ఆటగాడు సచిన్ తెండుల్కర్ రికార్డు బద్దలు కొట్టింది.

దీపక్ పునియా, రెజ్లింగ్ :

iii. హరియాణాలోని పేద కుటుంబం నుంచి వచ్చాడు. ప్రపంచ క్యాడెట్ రెజ్లింగ్ ఛాంపియన్ కావడం ఆ తర్వాత 2019లో అరంగేట్రంలోనే ప్రపంచ సీనియర్ ఛాంపియన్‌షిప్‌లో రజతం గెలవడం.

దివ్యాంశ్ పన్వార్, షూటింగ్ :

iv. స్వస్థలం రాజస్థాన్‌లోని జైపుర్, 12 ఏళ్లకే గన్ పట్టాడు. పబ్‌జీకి బానిస కావడంతో దాని నుంచి మళ్లించడం కోసం షూటింగ్‌ని వ్యాపకంగా ఎంచుకున్నాడు. 2019లో జరిగిన రెండు షూటింగ్ ప్రపంచకప్‌లో నాలుగు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం గెలవడం.

గుకేశ్, చెస్ :

v. చెన్నైకు చెందిన గుకేశ్. ఏడేళ్ల వయసు నుంచే చెస్‌పై పట్టు సంపాదించాడు. 2015లో ఆసియా అండర్-9 చెస్ విజేతగా నిలిచిన గుకేశ్.. 2018లో ప్రపంచ అండర్-12 క్లాసిక్, బ్లిట్జ్, ర్యాపిడ్ టైటిళ్లు సాధించాడు.

vi. 12 ఏళ్ల 7 నెలల 17 రోజుల వయసులో గ్రాండ్‌మాస్టర్ హోదా సంపాదించి ఈ ఘనత సాధించిన భారత పిన్న వయస్కుడిగా గుకేశ్ చరిత్ర సృష్టించాడు. ప్రపంచంలో గ్రాండ్‌మాస్టర్ హోదా సంపాదించిన రెండో పిన్న వయస్కుడు గుకేశ్.

ఇషాసింగ్, షూటింగ్ :

vii. ఈ హైదరాబాద్ అమ్మాయి ఈ ఏడాదే జాతీయ షూటింగ్ తెరపైకి వచ్చింది. 13 ఏళ్లకే జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో హీనా సిద్ధు, మను బాకర్ లాంటి స్టార్లను వెనక్కి నెట్టి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణం గెలుచుకుంది.

ఇసో అల్బెన్, సైక్లింగ్

viii. అండమాన్ నికోబార్ దీవుల నుంచి వచ్చాడు. 2019 ప్రపంచ జూనియర్ ట్రాక్ ఛాంపియన్‌షిప్‌లో రెండు వ్యక్తిగత రజత, కాంస్య పతకాలతో పాటు టీమ్ స్వర్ణాన్ని సాధించడం. ప్రపంచ ట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించిన తొలి భారత సైక్లిస్ట్.

లాల్ రెమ్ సియామి, హాకీ :

ix. మిజోరాంలోని ఒక పేద కుటుంబంలో పుట్టింది. అండర్-18 యూత్ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో భారత్ తరఫున ఏడు గోల్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలవడం ద్వారా. 2018 ఆసియా ఛాంపియన్ ట్రోఫీ, ప్రపంచకప్‌లో జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించింది.

అర్జున్ భాటి, గోల్ఫ్ :

x. నోయిడాకు చెందిన ఈ కుర్రాడు ఎనిమిదేళ్లకే గోల్ఫ్‌లోకి వచ్చాడు. 14 ఏళ్లకే ప్రపంచ జూనియర్ గోల్ఫ్ టైటిల్‌ను ఖాతాలో వేసుకోవడం.

ఇంతింతై... స్ఫూర్తిమంతమై !

ధైర్యం విసిరిన రాకెట్టు మానసి జోషి :

i. తాజాగా స్విట్జర్లాండ్‌లో జరిగిన పారా బాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ (ఎస్ ఎల్3)-2019లో పసిడి పండించిందీ ముంబయికర్.

బుల్లెట్ క్వీన్ ఐశ్వర్య పిస్సే :

ii. భుజం విరిగినా నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని విజయ కేతనం ఎగరవేసింది. దీన్ని సాధించిన మొదటి మహిళగా చరిత్ర పుటల్లోకెక్కింది. ఈ ఏడాది జరిగిన మోటార్‌స్పోర్ట్స్ ఉమెన్ వరల్డ్ కప్ టైటిల్ గెలిచి ప్రపంచం ముంగిట జాతి జెండాను రెపరెపలాడించింది. ఇది గెలిచిన మొదటి భారతీయురాలిగా ఘనతకెక్కింది.

కష్టాలను ఎదిరించి పార్లమెంటుకు... రెమ్యా హరిదాస్ :

iii. డబ్బుల్లేకుండా రాజకీయాల్లో రాణించడమంటే ఇప్పుడు ఎంతో కష్టమైన విషయం. అలాంటిది విరాళాలతో ఎన్నికల్లో నెగ్గింది కేరళలోని అలాతూర్ నియోజకవర్గం ఎంపీ రెమ్యా హరిదాస్. రాహుల్ గాంధీ నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపి ఎంపీ టికెట్ పట్టేసింది ఈ 32 ఏళ్ల యువతి. డప్పుకొడుతూ, పాటలు పాడుతూ క్రౌడ్‌ఫండింగ్ ద్వారా పదిలక్షల రూపాయల నిధులు సేకరించింది.

గగన విజేత శివాంగి :

iv. సదరన్ నావల్ అకాడమీలో కఠోర శిక్షణ పూర్తి చేసుకుని డిసెంబర్ 2న విధుల్లో చేరింది. నౌకాదళంలో మొదటి మహిళా పైలట్‌గా రికార్డు సృష్టించింది. ఇప్పుడామె డోర్నియర్ అనే ప్రత్యేక హెలికాప్టర్ నడుపుతోంది.

బబితా తాడా :

v. బబితా తాడా ఓ సామాన్యురాలు. కిచిడీ వండి జీవిక సాగించే మహిళ. ఆమె అమితాబ్‌కి ఎదురుగా హాట్‌సీట్‌లో కూర్చొని... అన్ని ప్రశ్నలకు ఫటాఫటా సమాధానాలు చెప్పేసి కోటీశ్వరురాలైపోయింది. స్థానిక ప్రభుత్వపాఠశాలలో వంట చేస్తోంది.

vi. ఆ అమ్మాయి పుట్టగానే చనిపోయిందని చెత్తబుట్టలో పడేశారు. తరువాత కొన ఊపిరితో ఉందని గుర్తించి బతికించారు. దెబ్బ తీవ్రంగా తాకడంతో పక్షవాతానికి గురైంది ఉత్తరప్రదేశ్, ఉన్నావ్‌కు చెందిన నూపుర్. ఈ ఏడాది 'కౌన్‌బనేగా కరోర్‌పతి'లో పాల్గొని పన్నెండున్నర లక్షల రూపాయలను గెలుచుకుంది.

విశ్వవేదికపైకృష్ణ సౌందర్యం :

విశ్వసుందరి 'జొజిబిని టుంజీని' :

i. విశ్వసుందరి పోటీల్లో మొత్తం తొంబైమంది పాల్గొనగా.. కిరీటం దక్షిణాఫ్రికాకు చెందిన జొజిబిని టుంజీని వరించింది.

2019 ప్రపంచ సుందరి జమైకా భామ టోనీ :

ii. ఈ మానసికశాస్త్ర విద్యార్థిని చెప్పిన సమాధానంతో న్యాయనిర్ణేతలు ఫిదా అయిపోయారు. పుట్టింది జమైకా అయినా విద్యాభ్యాసం అమెరికాలో చేస్తోందామె. విద్యార్థి సంఘం నాయకురాలిగానూ వ్యవహరిస్తోంది.

మిస్ అమెరికా 2019 నియా ఫ్రాంక్లిన్ :

iii. మిస్‌టీన్‌గా కలిస్ గారిస్, మిస్ యూఎస్‌ఏగా చెల్సీ క్రిస్ట్, వీరిద్దరికంటే ముందే నియా ఫ్రాంక్లిన్ 'మిస్ అమెరికా 2019'ను సొంతం చేసుకుంది.

మిస్ అమెరికా 2020 కెమిల్లి ష్రియర్ :

iv. వర్జీనియాకు చెందిన కెమిల్లి ష్రియర్ చాలా సృజనాత్మకంగా 'మిస్ అమెరికా 2020' పోటీల్లో విజేతగా నిలిచింది. ఈ బయోకెమిస్ట్.. అందాల వేదికపై హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను ఉత్ప్రేరకంగా వాడి చేసిన ప్రయోగం న్యాయనిర్ణేతలను కట్టిపడేసింది.

Reports/Ranks/Records

ఆర్థికాభివృద్ధిలో అగ్రస్థానం. దేశంలో తొలిస్థానంలో తెలంగాణ. అన్ని విభాగాల్లో కలిపి రాష్ట్రానికి 5వ స్థానం : నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచీ

i. ఆర్థిక వృద్ధి, అసమానతల తగ్గింపులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. లింగ వివక్ష మాత్రం తీవ్రంగా ఉంది. ఆహార భద్రతలోనూ రాష్ట్రం వెనుకబాటులో ఉంది. నీతి ఆయోగ్ విడుదల

చేసిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచిక- 2019-20లో అన్ని విభాగాల్లో కలిపి తెలంగాణ దేశంలో అయిదో స్థానంలో నిలిచింది.

ii. జాతీయ సగటు కంటే మెరుగైన స్థానంలో ఉంది. జాతీయ సగటు 60 పాయింట్లు కాగా.. తెలంగాణ 67 పాయింట్లను సాధించింది. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పన పెరిగింది. ప్రసూతి మరణాల సంఖ్య తగ్గింది.

iii. గతేడాది.. జన్మించిన వారిలో మగ, ఆడ పిల్లల నిష్పత్తి 1000:901 ఉండగా.. ఈ ఏడాది ఆడపిల్లల సంఖ్య ఇంకా తగ్గి.. 897 మాత్రమే నమోదైంది.

సూచికల్లో తెలంగాణ వరస :

iv. ఆర్థిక వృద్ధిలో అగ్రస్థానంలో తెలంగాణ (82 పాయింట్లు)

v. అసమానతల తగ్గింపులో - ప్రథమ స్థానం (94 పాయింట్లు)

vi. సుస్థిర నగరాల్లో - ఐదో స్థానం

vii. నాణ్యమైన విద్యలో - 11వ స్థానం

viii. పేదరిక నిర్మూలనలో - 13వ స్థానం

ix. ఆహారభద్రతలో - 18వస్థానం

<u>పొయెట్స్ అండ్ క్వాంట్స్ సర్వేలో ఐఎస్‌బీకి 16వ స్థానం :</u>

i. అంతర్జాతీయ బిజినెస్ స్కూళ్లపై పొయెట్స్ అండ్ క్వాంట్స్ నిర్వహించిన వార్షిక సర్వేలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) 16వ స్థానం దక్కించుకుంది.

ii. ఐఎస్‌బీ గత ఏడాది 45వ స్థానంలో ఉండగా ఈసారి 29 స్థానాలు ముందుకు వచ్చి 16వ స్థానంలో నిలిచింది. 2019లో ఐఎస్‌బీ పలు అంతర్జాతీయ గుర్తింపులు, ర్యాంకులు సాధించిందని, పొయెట్స్ అండ్ క్వాంట్స్ ఇచ్చిన గుర్తింపు మరింత ఆనందాన్ని ఇస్తోందని ఐఎస్‌బీ డీన్ రాజేంద్ర శ్రీవాస్తవ తెలిపారు.

Kerala leads race for UN development goals. Bihar at bottom of NITI Aayog list :



i. Kerala tops the States in progress towards the UN's Sustainable Development Goals (SDGs), while Bihar is at the bottom of the NITI Aayog's SDG Index.
ii. Himachal Pradesh and Sikkim have joined the four southern States among the front-runners, which scored over 65 points out of a possible 100.
iii. The SDGs are a set of 17 broad-based global goals adopted by the United Nations General Assembly in 2015, and intended to be achieved by 2030. With one-sixth of the world's population, India is key to the achievement of the goals.
iv. The UN has developed 232 indicators to measure compliance by member nations. The NITI Aayog has adapted the monitoring approach to the Indian context, with 100 indicators of its own for the Index.

v. 22 of the States and Union Territories have scored below 50, with the central Indian States of Jharkhand, Madhya Pradesh, Bihar and Chhattisgarh scoring below 30, showing high levels of hunger and malnutrition.

vi. A sex ratio of 896 females per 1000 males, a 17.5% female labour participation rate, and the fact that one in three women experience spousal violence all contribute to a low score countrywide.

"India State of Forest Report 2019" released :



i. The Union Minister for Environment, Forest and Climate Change released the biennial "India State of Forest Report (ISFR)", in New Delhi.

ii. The report provides information on forest cover, tree cover, mangrove cover, growing stock inside and outside the forest areas, carbon stock in India's forests, Forest Types and Biodiversity, Forest Fire monitoring and forest cover in different slopes & altitudes.

iii. The report is published by the Forest Survey of India (FSI). The FSI has been mandated to assess the forest and tree resources of the country including wall-to-wall forest cover mapping in a biennial cycle.

iv. This is the 16th edition of India State of Forest Report. In comparison to the assessment of 2017, there is an increase of 5,188 sq. km in the total forest and tree cover of the country.

Some key highlights of the report :

v. The total forest and tree cover of the country is 80.73 million hectare. It is 24.56% of the total geographical area of the country.

vi. The forest and tree cover has increased by more than 130 million hectares in the last 4 years.

vii. Area-wise, Madhya Pradesh has the largest forest cover in the country.

viii. In terms of forest cover as percentage of total geographical area, the top five States are Mizoram (85.41%), Arunachal Pradesh (79.63%), Meghalaya (76.33%), Manipur (75.46%) and Nagaland (75.31%).

ix. In comparison with ISFR 2017, the increase in the forest cover has been observed as 3,976 sq km and that in tree cover is 1,212 sq. km.

x. The top 3 states showing increase in forest cover are Karnataka (1,025 sq. km) followed by Andhra Pradesh (990 sq km) and Kerala (823 sq km).

xi. Mangrove cover has been separately reported in the ISFR 2019 and the total mangrove cover in the country is 4,975 sq km which showed an increase of 54 sq Km as comapre to that of 2017. Top three states showing mangrove cover increase are Gujarat (37 sq km) followed by Maharashtra (16 sq km) and Odisha (8 sq km).

xii. The extent of bamboo bearing area of the country has been estimated 16 million hectare showing an increase of 0.32 million hectare.

xiii. The total carbon stock in country's forest is estimated 7,124.6 million tonnes and there an increase of 42.6 million tonnes in the carbon stock of country as compared to the last assessment of 2017.

xiv. There are 62,466 wetlands covering 3.8% of the area within the Recorded Forest Area (RFA)/Green Wash (GW) of the country.

ముఖ్యమైన రోజులు

49th Foundation Day of SFI : 30th December 1970



i. కేరళలోని తిరువనంతపురంలో 1970 డిసెంబర్ 28-30 తేదీలలో 3 రోజుల సమావేశం తరువాత, SFI స్థాపించబడింది.

ii. "స్టడీ & స్ట్రగుల్", "సట్ కో శిక్షా సట్ కో కామ్", స్వస్థ్య శిక్ష రోజ్గార్ "వంటి కొన్ని నినాదాలతో SFI తన ఉద్యమాన్ని ప్రారంభించింది.

iii. స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అనేది కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) కు అనుబంధంగా ఉన్న ఒక భారతీయ విద్యార్థి సంస్థ. ప్రస్తుతం వి.పి.సాను జాతీయ అధ్యక్షుడిగా, మయూఖ్ బిస్వాస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

ISRO Founder Vikram Sarabhai's 48th Death Anniversary – 30 December 1971

- Dr.Vikram Ambalal Sarabhai (12 August 1919 – 30 December 1971) was an Indian scientist and innovator widely regarded as the father of India's space programme.



- Sarabhai received the Shanti Swarup Bhatnagar Prize in 1962.He was honoured with the Padma Bhushan in 1966 and the Padma Vibhushan (posthumously) in 1972.
- He led the Sarabhai family's diverse business conglomerate. His interests varied from science to sports to statistics. He set up Operations Research Group (ORG), the first market research organization in the country.
- Most notable among the many institutes he helped set up are the Nehru Foundation for Development in Ahmedabad, the Indian Institute of Management Ahmedabad (IIMA), the Ahmedabad Textile Industry's Research Association (ATIRA) and the (CEPT).
- Along with his wife Mrinalini Sarabhai, he founded the Darpana Academy of Performing Arts.
- Other projects and institutions initiated or established by him include the Faster Breeder Test Reactor (FBTR) in Kalpakkam, Variable Energy Cyclotron Project in Calcutta,

Electronics Corporation of India Limited (ECIL) in Hyderabad and Uranium Corporation of India Limited (UCIL) in Jaduguda, Jharkhand.

- Sarabhai started a project for the fabrication and launch of an Indian satellite. As a result, the first Indian satellite, Aryabhata, was put in orbit in 1975 from a Russian cosmodrome.

Distinguished positions :

- President of the Physics section, Indian Science Congress (1962)
- President of the General Conference of the I.A.E.A., Vienna (1970)
- Chairman of the Atomic Energy Commission of India (1966–1971)
- Vice-President, Fourth UN Conference on 'Peaceful uses of Atomic Energy' (1971)
- Founder and Chairman (1963–1971), Space Applications Centre

Legacy :

- The Vikram Sarabhai Space Centre, (VSSC), which is the Indian Space Research Organization's lead facility for launch vehicle development located in Thiruvananthapuram (Trivandrum), capital of Kerala state, is named in his memory.
- Along with other Ahmedabad-based industrialists, he played a major role in setting up of the Indian Institute of Management, Ahmedabad.
- The lander on India's moon mission Chandrayaan II is named Vikram in his honor which will finally land near South Pole of the moon on Sep 7, 2019.

క్రీడలు

కోహ్లీ అగ్రస్థానంలోనే.. @ICC టెస్టు ర్యాంకింగ్స్ :

i. ఈ ఏడాది ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌ను భారత క్రికెట్ సూపర్‌స్టార్ విరాట్ కోహ్లి అగ్రస్థానంతో ముగించాడు. తాజా ర్యాంకింగ్స్‌లో 928 పాయింట్లతో విరాట్ అగ్రస్థానంలో నిలిచాడు. స్టీవ్ స్మిత్ (911) రెండో ర్యాంకులో ఉండగా.. చెతేశ్వర్ పుజారా (791) అయిదు, అజింక్య రహానె (759) ఏడు స్థానాలను దక్కించుకున్నారు.

ii. జస్ప్రీత్ బుమ్రా (794) ఆరో ర్యాంకులో ఉండగా, అశ్విన్ (772) తొమ్మిది, షమి (771) పది స్థానాల్లో నిలిచారు. ఈ జాబితాలో ఆసీస్ స్టార్ పేసర్ కమిన్స్ అగ్రస్థానంలో ఉన్నాడు.

iii. టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్ (120 పాయింట్లు) నంబర్‌వన్‌గా ఉంది.

హంపికి నాలుగో స్థానం @ ప్రపంచ బ్లిట్జ్ చెస్

i. ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన కోనేరు హంపి.. బ్లిట్జ్ విభాగంలో 10.5 పాయింట్లతో ఉమ్మడిగా నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది.

ii. మరో తెలుగమ్మాయి ద్రోణవల్లి హారిక (9.5) ఉమ్మడిగా ఆరో ర్యాంకులో నిలిచింది. లాగ్నో కేథరినా (రష్యా, 12.5) ఛాంపియన్‌గా నిలిచింది.

కార్ల్‌సన్ హ్యాట్రిక్ :

i. మాగ్నస్ కార్ల్‌సన్ హ్యాట్రిక్ కొట్టాడు. ఇప్పటికే ప్రపంచ క్లాసిక్ విజేతగా నిలిచిన అతను.. తాజాగా ర్యాపిడ్‌తో పాటు బ్లిట్జ్ టోర్నీల్లోనూ టైటిల్ కైవసం చేసుకున్నాడు.

ii. బ్లిట్జ్‌లో 21 రౌండ్లలో 14.5 పాయింట్లతో కార్ల్‌సన్ అగ్రస్థానంలో నిలిచాడు.

కామన్వెల్త్ క్రీడల బహిష్కరణపై వెనక్కి :

i. షూటింగ్‌ను 2022 కామన్వెల్త్ క్రీడల నుంచి తప్పించడాన్ని నిరసిస్తూ ఒక దశలో ఈ క్రీడల్నే బహిష్కరించడానికి సిద్ధమైన భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ).. తాజాగా ఆలోచన మార్చుకుంది.

ii. బర్మింగ్‌హామ్‌లో జరగబోయే క్రీడల్లో యధావిధిగా పాల్గొనాలనుకుంటున్న ఐఓఏ.. 2026 లేదా 2030 క్రీడల నిర్వహణకు బిడ్ కూడా వేయాలని నిర్ణయించింది. 2010లో భారత్ తొలిసారిగా కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే.

2023 నుంచి 4 రోజుల టెస్టులే :

i. గులాబి బంతి పట్ల సానుకూల స్పందనే వచ్చిన నేపథ్యంలో.. సంప్రదాయ ఫార్మాట్లో మరో కీలక మార్పు దిశగా ఐసీసీ కార్యాచరణ సిద్ధం చేసినట్లు సమాచారం. అయిదు రోజుల టెస్టుల్ని నాలుగు రోజులకు కుదించాలని మండలి తీర్మానానికి వచ్చింది ! 2023లో ముగియనున్న ప్రస్తుత భవిష్యత్ పర్యటనల ప్రణాళిక (ఎఫ్‌టీపీ) అనంతరం.. నాలుగు రోజుల మ్యాచ్‌లు అమల్లోకి వచ్చే

అవకాశముంది. 2023-31 మధ్య ఎనిమిదేళ్లలో పూర్తిగా టెస్టులు నాలుగు రోజుల వ్యవధిలోనే జరగనున్నట్లు తెలుస్తోంది.

ii. ఇప్పటికే ప్రయోగాత్మకంగా 2017లో దక్షిణాఫ్రికా-జింబాబ్వే మధ్య తొలి నాలుగు రోజుల టెస్టు నిర్వహించగా.. ఈ ఏడాది ఐర్లాండ్‌తో ఇంగ్లాండ్ కూడా ఓ మ్యాచ్ ఆడింది.

హుసాముద్దీన్‌కు నిరాశ :

i. ఒలింపిక్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధించాలనుకున్న తెలంగాణా బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్ కు నిరాశ ఎదురైంది. పురుషుల ట్రయల్స్ 57 కేజీల ఫైనల్లో హుసాముద్దీన్... గౌరవ్ సోలంకీ చేతిలో ఓడిపోయాడు. మరోవైపు ఈ ఏడాదే ప్రొఫెషనల్ బాక్సర్‌గా మారిన వికాస్ కృష్ణన్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధించాడు.

ii. అమిత్ ఫంగాల్ (52 కేజీలు), మనీశ్ కౌశిక్ (63 కేజీలు), ఆశిష్ కుమార్ (75 కేజీలు), సచిన్ కుమార్ (81 కేజీలు), నమన్ తన్వర్ (91 కేజీలు), సతీష్ కుమార్ (91 కేజీల పైన) కూడా ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో పోటీపడనున్నారు.

కొంచెం ఇష్టం కొంచెం కష్టం.. క్రికెటేతర క్రీడల్లో ఈ ఏడాది భారత్ ప్రయాణమిది :

i. ప్రపంచ బ్యాడ్మింటన్‌లో స్వర్ణం గెలిచిన భారత తొలి షట్లర్‌గా సింధు చరిత్ర సృష్టిస్తే.. అమిత్ పంగల్ తన పంచ్ పవర్‌తో అదరహో అనిపించాడు. జూనియర్ రెజ్లర్ దీపక్ పునియా ఉడుం పట్టుతో భారత రెజ్లింగ్‌కు కొత్త ఊపు తెస్తే.. షూటర్లు వచ్చే ఒలింపిక్స్‌లో పతకాలపై అంచనాలను అమాంతం

పెంచేశారు. ఫుట్‌బాల్ జట్టు ప్రదర్శన మరింత క్షీణించింది. హిమ దాస్ రాణించినప్పటికీ అథ్లెటిక్స్‌లోనూ నిరాశ తప్పలేదు.

ii. రెండు రజతాలు, ఓ కాంస్యం అనంతరం ఎట్టకేలకు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పీవీ సింధు స్వర్ణం చేజిక్కించుకుంది. ఆ ఘనత సాధించిన తొలి భారత ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది.

iii. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలవడం ద్వారా ప్రకాశ్ పదుకొనె తర్వాత ఆ ఘనత సాధించిన తొలి భారత పురుష షట్లర్‌గా సాయిప్రణీత్ రికార్డు సృష్టించాడు.

iv. ఇక పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ అదరగొట్టింది. సూపర్ 500 టైటిల్ సాధించిన భారత తొలి జోడీగా ఘనత సాధించింది.

v. కానీ పురుషుల బ్యాడ్మింటన్‌లో హైలైట్‌గా నిలిచింది మాత్రం 18 ఏళ్ల లక్ష్యసేన్ ప్రదర్శనే. ఐదు టైటిళ్లు సాధించిన అతడు కెరీర్‌లోనే అత్యుత్తమంగా 32వ ర్యాంకుకు చేరుకున్నాడు.

vi. బాక్సింగ్‌లో ఈ ఏడాది అమిత్ పంగల్ (52 కేజీ) ఆటే హైలైట్. పురుషుల ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో రజతం గెలిచిన తొలి భారతీయుడిగా అతడు రికార్డు సృష్టించాడు.

vii. మహిళల ప్రపంచ బాక్సింగ్‌లో మంజు రాణి (48 కేజీ) రజతం నెగ్గగా.. మేరీకోమ్ (51 కేజీ) కాంస్యం గెలుచుకుంది. యువ బాక్సర్ పూజ రాణి (81 కేజీ) ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో స్వర్ణంతో సత్తా చాటింది.

viii. భారత ఫుట్‌బాల్‌కు 2019 నిరాశనే మిగిల్చింది. రెండు పరాజయాలు, మూడు డ్రాలతో భారత్.. ప్రపంచకప్ క్వాలిఫయర్స్ తర్వాతి రౌండ్ రేసు నుంచి నిష్క్రమించింది. ఫిఫా ర్యాంకింగ్స్‌లో 97వ స్థానంతో ఏడాదిని ఆరంభించిన భారత్.. 108వ ర్యాంకుతో ముగించింది.

ix. ఇక ఛెత్రి ఊహించనిది చేశాడు. మెస్సి (70)నే వెనక్కి నెట్టి ఈ ఏడాది అత్యధిక గోల్స్ కొట్టిన ఆటగాడిగా నిలిచాడు. మరోవైపు భారత్ ఫిఫా మహిళల అండర్-17 ప్రపంచకప్ (2020) ఆతిథ్య హక్కులను చేజిక్కించుకుంది.

x. రోజర్ ఫెదరర్‌పై ఓ సెట్ గెలవడం ద్వారా సుమిత్ నగాల్ పెను సంచలనం సృష్టించాడు.

xi. 46 ఏళ్ల పేస్ తిరిగి డేవిస్ కప్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2020లో పునరాగమనం చేస్తున్నట్లు సానియా మీర్జా ప్రకటించింది.

xii. ప్రపంచ విశ్వవిద్యాల క్రీడల్లో స్వర్ణం (100మీ) గెలిచిన తొలి భారత అథ్లెట్‌గా ద్యుతీ చంద్ రికార్డు సృష్టించడం ఊరట.

xiii. పురుషులు, మహిళల హాకీ జట్లు రెండూ టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించాయి.

>>>>>>>>>>>>>>>>>> End of the day <<<<<<<<<<<<<<<<<<